ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
రాజమహేంద్రవరం fb.com/vaartha
PUBLISHED FROM RAJAHMUNDRY, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
21-2-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 21, పేజీలు : 12 వెల : 6.50



తారకరత్నకు కన్నీటి వీడ్కోలు
మహాప్రస్థానంలో ముగిసిన అంత్యక్రియలు
7లో

## మోడీకి షాకిచ్చిన మేఘాలయ ముఖ్యమంత్రి



### ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరణ..

**షిల్లాంగ్, ఫిబ్రవరి 20:** ప్రధాని నరేంద్ర మోడీకి మేఘాలయ ప్రభుత్వం షాకిచ్చింది. ఫిబ్రవరి 24న టురలో పిఎం సంగ్మా స్టేడియంలో నిర్వహించే ఎన్నికల ర్యాలీకి అనుమతి నిరాకరించింది. ఈ స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కాలేదని, కన్‌స్ట్రక్షన్ మెటీరియల్ కూడా అక్కడే ఉందని పేర్కొంది. ప్రధాని సభకు జనం భారీగా తరలివస్తారు కాబట్టి ఈ స్టేడియానికి ఆ సమర్థ్యం లేదని, మెటీరియల్‌కు కూడా భద్రతా ఉండదని వివరణ ఇచ్చింది.
మోడీ సభకు వేదికను మార్చుకుంటే అనుమతి ఇస్తామని మేఘాలయ క్రీడా శాఖ చెప్పింది. అలోత్‌గ్రే క్రికెట్ స్టేడియంలో ర్యాలీ నిర్వహించుకోవచ్చని పేర్కొంది. ఈ వ్యవహారంపై బిజెపి జాతీయ కార్యదర్శి ఈశాన్య రాష్ట్రాల ఇన్‌ఛార్జ్ రితురాజ్ సిన్హా స్పందించారు. మోడీ ఎన్నికల ర్యాలీ అనుకున్న తేదీనే జరిగి తీరుతుందని స్పష్టం చేశారు. అయితే వేదిక ఎక్కడనే విషయాన్ని మాత్రం వెల్లడించలేదు. మేఘాలయ ప్రజలతో మోడీ మాట్లాడాలని నిర్ణయం తీసుకున్నాక ఎవరూ ఆపలేరని వ్యాఖ్యానించారు. అయితే రెండు నెలల క్రితమే ప్రారంభోత్సవం జరిగిన స్టేడియంలో ఇంకా పనులు పూర్తి కకపోవడం ఏంటని రితురాజ్ ప్రశ్నించారు.
బిజెపిని చూసి సిఎం కోన్రాడ్ సంగ్మాకు భయమేస్తోందా? అని ఎద్దేవా చేశారు. సభన జరగకుండా ఎన్ని ప్రయత్నాలు చేసినా ప్రజలు ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని, ఈ సారి ఎన్నికల్లో బిజెపి వేవ్ ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. మేఘాలయతో పాటు నాగలాండ్‌లో ఫిబ్రవరి 27న అసెంబ్లీ ఎన్నికలు జరుగను న్నాయి. మరో రాష్ట్రం త్రిపురలో ఫిబ్రవరి 16నే ఓటింగ్ పూర్తయింది. ఈ మూడు రాష్ట్రాల ఫలితాలు మార్చి 2న వెల్లడికానున్నాయి.

# 'గ్రామకంఠం' ఇళ్లకు పట్టాలు

## ● 2078 గ్రామాల్లో డ్రోన్ సర్వే ● 205 గ్రామాల్లో 8058 మందికి ఆస్తిహక్కు పత్రాలు ● వచ్చే నెలలోనే తొలివిడత పంపిణీ: సిఎం జగన్



**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** గ్రామీణ ప్రాంతాల్లో గ్రామకంఠం పరిధిలో ఇంటి స్థలం, ఇల్లు ఉండి ఎటువంటి హక్కు పత్రాలు లేని యాజమానులకు సిఎం జగన్ ఇచ్చిన హామీని అనుసరించి ప్రయోజనం కలిగించే దిశలో ప్రభుత్వం చర్యలు చేపట్టింది. వాటికి కొత్తగా యాజమాన్య హక్కుతో కూడిన ఆస్తి హక్కు ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు సంసిద్ధమవుతుంది. దశలవారిగా ఈ ఏడాది డిసెంబరునాటికి రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ కంఠాల్లో సర్వే ప్రక్రియను పూర్తి చేసి ఆ పరిధిలోని ఉండే ఇళ్లు, ఇళ్ల స్థలాలకు ఆస్తి ధృవీకరణ పత్రాలు ఇస్తారు. ఇందుకు అనువుగా పంచాయతీ రాజ్‌శాఖ సిఎం జగన్ కీలకాదేశాలను అనుసరించి ప్రణాళికను సిద్ధం చేసుకుంది. వచ్చే నెల నుంచి గ్రామకంఠం భూముల్లోని ఉన్న హక్కుదారులకు ఆస్తి ధృవీకరణ పత్రాలు అందజేస్తారు. తొలి విడతలో ఇప్పటి వరకు బాపట్ల మినహా25 జిల్లాల పరిధిలోని 205 గ్రామాల్లో 80,58 మంది ఇళ్ల యాజమానులకు ఆస్తి ధృవీకరణ పత్రాలను జారీ చేసేందుకు కార్యచరణ రూపొందించింది.
ఇందుకు సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్మోహనరెడ్డి అధికారులకు కీలకాదేశాలు జారీ చేసారు. ఆయా అంశాల్లో పంచాయతీరాజ్ అధికారుల నుంచి సిఎం జగన్ అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు. గ్రామాల్లోని ఇళ్ల యాజమానుల వారిగా ఆర్ఓఆర్ నోటిఫికేషన్ జారీ ప్రక్రియ పురోగతిలో ఉన్నట్లు అధికారుల నివేదికను అనుసరించి సిఎం జగన్ వెల్లడించారు. ఆ వెంటనే తొలి విడుతగా ఆయా గ్రామాల్లోని సంబంధిత యాజమానులకు ప్రభుత్వ ఆస్తి సర్టిఫికేట్లు జారీ చేస్తుందన్నారు. వచ్చే నెల్లో సిఎం జగన్ చేతుల మీదుగా ఈ పట్టాలను అందించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నట్లు అధికారులు సీఎం జగన్‌కు స్పష్టమైన సమాచారాన్ని అందించారు. వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష కార్యక్రమంలో భాగంగా సర్వే అనంతరం గ్రామ కంఠాల్లోని ఇళ్ల సంబంధించి వాటి యాజమానులకు స్థానిక తహసీల్దార్ ద్వారా ఆస్తి ధృవీకరణ పత్రాల జారీకి గత ఏడాదే రాష్ట్ర ప్రభుత్వం సిఎం జగన్ ఆదేశాలకు అనుగుణంగా కొత్త చట్టాన్ని అమలులోకి తీసుకుని వచ్చింది. ఈ చట్టాన్ని అనుసరించి రాష్ట్ర వ్యాప్తంగా 2,078 గ్రామాల్లోని గ్రామ కంఠాల్లో డ్రోన్ సర్వే పూర్తయింది. ఇందులో 987 గ్రామాల్లో డ్రోన్ సర్వే మ్యాప్ ఆధారంగా క్షేత్రసాయి పరిశీలన(గ్రౌండ్ ట్రూతింగ్) ప్రక్రియ కుడా ముగిసింది.
ఒక్కో ఆస్తికి సంబంధించి సంబంధిత యాజమాని ధృవీకరణ, తదితర ప్రక్రియలన్ని పూర్తియినట్లు సిఎం జగన్‌కు ఇచ్చిన నివేదికల్లో అధికారులు వివరించారు. సమగ్ర భూసర్వే సందర్భంలో ఎక్కడా చిన్న వివాదం తలెత్తకూడదనే ఉద్దేశంతో ప్రతి మండల కేంద్రంలో సంచార న్యాయశాలలు (మొబైల్ ట్రిబ్యునల్స్)ను తక్షణం అమలులోకి తీసుకుని రావాలని అధికారులను ఆదేశించారు. వీటిని శాశ్వత ప్రాతిపదికన ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి జగన్ ఆదేశించారు. సర్వేకి సంబంధించిన ప్రతి అంశానికి సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. పైలెట్ ప్రాజెక్ట్ పూర్తి, సంచార న్యాయశాలలు, గ్రామాల సచివాలయాల్లోనే అందుబాటులో రిజిస్ట్రేషన్లు తదితర అంశాలపై అధికారుల నుంచి ≫2

# ఎమ్మెల్సీ అభ్యర్థుల ఎంపికలో సామాజిక న్యాయం

## ఎస్సీ, ఎస్టీ, బిసిలకు ప్రాధాన్యం : సిఎం జగన్

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** శాసనమండలి అభ్యర్థుల ఎంపికలో సమతూకం,సామాజిక న్యాయం పాటించినట్లు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి తెలిపారు. బిసి, ఎస్సీ, ఎస్టీల ఎంఎల్‌సీ అభ్యర్దుల ఎంపికలో ప్రాధాన్యతను ఇచ్చామన్నారు. మొత్తం 18 ఎంఎల్‌సి అభ్యర్థులకుగాను 14 మంది బిసి, ఎస్సీ, ఎస్టీల వర్గాలను ఎంపిక చేసామన్నారు. వారిలోను వర్గాల వారిగా న్యాయం చేసామన్నారు. నలుగురు ఒసి అభ్యర్దులకు ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. పదవులు పొందిన వారంతా బాధ్యతగా పనిచేయాలన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో స్థానిక సంస్దలు, ఎంఎల్‌ఎలనుంచి, గవర్నర్ కోటాల నుంచి భర్తీ చేసేందుకు ఎంఎల్‌సి అభ్యర్థులను వైకాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి ప్రకటించారు. వారిలో 13 మంది బీసీ వర్గాలకు చెందిన వారు కాగా, ఒకరు ఎస్సీ వర్గానికి చెందిన వారు. మిగిలిన నలుగురు ఓసీ వర్గాల వారున్నారు. వారిలోను ఒక్కో సామాజిక వర్గానికి ఒక సీటు ఇచ్చారు. ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన వారంతా సిఎం జగన్‌ను ఆయన కార్యాలయంలో ఒక్కొక్కరుగా కలిసి ధన్యవాదుల తెలిపారు.
ఈ సందర్భంగా వారందరితో సమావేశమైన సిఎం జగన్ మాట్లాడుతూ ఎప్పుడు జరగనంతగా సామాజిక న్యాయాన్ని దేవుడి దయతో మనపార్టీలో మనం చేయగలుగుతున్నామన్నారు. రాష్ట్రంలో అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా బిసి, ఎస్సీ, ఎస్టీ మైనార్టీల కోసం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను చేపట్టామన్నారు. మహిళలకు అన్ని విధాలుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలను అమలు చేస్తున్నామన్నారు. విజయవాడ నగరంలో 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని, స్మృతి వనాన్ని, అధ్యయన కేంద్రాన్ని ఏర్పాటు చేస్తున్నామన్నారు. అంతర్జాతీయ పర్యాటక ప్రాంతంగా ఈ ప్రదేశాన్ని తీర్చిదిద్దుతున్నట్లు వివరించారు. వచ్చే ఏడాది ఏప్రిల్ నాటికి ఈ విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ప్రపంచంలోనే అత్యంత ఆకర్షణీయంగా ఈ విగ్రహం రూపుదిద్దుకుంటున్నట్లు తెలిపారు.
అంబేద్కర్ ఆశించినట్లుగానే మహిళాభ్యున్నతికి అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. పేద విద్యార్దులకు అక్షర సాయుధంగా ఉండే విధంగా విద్యను అందిస్తున్నామన్నారు. పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఉన్నత విద్యవరకు అత్యున్నత విద్యను పేదలకు అందుబాటులోకి తెచ్చారు. అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యామసాయిదాను తీసుకుని వచ్చినట్లు తెలిపారు. ఆరు కేటగిరీలుగా అమలు చేస్తున్న నూతన విద్యావిధానంలో పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమాన్ని తీసుకుని వచ్చామన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయరంగాల్లో మనం సంచలనాత్మక సంస్కరణలు తీసుకుని వచ్చామన్నారు. వ్యవసాయం.వైద్యరంగాల్లో మనం జాతీయ స్థాయిలో గుర్తింపు పొందాం. గ్రామ సచివాలయ వ్యవస్థ గ్రామీణ స్వరాజ్యంలో విప్లవాత్మక మార్పు అన్నారు. ఎస్సీ, ఎస్సీ, బీసీ, మైనార్టీలకు, మహిళలకు ప్రభుత్వంలోను, మండలి ఎన్నికల్లో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినట్లు తెలిపారు. మరో 13,14 నెలల్లో ఎన్నికలు జరగున్నాయి. ఎంఎల్‌సి అభ్యర్థులంతా గెలిచిన తరువాత తమ నిర్దేశిత ప్రాంతాల్లో గడప,గడపకు వెళ్లి పార్టీ చేపట్టిన సంక్షేమాభివృద్ధి కార్యక్రమాల గురించి వివరించాలన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో మనం ≫2

## 18 ఎమ్మెల్సీ స్థానాలకు అభ్యర్థుల ఎంపిక



**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో త్వరలో జరుగనున్న శాసనమండలి ఎన్నికలకు పోటీ చేసే వైకాంగ్రెస్ పార్టీ అభ్యర్దుల జాబితాను ప్రకటించారు. స్థానిక సంస్థల కోటా నుంచి 9 స్థానాలు, ఎమ్మెల్యే కోటా నుంచి 7, గవర్నర్ కోటా నుంచి రెండు స్దానాలకు పేర్లును వైరెస్సార్సీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి సోమవారం వెల్లడించారు.
సామాజిక సమీకరణలు, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని వైఎస్సార్సీ అధినేత, సిఎం జగన్ ఈ పేర్లు వారిని అభ్యర్థులుగా ఖరారు చేసారని సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలకు రాజకీయ సాధికారత సాధించాలన్న లక్ష్యంతోనే జగన్ ముందుకు వెళ్తున్నారన్నారు.
వైఎస్సార్సీ నుంచి పోటీ చేసే అభ్యర్దుల వివరాలు ఇలా ఉన్నాయి. స్థానిక సంస్థల కోటా నుంచి నర్తు రామారావు (శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పు గోదావరి), వంకా రవీంద్రనాథ్ (పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్ (పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్ (శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్రహ్మణ్యం (చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బా ≫2

## ఎస్పీ కార్యాలయం ముందే తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

**కడప క్రైం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** తమను తమ కుటుంబ సభ్యులను తాళ్లప్రొద్దుటూరులో పనిచేస్తున్న హోంగార్డు తిరుపాల్ కులం పేరుతో దూషిస్తూ దాడికి పాల్పడడంతో పాటు మానసికంగా వేధిస్తున్నాడంటూ రైల్వే కొండాపురం బుక్కపట్నం గ్రామానికి చెందిన రొద్దంగాళ్ల చిన్న బాలయ్య(35), అతని తల్లి మేరి, భార్య, అతని పిల్లలు సోమవారం స్థానిక పోలీసు కార్యాలయం ఆవరణలో కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసిన ఘటన చోటు చేసుకుంది. ఈ ఘటనకు సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కడప నగరంలోని వన్‌టౌన్ పోలీసుస్టేషన్ పరిధిలో జిల్లా పోలీసు కార్యాలయం ఆవరణంలోకి సోమవారం ఓ కుటుంబానికి చెందిన ఆరుగురు సభ్యులతో పాటు వచ్చారు. కుమారుడు చిన్నబాలయ్య, అతని తల్లి మేరీ కిరోసిన్ శరీరంపై పోసుకొని ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించగా అక్కడే విధులను నిర్వహిస్తున్న పోలీసు అధికారులు, సిబ్బంది వారిని అడ్డుకున్నారు. నీళ్లు పోసి వారి ప్రయత్నాలను విరమింపజేశారు. వెంటనే వారిరువురిని ఎస్పీ అన్బురాజన్ వద్దకు తీసుకెళ్లారు. ఆయన ఆదేశాల మేరకు మొదట కడప శివార్లలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి తరలించారు. బాధితుడు చిన్న బాలయ్య మీడియాతో మాట్లాడారు. తాను కొండాపురం మండలం సుగుమంచిపల్లెలో నివాసం ఉంటానని, తమకు కేటాయించిన స్థలాన్ని చూసుకునేందుకు ఈనెల 12న తాను వెళ్లిన సమయంలో ఆ ప్రాంతంలో విధులను నిర్వహిస్తున్న హోంగార్డు తిరుపాల్, ≫2

## టిడిపి కార్యాలయంపై వంశీ అనుచరుల వీరంగం

### రాళ్ల దాడిలో గన్నవరం సిఐకి గాయాలు



టిడిపి కార్యాలయం ఆవరణలో కారుకు నిప్పు పెట్టిన దృశ్యం

**గన్నవరం(కృష్ణా), ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ప్రశాంతంగా ఉండే కృష్ణాజిల్లాలోని గన్నవరం పట్టణం సోమవారం సాయంత్రం వైఎస్సార్సీ శ్రేణుల దాడులతో ఒక్కసారిగా రణరంగంగా మారిపోయింది. సోమవారం సాయంత్రం కొందరు వైఎస్సార్సీ నాయకులు, కార్యకర్తలు, ఎమ్మెల్యే వంశీమోహన్ అనుచరులు టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేయటంతోపాటు కార్యాలయం అవరణలో నిలిపి ఉన్న కార్ల అద్దాలను పగులగొట్టి ఒకారుకు నిప్పుపెట్టారు. ప్రశాంతతకు మారుపేరైన గన్నవరంలో ఒక్కసారిగా జరిగిన ఈఘటనలతో ప్రజలు భయాందోళనలకు లోనయ్యారు. దీంతో గన్నవరంలో తీవ్ర ఉద్రిక్తపరిస్థితులు ఏర్పడ్డాయి. ఇప్పటి వరకు ఆరోపణలు ప్రత్యారోపణలు, దూషణలతో సాగుతున్న గన్నవరం రాజకీయం ఒక్కసారిగా టిడిపి కార్యాల ≫2



## యుద్ధభూమి ఉక్రెయిన్‌లో జోబైడెన్ పర్యటన

**క్వీవ్, ఫిబ్రవరి 20:** రష్యా దండయాత్రతో రక్తమోడుతున్న దేశంలో హటాత్తుగా అగ్రరాజ్యం అధ్యక్షుడు జోబైడెన్ పర్యటించడం ప్రపంచ దేశాలను ఒక్కసారిగా ఆశ్చర్యపరిచింది. హఠా త్తుగా ఉక్రెయిన్ అధ్యక్ష భవనంలో ప్రత్యక్షం అయిన జోబైడెన్ జెలెన్‌స్కీతో చర్చలు జరిపారు. అంతేకాకుండా 50కోట్ల డాలర్ల అమెరికా సాయం ప్రకటించారు. ఉక్రెయిన్‌పై రష్యా దండయాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా జోబైడెన్ పర్యటించి జెలన్‌స్కీకి తమ మద్దతును ప్రకటించడంతోపాటు భవిష్యత్తులో కూడా ≫2





సోమవారం అరుణాచల్‌ప్రదేశ్‌లో రాష్ట్రపతి ద్రౌపదిముర్ముకు స్వాగతంపలుకుతున్న కళాకారులు

# వ్యూహాత్మకంగా వైఎస్సార్సీ అడుగులు

## స్థానిక సంస్థల కోటాలో మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఎంపిక

**అనంతపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త బ్యూరో :** అనంతపురం జిల్లాలో దివంగత నేత మాజీ ఎంపి గంగాధర్‌కు కాంగ్రెస్ పార్టీ తరుపున ఎంతో చరిత్ర ఉంది. బోయ సామాజిక వర్గానికి చెందిన గంగాధర్ పలు సార్లు హిందూపురం ఎంపిగా ఎన్నికై సంచలనమైన విజయాలు సాధించారు. ఎంపిగా ఒకవైపు అనంత కరువు నివారణకు పోరాడుతూ మరోవైపు టిడిపి నేత దివంగత మాజీ మంత్రి పరిటాల రవీంద్రపై పోరాటాలు చేశారు. టిడిపి హయాంలో దౌర్జన్యాలను అడుగడుగునా ఎండగట్టేందుకు తన శక్తినంతా సమీకరించి కాంగ్రెస్ పార్టీలో ఎన్నో ఉద్యమాలు చేసి అప్పట్లో కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచిన మాజీ ఎంపి గంగాధర్ సతీమణి మంగమ్మ ఇతర కుటుంబ సభ్యులు ప్రస్తుతం వైఎస్ఆర్‌సిపిలో ఉన్నారు. ఒకవైపు గంగాధర్ పోరాటాలను గుర్తిస్తూ రాయలసీమ జిల్లాల్లో వాల్మీకులకు అండగా నిలిచేందుకు మాజీ ఎంపి గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను స్థానిక సంస్థల కోటాలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరుపున ఎమ్మెల్సీ అభ్యర్థిగా ప్రకటించింది. అనంతపురం జిల్లా పెనుకొండ నియోజకవర్గానికి చెందిన సానిపల్లి గంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా వైఎస్సార్సీ ఎంపికచేయడంపట్ల ఆ సామాజికవర్గంలో ఆనందం వ్యక్తమవుతోంది. ఉమ్మడి అనంతపురం జిల్లాతోపాటు కర్నూలు, కడప జిల్లాల్లో వాల్మీకుల బలమైన ఓటు బ్యాంకును దృష్టిలో ఉంచుకుని మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా పార్టీ అధిష్టాన వర్గం ఎంపిక చేసిందని పరిశీలకులు భావిస్తున్నారు.ఎమ్మెల్సీ అభ్యర్థి సానిపల్లి మంగమ్మ భర్త గంగాధర్ హిందూపురం లోక్ సభ స్థానం నుంచి పలు సార్లు కాంగ్రెస్ పార్టీ తరుపున గెలిచారు.మాజీ మంత్రి పరిటాల రవీంద్ర హవా జరిగిన సమయంలో కూడా గంగాధర్ తనదైన శైలిలో పోరాడి కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచారు. పెనుకొండ నియోజకవర్గం గుట్టూరు సింగిల్ విండో అధ్యక్షులుగా రాజకీయాల్లోకి అడుగు పెట్టారు. 1989, 1991, 1998లలో ఎంపిగా గంగాధర్ గెలుపొందారు. దివంగత ఎంపిలు గంగాధర్, అనంత వెంకటరెడ్డి, మాజీ మంత్రి రఘువీరారెడ్డి, అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తదితర ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ హయాంలో అనంతపురం జిల్లాలో కరువు నివారణ పథకం అమలు అయ్యే విధంగా కేంద్రం నుంచి కోట్లాది రూపాయలు వచ్చే విధంగా గట్టిగా కృషి చేశారు. దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డితో మంచి సంబంధాలు పెట్టుకుని ఎస్.గంగాధర్ తదితర ప్రజా ప్రతినిధులు అనంత కరువు నివారణ కోసం ఇతర అభివృద్ధి పథకాలు అమలు అయ్యేందుకు గట్టిగా పని చేశారు. ఈ నేపథ్యంలో మాజీ ఎంపి గంగాధర్, ఎంతో ఘనచరిత్రను దృష్టిలో ఉంచుకుని వాల్మీకుల్లో ఆ కుటుంబానికి ఉన్న పేరును దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం ఎమ్మెల్సీ కోటాలో స్థానిక సంస్థల తరుపున వైసీపీ తరుపున పోటీ చేసేందుకు సానిపల్లి మంగమ్మను ఎంపిక చేశారు. వైఎస్సార్సీ ఆవిర్భావం నుంచి గంగాధర్ భార్య మంగమ్మ, ఇతర కుటుంబ సభ్యులు చురుగ్గా ఉన్నారు. ఈ పరిస్థితుల్లో గంగాధర్ సతీమణి సానిపల్లి మంగమ్మను ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎంపికచేయడంపట్ల వైఎస్సార్సీ నాయకులు, బోయ సామాజిక వర్గాల్లోనూ హర్షం వ్యక్తమవుతోంది.

# 'గ్రామకంతం' ఇళ్లకు పట్టాలు

>>సమగ్ర సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వేలు పూర్తయిన సంచార న్యాయస్థానాలుంటే భూవివాదాల పరిష్కారానికి వీలు చిక్కుతుందన్నారు. దీని వలన న్యాయపరంగా దక్కే హక్కులను వీలైనంత త్వరగా పొందేందుకు వీలు ఉంటుందన్నారు. సర్వే సందర్భంగా తలెత్తే వివాదాల్లో ప్రభుత్వపరమైనవి, వ్యక్తిగతమైన వాటిని వేరుగా గుర్తించాలన్నారు. సర్వేనంబర్ల జాబితాలో ఈ వివాదాలను స్పష్టంగా పేర్కొనాలన్నారు. సర్వే ప్రక్రియలో నాణ్యత అనే అంశం కీలకమన్నారు. వివాదాల పరిష్కారంలో కుడా అలాంటి క్వాలిటీతో కూడిన ప్రక్రియలన్ని ఉండాలన్నారు. సమగ్ర సర్వే థర్డ్ పార్టీ పర్యవేక్షణ ఉండాల్సిందే నన్నారు. దీనివలన పక్షపాతం, వివక్ష, అవినీతికి ఆస్కారం లేకుండా ఉంటుందన్నారు. సిబ్బందిలో జవాబుదారీ తనం కుడా వస్తోందన్నారు. సర్వేలో ఏరియల్ ఫ్లైయింగ్, డ్రోన్ ఫ్లైయింగ్ నెలవారీ లక్ష్యాలను పెంచాలన్నారు. ఈ సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మొత్తంగా భూసర్వే కోసం 150కిపైగా డ్రోన్లు సర్వేపనుల్లో వినియోగిస్తామన్నారు. ఇప్పటి వరకు సుమారు 7500లకు పైగా గ్రామాల్లో డ్రోన్ సర్వేపూర్తయినట్లు తెలిపారు. డ్రోనులు వెళ్లడానికి ఇబ్బందులున్న ప్రాంతాల్లో హెలికాప్టర్లు, విమానాల ద్వారా సర్వే చేస్తున్నామన్నారు. దీని ద్వారా సుమారు 2000 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులు ఖరారయినట్లు అధికారిక నివేదికలన్నారు. ప్రతినెలా 13,335 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణాన్ని లక్ష్యంగా తీసుకుని సర్వే చేస్తున్నట్లు తెలిపారు. సర్వే నిర్వహించిన వ్యవసాయ భూములు, ఆవాస ప్రాంతాలకు సంబంధించి నాలుగువేల వరకు ఛాయా చిత్రాలు తీసామన్నారు. ఏప్రిల్ 2023 నాటికి ఆ తరువాత ఈ దశలోనే రెండో విడతగా మండలానికి ఒకటి చొప్పున 650 గ్రామాల్లో సర్వే మొదలు పెట్టి వచ్చే ఏడాది జనవరి నాటికి పూర్తి చేస్తామన్నారు. ఇక రెండో దశ సర్వేను వచ్చే ఏడాది 2023 ఈ నెలలో మొదలు పెట్టి 2023 అక్టోబరు నాటికి పూర్తి చేస్తామన్నారు. మూడో దశ వచ్చే ఏడాది నవంబరులో మొదలు పెట్టి ఏప్రిల్ 23 నాటికి పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్న అధికారులు, సర్వేసిబ్బందికి కుడా సంప్రదాయానికి సర్వే, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సాఫ్ట్‌వేర్ శిక్షణ ఇచ్చినట్లు వివరించారు. ఇందులో ఇప్పటికి 51 గ్రామాలకు సంబంధించి సమగ్ర సమాచారం సేకరణ పూర్తవుతుందన్నారురాష్ట్ర వ్యాప్తంగా 17,461 రెవెన్యూ గ్రామాలు, 47,861 నివాసిత ప్రాంతాలు, 110పట్టణ, నగరాభివృద్ధి సంస్థల పరిధిలోని భూములు, స్థలాలు, ఇండ్లు సర్వేచేసి హద్దులు నిర్ణయించి యజమానులకు హక్కుపత్రాలు ఇవ్వాలనే దిశగా ప్రభుత్వం ఈకార్యక్రమాన్ని చేపట్టిందని వివరించారు. మూడు దశలుగా రీసర్వేను 2023 నాటికి పూర్తిచేయాలని ప్రభుత్వం సంకల్పించామన్నారు. ఈసర్వే నిమిత్తం గ్రామ, వార్డు సచివాలయాల్లో నియమించిన దాదాపు 14 వేల మంది సర్వేయర్లకు సర్వే విధివిధానాలపై శిక్షణ అందించినట్లు వివరించారు. రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు.

రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఆధార్ తరహాలోనే ఈకార్డుకు కూడా 14 నెంబర్లతో యూనిక్ ఐడెంటిఫికేషన్ సంఖ్యను కేటాయిస్తామన్నారు. సర్వే ప్రక్రియకు ఎక్కడా నిధులకొరత లేకుండా చూడాలన్నారు. సర్వే తరువాత అన్నింటికి పక్కగా హద్దులు చూపాలన్నారు. గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలు, నగరాలతో కలిపి అటవీ ప్రాంతాలు మినహా 1.26 లక్షల చదరపు కిలోమీటర్ల మేర సర్వే, 17,460 గ్రామాల్లో సర్వే మొదటి విడతలో 5వేలు, రెండో విడతలో 6,500, మూడో విడతలో 5,500 గ్రామాల్లో సర్వే పట్టణాలు, నగరాల్లోని 3343.93 చదరపు కిలోమీటర్ల పరిధిలో సర్వే జరుగుతుందని వివరించారు.

రీసర్వేలో భాగంగా ప్రతి గ్రామానికి ఇద్దరు సర్వేయర్లు, ఒక విఆర్ఓ, ఒక విఆర్ఏలతో కూడిన బృందాలను ఏర్పాటుచేశామన్నారు. రీసర్వేలో సంతృప్తి చెందిన వారికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ ల్యాండ్ టైటిలింగ్ కార్డు జారీచేయటం జరుగుతుందన్నారు. ఈ కార్డులో యజమాని పేరు, ఫోటో, వారసుల వివరాలతోపాటు యు ఐడి నెంబర్‌తో పాటు భూమి కొలతలు, సరిహద్దులు అన్నీ పొందుపరుస్తామని, రీసర్వే తర్వాత గ్రామ, వార్డు సచివాలయాల్లోనే రిజిస్ట్రేషన్ సేవలు కూడా అందుబాటులోకి తీసుకువచ్చేందుకు ప్రభుత్వం యోచిస్తోందన్నారు. ఇంటి స్థలమైనా, ఇల్లు అయినా యజమానికి ప్రాణంతో సమానమేనన్నారు. తమ పిల్లలకు ఆస్థిగా ఇవ్వాలనుకుని రూపాయి రూపాయి కూడబెట్టి కష్టంతో సంపాదించిన భూమి, స్థలం వివాదాల్లోకి వెళితే, కబ్జాకు గురైతే యజమాని ఎలాంటి నరకాన్ని అనుభవిస్తాడో తాను పాదయాత్రలో చూశానన్నారు. యజ్ఞం చేసేప్పుడు రాక్షసులు, దెయ్యాలు అడ్డుకోడాన్కి వస్తాయని, అలాగే ఈభూయజ్ఞంను సాగనివ్వకుండా చేసేందుకు కొన్ని శక్తులు వస్తాయని అవి ఏమిటో మీకు వివరంగా చెప్పనవసరం లేదంటూ చమత్కరించారు. ఈ ఏడాది జూలైనాటికి 51 గ్రామ సచివాలయాల్లో సబ్ రిజిస్ట్రార్ సేవలు అందుబాటులోకి చర్యలు తీవ్రంగా ఉంటాయని స్పష్టం చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా 1.26లక్షల కిలో మీటర్లు ఏరియా రాష్ట్రంలో 17,460 గ్రామాలు, 47,861 ఆవాసాల(హ్యాబిటేషన్స్)కు సంబంధించి సమగ్ర సర్వేకు ప్రామాణిక యాజమాన్య విధానం(ఎస్ఓపీ)ని రూపొందించినట్లు అధికారులు ఇచ్చిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ వెల్లడించారు.



నాగ్‌పూర్‌లో సోమవారం పలు అభివృద్ధిపనులకు శంకుస్థాపన చేస్తున్న కేంద్రమంత్రి గడ్కరీ

# జోబైడెన్ పర్యటన

>> అగ్రరాజ్యం అండదండలుంటాయని వెల్లడించారు. అంతేకాకుండా అమెరికా మద్దతుతోపాటు ఇతర మిత్రదేశాలనుసైతం ఉక్రెయిన్‌కు మద్దతిచ్చేలా బైడెన్ చేసిన కృషితో జెలెన్‌స్కీతన ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఉక్రెయిన్ నేలపై జెలెన్‌స్కీతో కలిసి నడవడం రష్యాకు ఎంతమాత్రం మింగుడుపడనిఅంశం. రష్యా దండయాత్ర ప్రారంభం అయిన తర్వాత గడచిన ఏడాదిలో వేలాదిగా ఉక్రెయిన్ దళాలు పౌరులు చనిపోయారు. లక్షలాదిమంది శరణార్థులుగా ఇతర దేశాలకు తరలిపోయారు. అంతేకాకుండ ఆఉక్రెయిన్‌కు వేల కోట్ల డాలర్ల మౌలికవనరుల నష్టం జరిగిం దని ప్రత్యేకించి చెప్పనవసరంలేదు. యుద్ధం ఆరంభం అయిన తర్వాత మొదటిసారిగా అమెరికా అధ్యక్షుడు ఉక్రెయిన్‌నేలపై అడుగు పెట్టడం ఉక్రెయిన్‌కు నైతికమద్దతును ఇచ్చినట్లయింది.

క్యీవ్ నగరాన్ని సత్వరమే స్వాధీనంచేసుకోగలమన్న రష్యా అధ్యక్షుడి పుతిన్ వ్యాఖ్య లకు ధీటుగా పోరాటంచేసేందుకుగాను ఇపుడున్న వనరులతోపాటు నిరంతరం వనరులు అందించేందుకు అమెరికా సంసిద్ధత వ్యక్తంచేస్తోంది. అగ్రరాజ్యాల్లోని భూమినుంచి గగనతలానికి ప్రయోగించే వ్యవస్థలను ఉక్రెయిన్‌కు అందిస్తున్నా యుద్ధం జరుగుతున్న ప్రాంతంలో అమెరికా అధ్యక్షుడు స్వయంగా పర్యటించడం ఎంతో ఆశ్చర్యానికి గురిచేయ డంతోపాటు తీవ్ర చర్చలకు తావిస్తోంది. ఎలాంటి ముందస్తుప్రకట నలు లేకుండా ఉక్రెయిన్‌లో ఆకస్మిక పర్యటనకు వచ్చిన బైడెన్ అక్కడిపరిస్థితులను పూర్తిగా అవగాహన చేసుకున్నారు.

## సంక్షేమ హాస్టళ్లు,గురుకుల ఆశ్రమాల

# విద్యార్థులకు మెస్ చార్జీలు పెంపు

**విజయవాడ,ఫిబ్రవరి20,ప్రభాతవార్తప్రతినిధి:**సంక్షేమ హాస్టళ్ళు,గురుకుల ఆశ్రమాల విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచుతూ ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.బీసీ,ఎస్సీ.ఎస్టీ సంక్షేమ హాస్టళ్ళ. గురుకుల ఆశ్రమాల్లో విద్యార్థులకు మంచి నాణ్యమైన ఆహారం తీసుకోవాలని ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఇందుకు అనుగుణంగా ప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీచేసింది.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఈ డైట్‌పెంపు చార్జీల ఉత్తర్వులను జారీ చేసారు.3,4 తరగతుల డైట్‌చార్జీలు నెలకు రూ.1150కి పెంచారు.5 నుండి 10వ తరగతివిద్యార్థులకు రూ.1400లకు పెంచారు. ఇంటర్ ఆపై విద్యార్థులకు డైట్ చార్జీలు రూ.1600లకు పెంచారు.డైట్ చార్జీలతో పాటు విద్యార్థులకు నెల,నెల ఇచ్చే కాస్మోటిక్ చార్జీలను పెంచారు.

# అభ్యర్థుల ఎంపిక

>> రెడ్డి (కడప), ఎ.మధుసూదన్ (కర్నూలు), ఎస్.మంగమ్మ(అనంతపురం)లను అభ్యర్థులుగా ప్రకటించారు. ఎమ్మెల్యే కోటా నుంచి పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం),పోతుల సునీత (బాపట్ల),కోలా గురువులు(విశాఖపట్టణం),బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ),జయమంగళ వెంకటరమణ (ఏలూరు), చంద్రగిరి ఏసురత్నం (గుంటూరు), మర్రి రాజశేఖర్(పల్నాడు) అభ్యర్థులుగా ప్రకటించారు, గవర్నర్ కోటా నుంచి కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు), కర్రి పద్మశ్రీ (కాకినాడ)లను నామి నేట్ చేస్తారు.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:20/02/23

DAY - SINGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 667114
2nd Prize Rs.7000/- 38641
3rd Prize Rs.3500/-
12701 13430 21623 21691 47989
48337 60080 67808 80297 98889
4th Prize Rs.200/-
0520 2200 3576 4363 5039 6564 7032
7279 7850 9145
5th Prize Rs.100/-
0376 1605 1641 1938 2052 2352 3219
3973 4206 4343
6th Prize Rs.50/-
0086 1665 3597 4909 5836 7587 9227
0093 1924 3635 4922 5862 7863 9327
0216 1928 3700 4976 6008 7982 9515
0346 1952 3842 5024 6042 8191 9637
0648 2233 4050 5072 6406 8423 9769
0659 2260 4080 5319 6630 8456 9801
0665 2502 4163 5379 6745 8527 9830
0754 2642 4229 5426 6803 8572 9884
0823 2844 4342 5487 7196 8649 9904
0910 2865 4451 5504 7229 8810 9965
0937 3130 4555 5524 7278 8856
1076 3292 4725 5570 7318 9074
1255 3347 4745 5649 7354 9108
1355 3485 4892 5670 7569 9192
1634 3586 4902 5817 7583 9197

DAY - KUIL SERIES Dr No:175
1st Prize Rs.100000/- 329697
2nd Prize Rs.7000/- 88499
3rd Prize Rs.3500/-
25761 28495 37455 45408 45416
59417 76810 79303 85778 95823
4th Prize Rs.200/-
1930 2565 2714 5088 5413 5598 6866
6924 7299 9325
5th Prize Rs.100/-
2313 3026 2557 3858 5151 5203 7618
8404 8618 9216
6th Prize Rs.50/-
0035 1371 3189 4898 6398 7213 8938
0047 1446 3228 5020 6462 7246 9137
0049 1593 3240 5234 6491 7255 9195
0055 1659 3432 5244 6548 7314 9226
0078 1879 3471 5317 6566 7507 9333
0440 2092 3565 5322 6576 7546 9370
0736 2115 3589 5535 6609 7567 9432
0800 2279 3739 5648 6676 7596 9763
0942 2570 3783 5729 6790 7687 9972
0960 2664 4023 5868 6848 7757 9995
1084 2768 4273 5908 6925 7888
1299 2853 4283 5917 6935 7904
1325 2938 4429 5966 6974 8158
1335 3030 4628 6006 6988 8373
1355 3075 4892 6327 7193 8379

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:20/02/23

DAY - ROSA SERIES Dr No:175
1st Prize Rs.100000/- 878529
2nd Prize Rs.7000/- 27626
3rd Prize Rs.3500/-
08430 14690 24156 34231 50063
53346 57736 92055 92346 92600
4th Prize Rs.200/-
0894 1242 1693 2203 3012 3446 3920
3988 4212 6957
5th Prize Rs.100/-
0275 1026 0765 3450 6767 6959 7066
7106 7318 7895
6th Prize Rs.50/-
0078 1617 2603 3816 5731 7749 8826
0195 1746 2659 3859 5820 7782 8879
0218 1761 2749 4009 6329 7903 9074
0450 1774 2762 4084 6346 8184 9175
0478 1782 2812 4188 6464 8204 9224
0626 1861 2873 4221 6734 8252 9378
0716 1904 2892 4423 6748 8260 9393
0730 2011 3042 4440 6754 8290 9742
0794 2067 3059 4692 6869 8351 9859
0823 2297 3266 5197 6883 8368 9931
0830 2404 3387 5230 7003 8532
1045 2476 3497 5435 7015 8563
1197 2488 3571 5499 7020 8611
1438 2502 3604 5573 7253 8638
1614 2519 3671 5669 7331 8733

DAY - DEAR SERIES Dr No:175
1st Prize Rs.100000/- 645172
2nd Prize Rs.7000/- 72977
3rd Prize Rs.3500/-
10832 29816 35915 40600 42776
60650 70111 73454 84391 86439
4th Prize Rs.200/-
1236 1969 2990 4266 4416 5162 6425
6572 6903 9024
5th Prize Rs.100/-
0320 1509 1559 2775 4563 5153 6788
6812 7337 9876
6th Prize Rs.50/-
0205 1429 2783 4423 6369 7551 9258
0371 1540 3044 4522 6394 7618 9287
0374 1606 3249 4570 6418 7863 9443
0499 1642 3273 4634 6422 8069 9495
0528 1668 3404 4656 6604 8106 9544
0657 1741 3537 4824 6749 8162 9564
0719 1934 3548 5042 6758 8299 9618
0799 1957 3727 5123 6770 8320 9620
0980 2045 3802 5209 6781 8510 9836
1020 2065 3824 5420 6828 8554 9957
1113 2107 3896 5621 6913 8640
1134 2201 3931 5720 7087 8799
1190 2308 4122 5907 7251 8942
1229 2568 4207 6260 7468 9034
1235 2748 4396 6347 7531 9068

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - THANGAM SERIES Dr No:175
1st Prize Rs.100000/- 234781
2nd Prize Rs.7000/- 74621
3rd Prize Rs.3500/-
01896 12441 21470 27112 27589
38952 54254 78983 79726 93443
4th Prize Rs.200/-
2977 3845 4675 5126 6783 8096 9037
9452 9782 9940
5th Prize Rs.100/-
0229 1605 2718 3165 4958 5464 6143
6507 9232 9985
6th Prize Rs.50/-
0038 1383 2794 4527 5349 7476 9171
0045 1409 2820 4699 5485 7503 9207
0115 1526 3076 4790 5567 7565 9218
0130 1575 3399 4832 5610 7795 9296
0371 1634 3558 4837 5866 7942 9392
0626 1707 3614 4918 6100 7944 9511
0713 1733 3690 4933 6184 7954 9543
0747 1767 3737 4985 6541 8054 9775
0757 1987 3818 5008 6579 8307 9923
0791 2114 3972 5009 6721 8499 9937
0935 2174 3990 5093 6800 8626
1002 2258 4125 5122 6937 8665
1210 2303 4191 5254 7222 8826
1244 2591 4292 5325 7253 8861
1255 2645 4436 5331 7361 9046

DAY - VAIRAM SERIES Dr No:34
1st Prize Rs.50000/- 457936
2nd Prize Rs.7000/- 53109
3rd Prize Rs.3500/-
12108 33318 60548 61673 68137
72376 75520 84165 95204 95501
4th Prize Rs.200/-
1634 1796 1868 3850 3923 3943 7610
7836 9495 9516
5th Prize Rs.100/-
2284 2655 5868 6132 6270 6637 6840
8119 8718 9418
6th Prize Rs.50/-
0067 1153 2559 4323 6038 7417 8648
0137 1371 2725 4449 6245 7532 8672
0440 1376 2759 4537 6266 7579 8721
0684 1426 2863 4582 6371 7602 9027
0696 1435 3158 4717 6376 7704 9157
0701 1441 3360 4751 6523 7770 9165
0803 1457 3377 4896 6656 8029 9273
0882 1674 3544 4923 6671 8045 9347
0907 1778 3553 5070 6904 8152 9994
0926 1783 3576 5321 6997 8214 9997
0947 1851 3939 5567 7070 8438
1025 1931 3950 5630 7082 8487
1045 2213 4001 5754 7228 8624
1060 2394 4197 5796 7249 8633
1106 2521 4207 5967 7303 8644

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:20/02/23

DAY - NALLANERAM SERIES Dr No:175
1st Prize Rs.50000/- 251912
2nd Prize Rs.7000/- 48462
3rd Prize Rs.3500/-
14610 26946 33935 38244 39202
52787 70416 74311 76212 85196
4th Prize Rs.200/-
0667 0890 1744 2392 2662 3872 4058
8253 8820 9567
5th Prize Rs.100/-
0065 1874 2017 2865 6084 6698 7839
8038 8214 9235
6th Prize Rs.50/-
0052 1890 3774 5400 7013 8618 9273
0225 2070 3850 5410 7173 8696 9353
0231 2089 3851 5431 7249 8705 9389
0250 2113 3984 5519 7378 8892 9410
0355 2261 3997 5660 7459 8953 9415
0433 2368 3999 5702 7465 8973 9516
0499 2735 4252 5727 7682 9006 9547
0668 2847 4421 5785 7959 9047 9837
0745 3066 4456 5907 7993 9070 9848
0762 3097 4544 6042 8028 9095 9870
0769 3127 4786 6175 8181 9129
0849 3182 4821 6380 8202 9150
1223 3185 4844 6649 8233 9190
1486 3275 5128 6709 8495 9221
1879 3631 5235 6981 8605 9239

DAY - MANI SERIES Dr No:34
1st Prize Rs.50000/- 679983
2nd Prize Rs.7000/- 84050
3rd Prize Rs.3500/-
06702 09284 24050 25339 50682
51997 73781 82577 92233 95533
4th Prize Rs.200/-
1271 4077 4983 6252 6948 7778 7852
9124 9784 9916
5th Prize Rs.100/-
1007 1817 1927 1948 3171 4183 5324
5672 6041 8268
6th Prize Rs.50/-
0035 1841 3810 5052 6867 7819 9457
0335 1918 3892 5064 6954 8049 9536
0365 2103 4006 5252 6988 8110 9649
0491 2146 4011 5390 7007 8151 9753
0695 2347 4040 5461 7052 8181 9863
0766 2615 4255 5731 7163 8214 9886
0801 2846 4302 6138 7323 8256 9891
0930 2890 4320 6192 7385 8273 9904
1207 3142 4359 6210 7479 8293 9915
1391 3236 4427 6298 7609 8350 9925
1648 3241 4430 6347 7631 8372
1660 3305 4567 6429 7644 8433
1689 3443 4722 6559 7710 8628
1706 3532 5009 6583 7795 8864
1787 3739 5021 6795 7814 9349

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:20/02/23

DAY - KUMARAN SERIES Dr No:175
1st Prize Rs.50000/- 946719
2nd Prize Rs.7000/- 35207
3rd Prize Rs.3500/-
21991 33591 37559 38136 45937
50711 55614 69442 72165 80365
4th Prize Rs.200/-
1085 1767 1795 2300 3626 4265 6410
7717 7868 8722
5th Prize Rs.100/-
0801 0860 0927 1568 3842 3850 5589
5891 6107 9668
6th Prize Rs.50/-
0089 1468 2606 3776 4983 7378 8594
0293 1540 2648 3971 5049 7474 8629
0357 1590 2661 4037 5766 7498 8881
0381 1665 2671 4079 5912 7646 9032
0402 1700 2729 4118 6133 7660 9136
0501 1721 2774 4172 6294 7809 9453
0523 1883 2860 4191 6390 7860 9657
0770 2013 2883 4299 6508 7968 9779
0874 2024 2964 4322 6523 7971 9888
1124 2151 3051 4331 6541 8046 9977
1128 2242 3075 4433 6678 8057
1217 2316 3429 4561 6939 8173
1291 2347 3619 4582 7113 8273
1341 2370 3638 4667 7201 8520
1444 2378 3653 4906 7298 8591

DAY - VISHNU SERIES Dr No:175
1st Prize Rs.50000/- 965813
2nd Prize Rs.7000/- 42103
3rd Prize Rs.3500/-
00997 10148 16500 18527 23894
47211 71948 76470 94229 97604
4th Prize Rs.200/-
0104 1527 1546 2119 5365 5962 6452
6935 8149 9381
5th Prize Rs.100/-
0592 0619 0885 1166 1273 1753 3659
4632 4735 7416
6th Prize Rs.50/-
0059 1654 3076 5082 6591 7331 8823
0091 1688 3212 5166 6619 7629 9139
0128 1732 3503 5191 6623 7713 9211
0251 1751 3597 5228 6634 7761 9236
0326 1858 3623 5565 6704 8056 9258
0510 1892 3626 5578 6759 8140 9304
0533 2029 3767 5618 6767 8151 9429
0800 2144 3922 5624 6809 8253 9662
0841 2405 4043 5682 6873 8270 9838
1177 2537 4494 5772 6954 8334 9891
1251 2543 4517 5900 6960 8366
1262 2690 4533 6091 7007 8388
1422 2823 4761 6134 7255 8553
1511 2980 4799 6517 7313 8564
1579 3071 4875 6577 7328 8694

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:20/02/23

DAY - SWARNALAXMI SERIES Dr No:175
1st Prize Rs.50000/- 527744
2nd Prize Rs.7000/- 62826
3rd Prize Rs.3500/-
16110 27210 38423 49341 49563
51644 73700 84896 84976 95763
4th Prize Rs.200/-
0512 0788 3122 4586 5078 6339 7668
7837 8563 9965
5th Prize Rs.100/-
0227 0694 1196 2958 3061 3617 5101
5981 7394 7935
6th Prize Rs.50/-
0004 1543 3199 4158 5837 7496 8829
0061 1709 3261 4358 5908 7529 9096
0417 1776 3343 4450 6045 7671 9138
0434 1931 3381 4459 6177 7735 9143
0456 1958 3518 4461 6229 7751 9164
0606 1983 3546 4635 6267 7774 9180
0651 2138 3550 4704 6290 7778 9263
0667 2145 3585 4733 6498 7852 9346
0668 2336 3720 4806 6573 7993 9881
0843 2350 3799 4823 6774 8051 9920
1123 2514 3826 4901 6779 8122
1151 2566 3827 4949 6931 8584
1191 2800 3961 5375 7317 8699
1292 2804 3975 5611 7427 8748
1394 3179 4038 5646 7442 8791

DAY - LION SERIES Dr No:34
1st Prize Rs.50000/- 126128
2nd Prize Rs.7000/- 94910
3rd Prize Rs.3500/-
15230 15879 26538 37295 48621
59838 61521 72250 83544 94218
4th Prize Rs.200/-
0804 4185 4339 5639 6210 7300 7589
7804 8449 9808
5th Prize Rs.100/-
0150 0205 1270 2155 2476 3095 6007
7050 8456 9148
6th Prize Rs.50/-
0003 1507 3781 5057 6621 7861 9258
0177 1533 3803 5092 6626 7976 9449
0183 1709 3858 5102 6885 8054 9655
0355 1794 3980 5277 6891 8117 9667
0415 1825 4051 5293 6897 8318 9676
0577 2515 4195 5294 7292 8359 9726
0619 2614 4292 5644 7318 8384 9821
0825 2701 4311 5741 7356 8395 9875
0846 2937 4404 5796 7366 8417 9923
0894 3201 4501 5853 7430 8484 9958
0991 3241 4616 6101 7440 8582
1249 3381 4658 6250 7518 8611
1262 3427 4853 6330 7577 8812
1362 3463 4866 6349 7620 8990
1374 3717 4930 6365 7746 9042

# సామాజిక న్యాయం

>>175కి 175 స్థానాల్లో గెలవాలన్నారు. మనమంతా కలిసి పనిచేస్తే ఇది సాధ్యమన్నారు. ప్రజలు మనతో ఉన్నారన్నారు. ఎంఎల్‌సీ అభ్యర్థులుగా ఎంపికైన నర్తు రామారావు(శ్రీకాకుళం), కుడిపూడి సూర్యనారాయణ (తూర్పుగోదావరి), వంకా రవీంద్రనాథ్( పశ్చిమగోదావరి), కవురు శ్రీనివాస్(పశ్చిమగోదావరి), మేరుగు మురళీధర్(శ్రీపొట్టి శ్రీరాములునెల్లూరుజిల్లా), సిపాయి సుబ్రహ్మణ్యం(చిత్తూరు), పొన్నపు రెడ్డి రామసుబ్బారెడ్డి (కడప), ఎ.మధుసూదన్(కర్నూలు), ఎస్.మంగమ్మ(అనంతపురం), పెన్మత్స సూర్యనారాయణ (విజయనగరం), పోతులసునీత(బాపట్ల), కోలా గురువులు(విశాఖపట్టణం), బొమ్మి ఇజ్రాయిల్(బీఆర్ అంబేద్కర్ కోనసీమ), జయమంగళ వెంకటరమణ(ఏలూరు), చంద్రగిరి ఏసురత్నం(గుంటూరు), మర్రి రాజశేఖర్(పల్నాడు), కుంభా రవిబాబు(అల్లూరి సీతారామరాజు), కర్రి పద్మశ్రీ(కాకినాడ) తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# తల్లీ కుమారుల ఆత్మహత్యా యత్నం

>> ఇంకా ఇద్దరు డిపార్ట్‌మెంటు వారు వచ్చి తనపై దాడి చేశారన్నారు. పోలీసు వారు తన సెల్‌ఫోన్‌ను లాక్కొని దాడి చేయడమే కాక తమను బెదిరించారన్నారు. తనకు, తన కుటుంబానికి జరిగిన అన్యాయంపై తట్టుకోలేక కడపకు వచ్చి ఉన్నతాధికారులతో చెప్పుకుందామని ఆవేదన చెందాననీ, ఈనెల 13న తన భార్యతో పాటు కొండాపురం నుంచి రైలులో కడప రైల్వేస్టేషన్‌కు వచ్చి అక్కడ తాను వాస్మాల్ సేవించి ఆత్మహత్య యత్నంకు పాల్పడ్డానని తన భార్య గమనించి రిమ్స్‌కు 108 వాహనంలో తీసుకెళ్లి చేర్పించిందన్నారు. తరువాత ఈనెల 17న పోలీసు అధికారులు రిమ్స్‌కు వచ్చి విచారించుకుని వెళ్లారన్నారు. తరువాత తాళ్ల ప్రొద్దుటూరు పోలీసు స్టేషన్‌లో కేసు నమోదు చేశారన్నారు. తిరుపాల్‌తో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేయాల్సింది ఉండగా కేవలం హోంగార్డు తిరుపాల్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారన్నారు. తమకు అన్యాయమే జరుగుతుందని భావించి తాను, తమ కుటుంబ సభ్యులతో పాటు వచ్చి కిరోసిన్ పోసుకొని ఆత్మహత్య యత్నం చేసుకునేందుకు ప్రయత్నించామన్నారు. సంఘటన జరిగిన వెంటనే వారిని రిమ్స్‌కుతరలించారు. రిమ్స్‌కు కొండాపురం సీఐ సుదర్శన్ ప్రసాద్‌విచ్చేసి వార్డులో చికిత్స పొందుతున్న చిన్న బాలయ్య, అతని తల్లి మేరీ కుటుంబసభ్యులను విచారించి విషయాలను అడిగి తెలుసుకున్నారు.

# వంశీ అనుచరుల వీరంగం

>>యంపై దాడుల వరకు వెళ్లింది. ఈగోడవల్లో ఇరువర్గాలు రాళ్లదాడికి దిగటంతో గన్నవరం సిఐ కనకరావు తలకు గాయం కాగా మరో పాత్రికేయునికి గాయాలు అయ్యాయి. గత మూడు నాలుగు రోజులుగా టిడిపి నాయకులు ఎమ్మెల్యే వంశీమోహన్‌ల మధ్య రాజకీయ విమర్శలు జరుగుతున్నాయి. ఈనేపథ్యంలో ఆదివారం టిడిపి నాయకులు ప్రెస్‌మీట్ పెట్టి వంశీమోహన్‌పై పలు ఆరోపణలు చేసారు. దీంతో సోమవారం ఉదయం గన్నవరంలోని టిడిపి రాష్ట్రకార్యదర్శి దొంతు చిన్నా ఇంటిపైకి కొందరు వైఎస్సార్సీ కార్యకర్తలు, వంశీ అనుచరులు వెళ్లి తమ నాయకుడిపై ఆరోపణలు చేస్తావా అంటూ కేకలు వేసి, బూతులు తిట్టి వెళ్లిపోయారు. ఈఘటనపై సోమవారం మధ్యాహ్నం టిడిపి నాయకులు పట్టాభి, కొల్లు రవీంద్రలు టిడిపి కార్యాలయంలో ప్రెస్‌మీట్ పెట్టి వంశీ అనుచరుల అగడాలను సహించేది లేదని, రాజకీయ విమర్శలకు వ్యక్తిదాడులకు దిగటం సరికాదంటూ ఖండించారు. అనంతరం కొల్లు రవీంద్ర వెళ్లిపోగా, ఈఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేసేందుకు పట్టాభి ఇతర నాయకులు గన్నవరం పోలీస్‌స్టేషన్‌కు బయలుదేరారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పోలీస్‌స్టేషన్‌కు వెళ్ళగానే సుమారు 50మందికి పైగా వంశీ అనుచరులు కర్రలు, రాళ్లు చేతపట్టుకుని వచ్చి టిడిపి కార్యాలయంపై దాడి చేసి కార్యాలయాన్ని ధ్వంసం చేస్తుండగా గన్నవరం సిఐ కనకారావు ఆధ్వర్యంలో పోలీసులు సంఘటన స్థలికి చేరుకుని విధ్వంసకాండకు పాల్పడుతున్న వారిని సముదాయించేందుకు ప్రయత్నించారు. అక్కడే ఉన్న మూడు కార్ల అద్దాలను పగులగొట్టడంతోపాటు, సందీప్ అనే నాయకుడికి కారుకు నిప్పు పెట్టి వెళ్లిపోయారు. పార్టీ కార్యాలయంపై దాడులు జరుగుతున్న విషయం గన్నవరం పోలీస్‌స్టేషన్‌లో ఉన్న పట్టాభి తదితర నాయకులకు తెలియటంతో తిరిగి టిడిపి కార్యాలయానికి చేరుకుని కార్యాలయాన్ని పరిశీలిస్తుండగా గన్నవరం డిఎస్పీ విజయపాల్ వచ్చారు. దీంతో పోలీసులు డౌన్ డౌన్ అంటూ ఆయనను కార్యాలయంలోకి రావద్దంటూ నినాదాలు చేసారు. అనంతరం టిడిపి కార్యాలయం ఎదురుగా జాతీయరహదారిపై భైటాయించి నిరసన తెలిపారు. పోలీసులు టిడిపి నాయకులను కార్యకర్తలను అక్కడి నుండి తరలించేందుకు ప్రయత్నాలు చేస్తుండగా వై.సి.పి కార్యకర్తలు, వంశీముఖ్య అనుచరులు, ఇతర అనుచరులు రాడ్లు, కర్రలు, రాళ్లు తీసుకుని రోడ్డుపై ధర్నా చేస్తున్న టిడిపి నాయకులపైకి రాళ్ల దాడికి దిగారు. ఈరాళ్ల దాడిలో గన్నవరం సిఐ కనకారావు తలకు గాయం కావటంతో పోలీసులు మోటారు సైకిల్‌పై ఆయనను వైద్యశాలకు తరలించారు. ఇరువర్గాలను చెదరగొట్టిన పోలీసులు పట్టాభిని బలవంతంగా కారులో ఎక్కించి ఎస్కార్టు సాయంతో విజయవాడ తరలించారు. ఈతతంగం జరుగుతుండగానే పోలీస్‌స్టేషన్ వద్ద ఉన్న పట్టాభి కారుని కొందరు ధ్వంసం చేసారు. కాగా పోలీసుల సమక్షంలోనే టిడిపి కార్యాలయం ధ్వంసం చేయటం దారుణమని పలువురు టిడిపి నాయకులు పోలీసుల వైఖరిని ఖండించారు. విధ్వంస కారులు కార్యాలయంలోని ఫర్నిచర్, అద్దాలు పగుల గొడుతుంటే పోలీసులు వారిపై లాఠీచార్జ్ చేయకుండా బతిమలాడి పంపించటం సిగ్గుచేటని మాజీ ఎమ్మెల్యే ముద్దరబోయిన వెంకటేశ్వరావు విమర్శించారు. సంఘటన విషయం తెలిసిన వెంటనే ఆయన గన్నవరం చేరుకుని వంశీ అనుచరుల ఆగడాలను ఖండించారు. పెనమలూరు మాజీ ఎమ్మెల్యే బోడే ప్రసాద్ జరిగిన విధ్వంసం సంగతి తెలిసిన వెంటనే హుటాహుటిన గన్నవరం చేరుకున్నారు. వంశీ అనుచరుల ఆగడాలను సహించేది లేదన్నారు. పోలీసుల తీరును ఖండించారు. గన్నవరం నియోజకవర్గంలో ఇటువంటి ఘటనలు జరగటం ఇదే తొలిసారి.

## వారం - వర్జ్యం

**21-2-2023 మంగళవారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, ఉత్తరాయనం
ఫాల్గుణ మాసం, శుక్ల పక్షం, కార్తె శతభిషం
పాడ్యమి ఉ.11-15; శతభిషం ఉ.11-14
వర్జ్యం సా.05-17 ల 06-47
రా.కా. మ.3-00 ల 4-30 వ
యమగండం ఉ.9-00 ల 10-30 వ
దుర్ముహూర్తం ఉ.8-24 ల 9-12 వ
రా.10-48 - 11-36

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ సౌఖ్యం. శారీరక, మానసిక అలసట ఉంటుంది.

**వృషభం:** శుభ కార్య చర్చలు ఫలిస్తాయి. క్రయ-విక్రయాలు సామాన్యం.

**మిథునం:** వృత్తి రంగాల్లో వున్నవారికి పోటీ ఉంటుంది. ఆకస్మిక ధన లాభ సూచన.

**కర్కాటకం:** దుష్ట సాంగత్యం మంచిది కాదని స్వానుభవంతో తెలుసుకుంటారు.

**సింహం:** చిరకాల కోరిక తీరుతుంది. విద్యార్థులకు శుభ యోగం.

**కన్య:** సామాన్యంగా ఉంటుంది. తీర్థ యాత్రలు చేస్తారు. ఆలోచనలు ఫలిస్తాయి.

**తుల:** భూ తగాదాలు మరింత తీవ్రమవుతాయి. చిరు వ్యాపారులకు పోటీ ఉంటుంది.

**వృశ్చికం:** స్త్రీలకు స్థిరాస్తి యోగం. వాహన రుణాలు తీరుస్తారు. చర్చలు వాయిదా.

**ధనుస్సు:** ఆలోచనల్లో స్థిరత్వం లోపిస్తుంది. వృథా ఖర్చులుంటాయి. ఓర్పు అవసరం.

**మకరం:** కుటుంబ ఖర్చులు అధికం. ఉన్నత విద్యావకాశాలు లభ్యం.

**కుంభం:** సంతానాభివృద్ధి సంతృప్తినిస్తుంది. ముఖ్యమైన నిర్ణయాలు అమలు.

**మీనం:** ప్రభుత్వ సంబంధమైన పనులు పూర్తి. ధర్మ రక్షణకై కృషి చేస్తారు.

- పాలకుర్తి సంతోష శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్



## త్రిశూలస్నానంతో ముగిసిన కపిలేశ్వర బ్రహ్మోత్సవాలు

### భక్తులు పుణ్యస్నానాలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధంగా ఉన్న తిరుపతిలోని కపిలేశ్వరస్వామి ఆలయంలో సోమవారం ఉదయం వైభవంగా త్రిశూలస్నానంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగిశాయి. ఈ పవిత్ర సమయంలో పెద్దసంఖ్యలో భక్తులు పుష్కరిణిలో పుణ్యస్నానాలాచరించారు.

బ్రహ్మోత్స వాల్లో చివరగా శాస్త్రోక్తంగా స్వామి వారికి త్రిశూలస్నానం చేయడం సాంప్రదాయం. ఉదయం 7గంటల నుంచి 9వరకు శ్రీనటరాజ స్వామి సూర్యప్రభ వాహనంపై నగరంలోని అన్నారావు కూడలి వరకు వెళ్ళి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. భక్తులు కర్పూర హారతులిచ్చి పూజలు చేశారు. ఉదయం 9గంటలకు త్రిశూలస్నానం చేయించారు. ఇక్కడ త్రిశూలానికి స్నపన తిరుమంజనం నిర్వహించి శాంతి చేకూర్చారు.

పూర్ణాహుతి, కలశోద్వాసనం, మూలవర్లకు కళశాభిషేకం నిర్వహించారు. చివరగా రాత్రి రావణాసుర వాహనసేవలో సోమస్కంద మూర్తి ఊరేగి భక్తులకు దర్శనమిచ్చారు. ఈ కార్యక్రమాల్లో టిటిడి ఆలయ డిప్యూటీ ఇఒ దేవేంద్ర బాబు, టిటిడి ఛైర్మన్ సతీమణి స్వర్ణలత రెడ్డి, ఆలయ ఎఇఒ పార్థసారధి, ఆలయ సూపరింటెండెంట్ భూపతి, భక్తులు పాల్గొన్నారు.



## కొండపై రాజకీయాలు మాట్లాడను!

### హోంమంత్రి డాక్టర్ వనిత

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శనం చేసుకుని, ఆశీస్సులందుకోవడానికి వచ్చానని హోంమంత్రి డాక్టర్ తానేటి వనిత తెలిపారు. ఆధ్యాత్మికక్షేత్రంలో కొండపై రాజకీయాలు మాట్లాడబోనని స్పష్టం చేశారు. రాష్ట్రంలో గత నాలుగు సంవత్సరాల వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో, ముఖ్యమంత్రి వైఎస్ జగనన్న పాలనలో ప్రజలు సంక్షేమ పథకాలతో ఆనందంగా ఉన్నారన్నారు. ఎంతోమంది పేదలు లబ్ధిపొందుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, జగనన్న ప్రభుత్వానికి మరింత సహకారం అందించాలని స్వామివారిని ప్రార్థించినట్లు మంత్రి తెలిపారు. పూర్తిగా రెండురోజులు తన పర్యటన దైవదర్శనానికేకేటాయిస్తున్నట్లు చెప్పారు. సోమవారం ఉదయం వైకుంఠమ్ 1క్యూకాంప్లెక్స్ మార్గంలో ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి డాక్టర్ వనితకు టిటిడి అధికారులు,పోలీసు అధికారులు స్వాగతం పలికారు. ఆలయంలోనికి చేరుకున్న ఆమె తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని శ్రీవేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనంచేశారు. టిటిడి అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. అంతకుముందు ఆమె వేకువజామున స్వామి వారి సుప్రభాతసేవలోనూ పాల్గొని వేంకటేశ్వర స్వామిని దర్శించుకున్నారు.

# షార్ నుంచి మార్చిలోనే ఒన్‌వెబ్ ఉపగ్రహాల ప్రయోగం

## ఇది రెండవ ఎల్‌విఎం3 వాణిజ్య రాకెట్

**శ్రీహరికోట (తడ), ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి మార్చి నెలలో 36 ఒన్‌వెబ్ సంస్థకు చెందిన ఉపగ్రహాల ప్రయోగం జరపడానికి శాస్త్రవేత్తలు సిద్ధమవుతున్నారు. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఎల్‌విఎం3 భారీ రాకెట్ ద్వారా ఈ కమర్షియల్ ఉపగ్రహాలను ప్రయోగించనుంది. గత ఏడాది అక్టోబర్ 23న మన ఎల్‌విఎం3 ద్వారా 36 ఒన్‌వెబ్ ఇంటర్నెట్ ఉపగ్రహాలను మొదటి విడతగా విజయవంతంగా కక్ష్యకు చేర్చారు. ఆ ఉత్సాహంతో మరో 36 ఉపగ్రహాల శ్రేణిని ప్రయోగించనున్నారు. యునైటెడ్ కింగ్‌డమ్‌కు చెందిన నెట్‌వర్క్ యాక్సెస్ అసోసియేట్ లిమిటెడ్ (ఒన్‌వెబ్) సంస్థ లోఎర్త్ ఆర్బిట్‌లోకి ఏకంగా 648 ఉపగ్రహాలను ప్రవేశపెట్టాలని కంకణం కట్టుకుంది. అందులోభాగంగా ఇప్పటికి పలు అంతరిక్ష ప్రయోగ కేంద్రాలనుంచి తమ ఇంటర్నెట్ ఉపగ్రహాలను ప్రయోగించి ఉంది. ఆ మధ్య ఉక్రెయిన్ యుద్ధం కారణంగా పలు దేశాల నుంచి రష్యా ఆంక్షలను ఎదుర్కొన్న కారణంగా యుకెకు రష్యావారి అంతరిక్ష ప్రయోగ సేవలు నిలిచిపోయాయి. అనంతరం 72 ఉపగ్రహాలను యుకె వారి కక్ష్యలోకి ప్రవేశ



పెట్టేందుకు ఒన్‌వెబ్ సంస్థ ఇస్రో వాణిజ్య విభాగమైన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఎస్ఐఎల్)తో ఒప్పందం కుదుర్చుకుంది. ఇందుకు వెయ్యి కోట్ల రూపాయలు చెల్లించే విధంగా, తద్వారా ఇస్రో, ఎన్ఎస్ఐఎల్‌కు వాణిజ్య లాభాలు అందేలా ఈ ఒప్పందం ఉంది. ఇందులో భాగంగా గత అక్టోబర్‌లో ప్రయోగించిన 36 ఉపగ్రహాల ప్రయోగ విజయంతో మరో 36 ఉపగ్రహాలను మన ఎల్‌విఎం3 ఉపగ్రహ ప్రయోగ వాహక నౌక ద్వారా మార్చిలో ప్రయోగిస్తున్నారు. ఇందుకు సంబంధించి శ్రీహరికోటలోని సతీష్‌ధవన్ అంతరిక్ష కేంద్రంలో ఏర్పాట్లు చురుగ్గా జరుగుతున్నాయి. ఇటీవల ఎస్ఎస్ఎల్‌వి సిరీస్‌లో తొలి విజయాన్ని అందుకున్న ఇస్రో రెట్టించిన ఉత్సాహంతో భారీ రాకెట్ ఎల్‌విఎం3 ప్రయోగాన్ని చేపట్టనుంది. ఈ ప్రయోగ విజయం తర్వాత షార్ నుంచి ఈ ఏడాది మరిన్ని ఉపయోగాత్మక ఉపగ్రహాల ప్రయోగాలు వెంటవెంటనే జరగనున్నాయి. ఇప్పటికే చంద్రయాన్-3 ల్యాండర్‌కి సంబంధించిన కీలక పరీక్షలను ఇస్రో విజయవంతంగా కొనసాగిస్తోంది. బెంగళూరులోని యుఆర్ఎస్‌సిలో చంద్రయాన్-3 ల్యాండర్‌కు సంబంధించిన పరీక్షలను విజయవంతంగాపూర్తిచేసినట్లు ఇస్రోప్రకటించింది. మరిన్ని భూస్థిర పరీక్షలుకూడా జరిపి చంద్రయాన్-3ని ప్రయోగానికి సిద్ధం చేయడంతో పాటు గగన్‌యాన్ ముందస్తు పరీక్షలకు రీయూజబుల్ రాకెట్ల ప్రయోగాలకు ఇస్రో వడివడిగా అడుగులు వేస్తోంది.

## శ్రీశైల మల్లన్నను దర్శించుకున్న గవర్నర్ దంపతులు

**శ్రీశైలంప్రాజెక్టు,ఫిబ్రవరి20,ప్రభాతవార్త:** రాష్ట్ర గవర్నర్ విశ్వభూషన్ హరిచందన్ దంపతులు సోమవారంనాడు శ్రీశైలంకు శ్రీభ్రమరాంబ మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం శ్రీశైలంకు చేరుకున్నారు.ముందుగా ఉదయం 9.54 గంటలకు సున్నిపెంట హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.రాష్ట్ర గవర్నర్ విశ్వభూషణ్ హరిచందన్‌కు నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ మనజీర్ జిలాని సామూన్,జిల్లా ఎస్పి రఘువీర్‌రెడ్డి తదితరులు ఘనస్వాగతం పలికారు.అక్కడి నుండి రోడ్డుమార్గంన వాహనంలో శ్రీశైలంలోని భ్రమరాంబా అతిదిగృహం వద్ద కాసేపు సేదతీరిన అనంతరం శ్రీశైలభ్రమరాంబా మల్లికార్జునస్వామివార్ల దర్శనార్థం ఆలయం వద్దకు చేరుకున్నారు.కాగా గంగధర మండపం వద్ద గవర్నర్‌కు,సతిమణి సుప్రభ హరిచందన్‌కు,కుమారుడు ప్రశంజిత్ హరి చందన్‌కు, కొడలు సరోజిని హరిచందన్‌కు మండలి ఆధ్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి, ఆలయ ఇఒ ఎస్.లవన్న, మండలి సభ్యులు, అర్చకస్వాములు, వేదపండితులు, ఆలయ రాజగోపురం వద్ద పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. గవర్నర్ వెంట నంధ్యాల జిల్లా సర్వోన్నతాదికారి డాక్టర్ మనజీర్ జిలాని సామూన్, జిల్లా ఏస్పీ రఘువీర్‌రెడ్డిలు ఉన్నారు.అనంతరం రత్నగర్బ గణపతిస్వామి వారిని దర్శించుకోని హారతిని స్వీకరించారు.తదుపరి మల్లికార్జున స్వామివారిని దర్శించుకోని రుద్రాబిషేకం,ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. తదుపరి శ్రీభ్రమరాంబాదేవి అమ్మవారిని దర్శించుకోని ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. అనంతరం గవర్నర్ కుటుంబానికి అర్చక స్వాములు, వేదపండింతులు,ఆశీర్వదించి తీర్థప్రసాదాలను అందించారు.తదుపరి శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూప్రసాదాలను మరియు శ్రీస్వామిఅమ్మవార్ల చిత్రపటాన్ని ధర్మకర్తల మండలి ఆద్యక్షులు రెడ్డివారి చక్రపాణిరెడ్డి,దేవస్థానం ఈఓ లవన్నలు అందజేసారు.అనంతరం వారు శ్రీశైలం నుండి సుండిపెంట హెలిప్యాడ్‌కు చేరుకోని తిరుగుప్రయానం అయ్యారు.



గవర్నర్ దంపతులకు పూర్ణకుంభంతో స్వాగతం

# సంప్రదాయాలకు పెద్దపీట

## శివయ్యకు పట్టు వస్త్రాలు

## ఇది పూర్వజన్మ సుకృతం

## టిటిడి ఇఒ ధర్మారెడ్డి



అలంకార మండపంలో స్వామి అమ్మవార్లకు పట్టు వస్త్రాలు అందిస్తున్న టిటిడి ఇఒ ధర్మారెడ్డి

**శ్రీకాళహస్తి,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** టిటిడి సంప్రదాయాలకు, సంస్కృతికి, ధార్మికతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని టిటిడి ఇఒ ధర్మారెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం ఆయన వేదపండితులు, పాలకమండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌తో కలసి శివయ్య పట్టు వస్త్రాలు అందించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా టిటిడి కళ్యాణోత్సవానికి సారెఅందించే సంప్రదాయం ఉంది. ఈ నేపథ్యంలో సోమవారం టిటిడి ఇఒ దంపతులు సంప్రదాయ బద్ధంగా పట్టువస్త్రాలను తెచ్చారు.

**మేళ తాళాలతో స్వాగతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో అత్యంత కీలకమైన ఉత్సవం కళ్యాణోత్సవం. ఈ కార్యక్రమాలకు టిటిడిచే పట్టువస్త్రాలను అందించటం ఆనవాయితి. ఈ నేపథ్యంలో టిటిడి వేదపండితులు, ధర్మకర్తల మండలి ఛైర్మెన్ సతీమణి వెంటరాగా పట్టువస్త్రాలను తెచ్చారు. వారికి ధర్మకర్తల మండలి ఛైర్మెన్ అంజూరు తారక శ్రీనివాసులు,ఆలయ ఇఒ వికె సాగర్‌బాబు రాజగోపురం ఎదురుగా ఉన్న వాహనాల మండపం వద్ద స్వాగతం పలికారు.మేళతాళాలు, మంగళవాయిద్యాలు తాళాలు తప్పెట్లతో స్వాగతం ఏర్పాటు చేసారు. మండుటెండలో కూడా భక్తులు ఈ ఉత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించారు. పట్టువస్త్రాలను టిటిడి ఇఒ ధర్మారెడ్డి, ధర్మకర్తల మండలి సభ్యుడు పోకల అశోక్‌కుమార్‌లు తట్టల్లో పట్టు వస్త్రాలను తీసుకోగా బిక్షాల గాలిగోపురం నుంచి ఊరేగింపుగా రంగుల గోపురం, పాతాళవినాయకుడు ఆలయం నుంచి కంచుగడప నుంచి అలంకార మండపం వద్దకు తీసుకొచ్చారు.అక్కడ ఆలయ అర్చకులు,అలంకార గురుకుల్స్‌కు పట్టు వస్త్రాలను అందించారు. తరువాత స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు.

**పూర్వ జన్మ సుకృతం:**

శ్రీకాళహస్తీశ్వరాలయానికి పట్టు వస్త్రాలను అందించిన టిటిడి ఇఒ ధర్మారెడ్డి విజయస్థంభం వద్ద మాట్లాడుతూ శ్రీకాళహస్తీశ్వరునికి పట్టు వస్త్రాలు అందించటం పూర్వజన్మ సుకృతమన్నారు. ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని సన్నిధిలో ఉన్నంత సేపు ప్రశాంత అనుభూతి కల్గుతుందన్నారు. ఇది అనాదిగా వస్తున్న ఆచారం.దీని ప్రకారం నేడు పట్టు వస్త్రాలు అందించామన్నారు.రాష్ట్రంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భోళాశంకరుని ప్రార్థించామన్నారు. భక్తుల సేవల్లో నిమగ్నమై సుపరిపాలన అందిస్తున్న ఛైర్మెన్‌కు అభినందించారు.



జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం

## వైభవంగా శ్రీముఖలింగేశ్వరుని చక్రతీర్ధ స్నానం

### జనసంద్రంగా మారిన వంశధార నదీతీరం

### అధిక సంఖ్యలో తరలివచ్చిన భక్తులు

**శ్రీకాకుళం/ఎల్ఎన్‌పేట, ఫిబ్రవరి20,ప్రభాతవార్త :** దక్షిణ కాశీగా పేరుగాంచిన శ్రీముఖలింగం భక్తులతో పులకించింది. ఉత్తరాంధ్రతో పాటు ఒడిశా నుంచి సుమారు రెండు లక్షల మంది పైగా భక్తులతో వంశధార నదీతీరం, మిరియాపల్లి జనసంద్రంగా మారింది. మహా శివరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా సోమవారం మధ్యాహ్నం 1.45ని॥లకు శ్రీముఖలింగేశ్వరుడు పార్వతీ పరమేశ్వరుల ఉత్సవ విగ్రహాలను ఆలయ గర్భగుడి నుంచి మంగళ వాయిద్యాలతో ఉత్తర దిశగా తిరువీది కార్యక్రమం చేస్తూ మిరియాపల్లి రేవుకు 2.15గం॥ల సమయానికి చేరుకుని విగ్రహాలను ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులు చక్రతీర్థ స్నానమాచరించారు. చక్రతీర్ధ స్నానాలను ఆచరిస్తే సర్వ పాపహరణ జరుగుతుందని భక్తుల విశ్వాసం...

చక్రతీర్ధ స్నానాలకోసం హిరమండలం గొట్టా బ్యారేజీ నుంచి నీటిని విడుదల చేయడం జరిగిందని వంశధార అధికారులు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. చక్రతీర్ధ స్నానాలకు వచ్చే భక్తులకు దబ్బపాడు, వాడవలస గ్రామాల వద్ద ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో రాష్ట్ర తూర్పుకాపు కార్పొరేషన్ చైర్మన్ మామిడి శ్రీకాంత్ పాల్గొని ప్రసాదాన్ని స్వీకరించారు.

ఎల్ఎన్‌పేట, మిరియాపల్లి, పెద్దకోట, ధనుకువాడ తధితర గ్రామాల వద్ద భక్తులకు పలు స్వచ్ఛంద సంస్థలు అన్నదాన సంతర్పన కార్యక్ర మాలు, సీతలపానీయాలు అందజేశారు.ఈ కార్యక్ర మంలో టెక్కలి సబ్‌కలెక్టర్ రాహుల్ కుమార్‌రెడ్డి, డిఎస్పీలు శివరామరెడ్డి, ఎం.మహేంద్ర, దేవదాయ శాఖ అసిస్టెంట్ కమీషనర్ హరిసూర్యప్రకాష్, ఆలయ నిర్వాహణాధికారి పి.ప్రభాకరరావు తదితరులు పాల్గొన్నారు.

## దళారుల ఏరివేతకు ఇకపై ముఖగుర్తింపు



### ముందే చెప్పిన 'వార్త'!

### మార్చి 1నుంచి అమలు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలకు వస్తున్న సామాన్యభక్తులు వసతి పొందడంలో, దర్శనం, లడ్డూప్రసాదాల్లో ఎక్కడా దళారుల బారిన పడకుండా సులభంగా సేవలందుకునేందుకు నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తున్నారు. ఈ విధానం పనితీరు, వసతి కల్పన విషయంలో డిపాజిట్ చెల్లింపులు, గది ఖాళీచేసిన తరువాత రీఫండ్ నగదు అందుకునే విషయాల్లో మరింత పారదర్శకంగా తిరుమల తిరుపతి దేవస్థానం సేవలందించేందుకు వీలుగా ముఖగుర్తింపు సాంకేతికత వినియోగం (ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ) అమలు చేసే దిశగా అడుగులేస్తోంది. ఈ విధానం అందుబాటులోకివస్తే భక్తులు గదినిపొందినపుడు గుర్తింపు ఫోటో తీసుకున్నవారే ఖాళీచేసే సమయంలో కూడా ఫోటో తీయడం వల్ల గదులు ఎక్స్‌టెన్షన్ (పొడిగింపు) ఇతరులకు కేటాయించే అవకాశం ఉండదనే ఉద్దేశ్యంతో టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఈ నూతన సాంకేతికతను అమలుచేస్తు న్నారు. దళారీవ్యవస్థ నిర్మూలించేందుకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగం అమలుచేస్తున్నట్లు ఇప్పటికే పదిరోజుల క్రిందట 'వార్త' ప్రచురించింది. ఈ సాంకేతికతను రానున్న మార్చినెల 1వతేదీ నుంచి ప్రయోగాత్మకంగా అమలుచేయాలని ఆదేశించారు. సర్వదర్శనం కాంప్లెక్స్‌లో ఒకే భక్తుడు అధిక లడ్డూ టోకెన్లు పొందకుండా నివారించడానికి ,గదులకేటాయింపు కేంద్రాల వద్ద, కాషన్ డిపాజిట్ కౌంటర్ల వద్ద ఈ టెక్నాలజీని వినియోగిస్తారు. ఇది అందూబాటులోకి వస్తే భక్తులకు మరింత పారదర్శకంగా సేవలందుకునే వీలుంటుంది. ప్రస్తుతం తిరుమలలో గదులు పొందేసమయంలో ఆయా కౌంటర్ల వద్ద భక్తుడి ఫోటోను తీసుకుంటున్నారు. తిరిగి ఖాళీ చేసేసమయంలో ఎస్ఎంఎస్ కోడ్‌నంబర్‌తో సరిపెట్టేస్తున్నారు. ఇలా కొన్ని సమయాల్లో గదులు తిరిగి వేరే భక్తులకు కేటాయిస్తున్నారనే ఫిర్యాదులు రావడంతో టిటిడి ఇఒ ధర్మారెడ్డి ఈ విధానం అమలుచేస్తున్నారు.

## అధికారనంది, కామధేనువు వాహనాలపై స్వామిఅమ్మవార్లు



అధికార నందిపై స్వామి,కామధేనుపై అమ్మవారు

**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం ఉదయం భోళాశంకరుడు అధికార నందివాహనంపై, అమ్మవారు కామధేను వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. సాధారణంగా ఉదయం 10 గంటలకు ఉత్సవం ప్రారంభం అయ్యింది. సుమారు మూడు గంటలపాటు పట్టణంలో ఉత్సవం సాగి భక్తుల పూజలు అందుకుంది. ఆదివారం రాత్రి తెప్పోత్సవం ఘనంగా నిర్వహించిన అధికారులు సోమవారం అధికార నంది,కామధేను వాహనాలపై ప్రతిష్టించి ఉత్సవం జరిపారు. త్రినేత్రుని ఎంతో చక్కగా అలంకరించారు. శాస్త్రోక్తంగా మేళతాళాలు మంగళవాయిద్యాలతో శివయ్యగోపురంగుండా స్వామి అమ్మవార్లను వాహనాల మండపం వద్దకు తెచ్చారు.దివ్యాలంకార భూషితురాలైన అమ్మవారిని కామధేనువాహనంపై ప్రతిష్టించి భక్తులకు దర్శనం కల్పించారు. మండుటెండలో వాహన సేవ సాగింది. అయితే ముందుగా దేవస్థానం ట్యాంకర్‌తో రోడ్లమీద నీటిని చల్లుకుంటూ ముందుకు సాగారు.ఉత్సవాల్లో ఏడవ రోజు స్వామి అమ్మవార్లను అలంకార మండపంలో రాజేష్ గురుకుల్,సురేష్‌గురుకులు, ఎంతో చక్కగా అలంకరించారు.

ఉత్సవానికి ముందు వివిధ నాట్యబృందాలు, కోలాటాలు, గెరిగే, పంచవాయిద్యాలు, బ్యాండు మేళాలు వెళుతుండగా బాణసంచాను కాలుస్తూ ముందుకుసాగించారు.పట్టణంలో తన భక్తుల నుంచి నైవేద్యాలు, హారతులందుకుంటూ కైలాస నాధుడు సాగారు. ఉత్సవ ఉభయదారులు వెంట రాగా ఉత్సవం ముందుకు సాగింది.

# బందోబస్తు, పర్యవేక్షణ అద్భుతం



**శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పని చేస్తున్న పోలీసు అధికారులు ఎంతో జవాబుదారి తనంతో సేవే పరమావధిగా క్రమశిక్షణే విధి నిర్వహణగా ఆచరిస్తూ ఈ ఏడాది శివరాత్రికి జిల్లాలోని ఇతర ప్రాంతాల నుంచి అదనపు సిబ్బంది రాకున్నా ఉన్న సిబ్బందితోనే డివైయస్‌పి విశ్వనాధ్, అర్బన్ సిఐ అంజూయాదవ్, ఎస్ఐ తిమ్మయ్యలు ఎలాంటి ఇబ్బందిలేకుండా నిర్వహించారు.వారిని దిశ నిర్దేశం చేయటంలో అర్బన్ ఎస్‌పి పరమేశ్వరరెడ్డి, ఎఎస్‌పి సుప్రజ కృషి అభినందనీయం.

**విమర్శలను ఛాలెంజ్‌గా తీసుకొని**

శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహించే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు ముందు ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి గత ఏడాది పోలీసులు తమ బంధువుల దర్శనాలకే ప్రాధాన్యత ఇచ్చారని ఈ సారి అలా జరిగితే అంగీకరించేది లేదని ముక్కుసూటిగా వ్యాఖ్యానించారు.ఈ విమర్శలను స్థానిక పోలీసులు ఛాలెంజ్ తీసుకొని వ్యవహరించారు.

శివరాత్రి పర్వదినాన డివైయస్‌పి గత ఏడాది అనుభవంతో ప్రవేశం బయటకువెళ్ళ దారులను వేర్వేరుగా ఉండాలని సూచించారు.అయితే శివరాత్రి పర్వదినాన నాల్గవ గేటువద్ద తాళాలు తగిలించారు. దాంతో సగం సమస్య పరిష్కారమైంది.ఆ రోజు ఎంతో పటిష్టంగా బందోబస్తును ఏర్పాటు చేసారు.దాంతో ప్రతి ఒక్కరు సుదర్శనం చేసుకున్నారు. పోలీసుల్ని అభినందించారు.

**ట్రాఫిక్ సిబ్బంది పని తీరు అద్భుతం:**

వారి విజయానికి క్రమశిక్షణతో పని చేసే ట్రాఫిక్ సిబ్బంది ట్రాఫిక్ సిఐ వెంకటప్ప,ఎస్ఐ విజయ కుమార్,ఎఎస్ఐలు రియాజ్ జనార్ధన్‌నాయుడు వారి సహచరులు బాలాజి,వెంకటేశ్వరరావులుసేవే పరమావధిగా, క్రమశిక్షణ,జవాబుదారి తనంతో వ్యవహారించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో పోలీసు పని తీరు ఒక ఎత్తు అయితే ట్రాఫిక్ పని తీరు మరో ఎత్తు అని చెప్పవచ్చు. శివరాత్రి రోజు ఆలయంలోనే తిష్టవేసిన పోలీసులు పట్టణంలో ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరించుటకు పట్టువదలని విక్రమార్కుల్లా పట్టుబట్టారు.

ఉన్నతాధికారుల ఆదేశాలను అనుసరించారు. ఇక మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో అర్బన్ ఎస్‌పి ఆదేశాలతో డివైయస్‌పి విశ్వనాధ్ ప్రణాళికాబద్ధంగా వ్యవహారించారు. వెయ్యిమంది అవసరమైన చోట ఎలాంటి వివాదాలు, విమర్శలు లేకుండా డివిజన్‌లో ఉన్న సిబ్బందితోనే పక్కాగా నిర్వహించారు. ఆయనకు సిఐలు అంజూయాదవ్, రూరల్ సిఐ అజయ్ కుమార్,విక్రమ్, ఆరోహణ రావు, శివరాముడు ఎంతో సహకరించారు. ఇక కానిస్టేబుల్స్ రేయంబవళ్లు విధులను నిర్వహించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో నిర్వహిస్తున్న మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల్లో ఉత్సవాల నిర్వహణకు సంబంధించి ఆలయ అధికారుల సమయపాలన భేష్‌గా సాగింది.ఇక మున్సిపాలిటి సహకారం అద్భుతం అని చెప్పవచ్చు. వారం రోజులుగా శివరాత్రి బ్రహ్మోత్సవాలు నిర్వహిస్తున్నారు.ఈ నేపథ్యంలో నాలుగురోజులుగా ప్రధాన ఉత్సవాలు జరుగుతున్నాయి. అయితే ఈ ఉత్సవాల్లో దేవస్థానం సహాయకుల్లో మొదటి జాబితాలో మున్సిపాలిటి ఉంది. ముఖ్యంగా నాలుగు మాడావీధులు, సన్నిధి వీధికి సంబంధించి మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్, రేయింబవళ్లు ప్రత్యేక శ్రద్ధ వహించారు. ఆయన సూచనలతో శానిటరీ ఇన్స్‌పెక్టర్ శ్రీనివాసులు వారి సిబ్బంది రేయింబవళ్లు పరుగులు తీసారు.రోడ్డు మీద ఒక్క చెత్తముక్క కూడా లేకుండా శుభ్రం చేసారు.శివభక్తులు ఒక్కరోజు జాగరణ చేస్తే కమిషనర్ బ్రహ్మోత్సవాలు ప్రారంభమైనప్పటి నుంచీ ప్రతి రోజూ జాగరణే. వారి సిబ్బందికి శివరాత్రి చూపించారు. క్రమశిక్షణను తాను ఆచరించి తన సిబ్బందికి మార్గదర్శకం కావాలనే లక్ష్యంతో ఆయన ప్రతి రోజూ వేకువ జామున 5గంటలకే వీధుల్లో హాజరై కార్మికుల్ని ఉత్తేజపరచారు. అంతేకాక ప్రణాళిక బద్ధంగా వ్యవహారించారు. ఎక్కడ చెత్తగాని ప్లాస్టిక్ గ్లాసులు గాని కవర్లుకాని కనబడకుండా చర్యలు తీసుకున్నారు.

## ఆయుర్వేద వైద్యానికి ప్రపంచవ్యాప్త ఆదరణ

### ఇష్టపడి చదివితే మంచిభవిష్యత్తు: టిటిడి జెఇఒ సదాభార్గవి

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** కోవిడ్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఆయుర్వేద వైద్యానికి ప్రపంచ వ్యాప్తంగా ఆదరణ లభిస్తోందని టిటిడి జెఇఒ సదాభార్గవి చెప్పారు. విద్యార్థులు ఆయుర్వేద వైద్యాన్ని ఇష్టపడి చదివి లోతైన పరిజ్ఞానం సంపాదిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. శ్రీవేంకటేశ్వర ఆయుర్వేద కళాశాలలో 2022- 23బ్యాచ్ నూతన విద్యార్థులకు 15రోజుల శిక్షణా కార్యక్రమం కళాశాలలో సోమవారం ప్రారంభ మైంది. ఈ సందర్భంగా ముఖ్యఅతిధిగా విచ్చేసిన జెఇఒ సదాభార్గవి మాట్లాడుతూ శ్రీవేంకటేశ్వర స్వామి పాదాలచెంత చదువుకోవడం విద్యార్థుల పూర్వజన్మ సుకృతమన్నారు. ఎంబిబిఎస్ సీటు రానందువల్ల ఆయుర్వేద వైద్యంలో చేరామనే అభిప్రాయం ఉంటే వెంటనే వదిలేయాలన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
జలవనరుల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు నెం. 02/2022-23 తేది: 31.12.2022
క్రమ సంఖ్య : 1. పనిపేరు: పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్ట్ నందలి 1500 మిమీ X 200 మిమీ X 150 మిమీ పరిమాణంలో ఉన్న ప్రీ-కాస్ట్ RCC పిల్లర్ల సరఫరా మరియు ఫిక్సింగ్ ప్రాజెక్ట్ ప్రాంతం యొక్క ఆటవీ సరిహద్దులను గుర్తించడానికి, ప్రతీ పిల్లర్ యొక్క క్రమ సంఖ్య ముందుకు మరియు వెనుకకు బేరింగ్‌లు మరియు రెండు ప్రక్కనే ఉన్న రెండు స్తంభాల మధ్య దూరం చెక్కుట యొక్క మిగులు పనులు. సుమారు పని విలువ రూ.లక్షలలో మరియు పని పూర్తి చేయు కాలము : రూ. 48.71 లక్షలు, 12 నెలలు. బిడ్ డాక్యుమెంట్ లభించు ప్రారంభ తేదీ మరియు సమయము: 20.02.2023 ఉదయం 11.00 గం.ల నుండి 06.03.2023 సాయంత్రం : 04.00గం.ల వరకు. బిడ్ సమర్పించుటకు చివరి తేది మరియు సమయము: 06.03.2023 సాయంత్రం : 5.00గం.ల వరకు. సాంకేతిక బిడ్ తెరచు తేది మరియు సమయం: 07.03.2023 ఉదయం:11.00గం.లకు. ప్రైస్ బిడ్ తెరచు తేదీ మరియు సమయము: 10.03.2023 ఉదయం 11.00గం.లకు. తదుపరి వివరములు వెబ్‌సైట్ https://tender.apeprocurement.gov.in.
సం/- పర్యవేక్షక ఇంజనీర్, పి.ఐ.పి హెచ్ డబ్ల్యూ సర్కిల్, ధవళేశ్వరం 533125.
DIPR.No. 7950/CL/Advt/1/1/2022-23 తేది: 20.02.2023

వార్త

మంచి పనిని మించిన పూజ లేదు,
మానవతను మించిన మతం లేదు
-అంబేద్కర్

# రాణాల్లో పెరుగుతున్న హింస!


ఆదుకోవాల్సిన చేతులే అరాచకానికి, హింసలకు పాల్పడుతూ అమాయకుల ప్రాణాలు తీస్తుంటే ఎవరికి చెప్పుకోవాలి? ఏమని చెప్పుకోవాలి? పోలీసుల్లో మార్పులు తీసుకు రావాలని ముఖ్యంగా ఫ్రెండ్లీ పోలీసులుగా తయారు చేయాలని ఒకపక్క ప్రయత్నాలు చేస్తుంటే మరొక పక్క కొందరు పోలీసులు వ్యవహరిస్తున్న తీరు పోలీసు శాఖప్రతిష్టకు మచ్చ తీసుకువస్తున్నది. పోలీసుస్టేషన్‌లలో పెరుగుతున్న హింసపట్ల సర్వత్రా ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. కేవలం కొందరు పోలీసు అధికారులు, ఉద్యోగుల ప్రవర్తన, వ్యవహారశైలి కారణంగా మొత్తం పోలీసు శాఖే అప్రతిష్టపాలవుతున్నది. తాజాగా తెలంగాణలో మెదక్‌పట్టణ పోలీసు స్టేషన్‌లో ఖదీర్‌ఖాన్ అనే నిరుపేద కస్టడీ మరణం సంచలనం రేపింది. చైన్‌స్నాచింగ్ కేసులో పోలీసులు అనుమానంతో కస్టడీలోకి తీసుకొని అయిదు రోజులపాటు చిత్రహింసలకు గురిచేయడంతో అనారోగ్యం పాలై గాంధీ ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మరణించాడు. పోలీసుల దెబ్బలవల్లనే మరణించాడని మృతుని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటనకు సంబంధించి సర్కిల్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్‌తోసహా మరో ఇద్దరు కానిస్టేబుళ్లపై సస్పెన్షన్ వేటువేశారు. దీనిపై సమగ్ర విచారణకు తెలంగాణ రాష్ట్ర డిజిపి అంజనీకుమార్ ఆదేశాలు జారీ చేశారు. తెలంగాణలో ఇది మొదటిదికాదు. ఎన్నో జరిగాయి.గడిచిన ఏడేళ్ల కాలంలో ఎనిమిదిచోట్ల ఇటువంటి సంఘటనలు జరిగితే అందులో నాలుగు లాకప్ డెత్‌లు, మరో నాలుగు కస్టడీ మరణాలు వెలుగుచూశాయి. 2020-21 జూన్‌లో యాదాద్రిజిల్లా అడ్డగూడూరు పోలీసుస్టేషన్‌లో దళిత మహిళ మరియమ్మ పోలీసు లాకప్‌డెత్‌లో మరణించడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం రేపగా దీనిపై స్పందించిన ప్రభుత్వం బాధ్యులైన అధికారులతోపాటు కానిస్టేబుల్స్‌పై కూడా చర్యలు చేపట్టింది. రెండు లక్షల రూపాయలు దొంగలించారనే కారణంగా తల్లీకుమారులైన మరియమ్మ, ఉదయ్‌కిరణ్‌పై కేసు నమోదు చేసి విచారణ కోసం పోలీసు స్టేషన్‌కు తీసుకువచ్చి తీవ్రంగా కొట్టడంతో తల్లి మరియమ్మ మరణించింది.దీనిపై జాతీయ ఎస్సీకమిషన్ తీవ్రంగా స్పందించింది. ఆ సంఘటన మరువకముందే తాజాగా మెదక్ పట్టణంలో చోటు చేసుకున్న సంఘటన చర్చనీయాంశమైంది.తెలంగాణలోనే కాదు దేశవ్యాప్తంగా కూడా పోలీసు కస్టడీ మరణాలు యేటా పెరుగుతూనే ఉన్నాయి. కేంద్ర హోంశాఖ 2020 ఏప్రిల్‌లో లోక్‌సభలో ఒక ప్రశ్నకు సమాధానం ఇస్తూ 2019 ఏప్రిల్ ఒకటి నుంచి 2020 మార్చి 31వరకు 113 మంది పోలీసు కస్టడీలో మరణించినట్లు ప్రకటించింది. దోపిడీ, దొంగతనాలు, అఘాయిత్యాల కేసుల్లో చిక్కుకున్నవారే ఎక్కువగా పోలీసు హింసకు గురవుతున్నారు.కొందరు పోలీసులు అత్యుత్సాహంతో అతిగా ప్రవర్తించి చిత్రహింసలు పెడితే ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు ఉన్నాయి. పోలీసు స్టేషన్‌లలో పెరిగిపోతున్న హింసపై దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతున్నా నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని పాలకులు చెప్తున్నా ఆచరణలో కన్పించడం లేదు. వాస్తవంగా చూస్తే బ్రిటిష్‌పాలకులు భారత్‌ను వీడిపోయి ఏడున్నర దశాబ్దాలు దాటిపోయినా పోలీసు వ్యవస్థలో వారి పాలన ఛాయలు నేటికీ కొనసాగుతున్నాయి.1857 నాటి ప్రథమ స్వాతంత్య్రం సంగ్రామం తర్వాత భారత్‌పై తమ పట్టును మరింత సాధించేందుకు 1861లో పోలీసుచట్టాన్ని ప్రవేశ పెట్టారు. నేటికీ అదే చట్టం కొనసాగుతుందని చెప్పొచ్చు. కొన్ని రాష్ట్రాల్లో ఈచట్టాన్ని కొంతమేరకు సవరించినప్పటికీ పూర్తిగా తొలిగించలేకపోయారు. స్వాతంత్య్రం తర్వాత మొదటిసారిగా పోలీసుశాఖలో సంస్కరణలకోసం1977లో కేంద్రం జాతీయ పోలీసు కమిషన్‌ను నియమించింది. పోలీసు సంస్కరణలకు సంబంధించి ఆ కమిషన్ పలు ప్రతిపాదనలు చేసింది.వాటిలో అనేక అంశాలను పట్టించుకున్న దాఖలాలు లేవు. దీనిపై పదవీవిరమణ పొందిన ప్రకాశ్‌సింగ్,ఎన్‌కే సింగ్ ఇద్దరు ఉన్నతాధికారులు సుప్రీం కోర్టును ఆశ్రయించి విచారణలో భాగంగా సుప్రీంకోర్టు ఏడు ఆదేశాలను అమలు చేయాలని సూచించింది. ఆదేశాలను రాష్ట్రాలు పాటిస్తున్నాయా? లేదా అని సర్వోన్నత న్యాయస్థానం 2008లో ముగ్గురు సభ్యులతో పరిశీలన కమిటీని నియ మించింది. అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌తోసహా దాదాపు ఏ రాష్ట్రంలోనూ సుప్రీంఆదేశాలు అమలు కావడం లేదని తేలింది. ఆ తర్వాత కొన్నిరాష్ట్రాలు కొంతమేరకు అమలు చేస్తున్నా పూర్తిస్థాయిలో అమలు కాలేదని చెప్పొచ్చు. పోలీసు స్టేషన్‌ల్లో నిందితులు చిత్రహింసలకు గురి కాకూడదనే ఉద్దేశ్యంతో అన్ని పోలీసు స్టేషన్లల్లో వాటి పరిసర ప్రాంతాల్లో పూర్తిగా కన్పించేలా సిసిటివీ కెమె రాలను ఏర్పాటు చేయాలని పరమవీర్‌సింగ్ సైనీవర్సెస్ బల్వీర్ సింగ్ కేసులో సుప్రీంకోర్టు 2020లో ఆదేశాలు ఇచ్చింది. అంతేకాదు జిల్లా రాష్ట్రస్థాయిలో పర్యవేక్షణ కమిటీని ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. నేటికీ దేశంలోని అనేక పోలీసుస్టేషన్లలో పూర్తిస్థాయి ఏర్పాట్లు కాలేదనే చెప్పొచ్చు.అధికశాతం ఈ హింసలు నిరుపేదలు, దళితులు, గిరిజనులు, బిసిలు, రాజకీయ అండలేని వారిపైనే జరుగుతున్నాయి. సీఆర్‌పీసీ, ఐపీసీ ఎవిడెన్స్‌యాక్ట్ తదితర చట్టాల్లో సంస్కరణలు తీసుకువచ్చేందుకు ప్రభుత్వం సమాయత్తం అవుతున్నదని మొన్న కేంద్రహోంమంత్రి అమిత్‌షా ప్రకటించారు. కనీసం ఆ సంస్కరణలు అయినా అమ లైతే కొంతలోకొంత మార్పు వస్తుందేమో. ఏదిఏమైనా ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత పాలకులపై ఉంది.

జరిగిన దానికై వెనక్కి చూడక, జరగబోయే దానికై ముందుకు నడువు. చదరంగంలో వలెనే జీవితంలో కూడా ముందుచూపే జయిస్తుంది.



బెంజమిన్ డిజ్రాయిలి

పశుత్వం నుండి రావటం, మానవత్వంతో జీవించడం, దివ్యత్వంతో అంతమొందటమే మానవ లక్షణం.



సత్యసాయిబాబా

## ప్రజావాక్కు



### మాతృభాషను బతికించండి

మాతృభాషను విద్యార్థులకు దూరంచేస్తే ఆజాతికి సంబంధించిన సంస్కృతీ సాంప్రదాయాలు సైతంవారికి చేరవని పాలకులు గ్రహించాలి. పలురాష్ట్రాల్లో ప్రాథమికస్థాయిలో మాతృభాషకే పట్టం కడుతున్నారు. ఆంగ్లభాష అవసరమే అయినా మాతృభాషను విస్మరించరాదు.మన మాతృభాష అయిన తెలుగు భాషకు పూర్వపు వైభవం రావాలంటే తెలుగు ప్రభుత్వాలు ముందుకు రావాలి. ఒకప్పుడు వెలుగు జిలుగులు విరజిమ్మిన తెలుగు భాషకు పరభాషా వ్యామోహమనే గ్రహణం పట్టి మబ్బులు కమ్మేస్తున్నాయి.దాంతో మనసంస్కృతీ సాంప్రదాయాలుమరుగునపడుతున్నాయి. మాతృభాషను ప్రోత్సహించే తెలుగు పత్రికలు కనుమరుగవుతున్నాయి.ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలముఖ్యమంత్రులు మాతృభాషలోచదివిన వారికి ఉపాధి అవకాశాలు కల్పిస్తే, మాతృభాష పట్లమక్కువ ఏర్పడుతుంది.

-కాయల నాగేంద్ర, హైదరాబాద్

### పోలీసులు ఆత్మవిమర్శ చేసుకోవాలి

తూర్పుగోదావరి జిల్లా అనపర్తిలో ప్రతిపక్ష నేత చంద్రబాబు సభకుముందుగా అనుమతిచ్చిన పోలీసులు ఆ తర్వాత ఆయనకుఅనుమతి లేదనిరోడ్డులపై బైఠాయించి అడ్డుకోవడం సరి కాదు. ఏ కారణాలతో అనుమతి నిరాకరించారో ఆ కారణాలు సహేతుకం కాదని ఆయన సభ విజయవంతంగా నిర్వహించి నిరూపించారు. మరి తప్పు పోలీసులదా లేక చంద్రబాబుదా? ఈ విపరీత పోకడలను ప్రజాస్వామ్య ప్రియులందరూ ముక్తకంఠంతోఖండిస్తున్నారు.రాజకీయపార్టీల, ప్రజాసంఘాల ప్రజాస్వామ్య హక్కులను పోలీసులుహరించలేరు.రేపటి నాడు ఇదే అంశంపై పోలీసులు న్యాయస్థానం ముందు దోషులుగా నిలబడవలసి వస్తుంది. అప్పుడు ఈ పాలకులు వారిని కాపాడలేరు.ఇప్పటికేతమ దురుసుప్రవర్తనతోన్యాయస్థానం చివాట్లు తింటున్న వైనాన్ని పోలీసులు గుర్తెరిగి విధులు నిర్వహించాలి.

-జి.రామకృష్ణ,ఏలూరు, ఏలూరుజిల్లా

### అనైతిక చర్య

రాష్ట్రంలో కొన్ని నగర పాలక సంస్థలు స్మశానాల్లో శవ దహనానికి మూడు నుండి ఐదు వేల దాకా పేద, గొప్ప అన్న బేధం లేకుండా అధికారికంగావసూలు చేస్తున్నారు. ఇటువంటి నిర్ణయంపై సర్వత్రా ఆందోళన వ్యక్తం అవుతున్నా పాలకులు వెనుకడుగు వేయకపోవడం ఆందోళనకరం.పట్టణ, స్థానిక సంస్థలు తమ సామాజిక బాధ్యతలో భాగంగా కొన్ని సేవలు ఉచితంగా అందించాల్సి ఉంది. స్మశాన సేవలు ఈ ఉచిత కోవలోకే చెందుతాయి.

-ఎన్.సురేష్‌కుమార్,విజయవాడ

### ఉపాధి పరిశ్రమలు

తెలంగాణ రాష్ట్రంలో పెట్టుబడిదారీ సంస్థలు పరిశ్రమల స్థాపనకు ఆలోచిస్తున్నాయి.పరిశ్రమల స్థాపననిరుద్యోగ నిర్మూలనకు, యువతకు, విద్యావంతులకు, ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించే విధంగా ఉండాలి. ప్రభుత్వరంగంతోపాటుగా ప్రైవేట్ రంగంలో కూడారిజర్వేషన్లు కల్పించే విధంగా ఉండాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రైవేట్ సంస్థలకు అనుమతులు ఇవ్వడం. సబ్సిడీలు ఇవ్వడం, రుణాలు ఇవ్వడం జరుగుతుంది. కనుక ఎక్కువ ఉపాధి అవకాశాలు కల్పించడంకోసం పరిశ్రమలలో యంత్ర పరికరాల ఉపయోగం తగ్గించి నిరుద్యోగులకు ఉపాధి చూపి ఆర్థిక సామాజిక అభివృద్ధికి పరిశ్రమల స్థాపన కృషి చేయాలి. స్థానిక యువతకు నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలి. వృత్తి నైపుణ్యం కలిగిన వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలి. రెండవ ప్రపంచవర్షప్రణాళికలో పారిశ్రామిక రంగానికి ప్రాధాన్యత కల్పించడం జరిగింది.ఈ ప్రాంత నిరుద్యోగులు ఇతర దేశాలకు ఉపాధి నిమిత్తం వెళ్తున్నారు.

-ఈదునూరి వెంకటేశ్వర్లు, వరంగల్‌జిల్లా

### ఘరానా పెద్దలు!

దేశవ్యాప్తంగా కేంద్ర నేరపరిశోధకసంస్థలు చేపట్టిన దర్యాప్తులు, కేసుల విచారణ నత్తనడకన కొనసాగుతుండడం పాలకులకు దోషులను శిక్షించాలన్న చిత్తశుద్ధి లేదన్న అభిప్రాయం సామాన్యులకు సైతంకలుగుతుంది.నిజం బయటకు రావాలంటూ చిలకపలుకులు పలుకుతూ దర్యాప్తులు ముందుకు సాగకుండా అవాంతరాలు సృష్టిస్తున్నారు. కోర్టులు ఆదేశించినా దర్యాప్తు సంస్థలు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం లేదంటే దీనివెనుక రాజకీయ అధికారం చెలాయిస్తున్న ఘరానా పెద్దల హస్తం ఉందని ఖచ్చితంగా చెప్పవచ్చు. ఇక వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం ఎలా కలుగుతుంది?

-కంభంపాటి కోటేశ్వరరావు, విశాఖపట్నం

### హిందూ ధర్మాలను వక్రీకరించరాదు

ప్రాచీన భారతదేశంలో హిందూ ధర్మాలు విలసిల్లుతున్నాయి. అయితే కొంత మంది మన సనాతన ధర్మాలను వక్రీకరిస్తున్నారు అది తప్పు. అన్ని మతాలకు, కులాలకు దిశానిర్దేశం చేసేది మన హిందూమతం. హిందూ పూజారులు సర్వేజనా సుఖీనోభవంతు, లోకా సమస్త సుఖినోభవంతు అని ఆశీర్వదిస్తారు. సర్వజనులంటే అన్నిమతాలు, కులాలు అందులో ఉంటాయి. లోకాలు అంటే భూగోళంలో ఉండే ఇతర దేశాలు ఉంటాయి. అన్ని మతాల వారిని ఆశీర్వదించినట్లే కదా. మరి హిందూ మత ధర్మాలను వ్యతిరేకించడం మంచిదికాదు.

-సరికొండ రవిప్రకాశ్‌రాజు, సూర్యాపేటజిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మాతృభాషల అంతర్ధానం, చరిత్రకు తీరని ద్రోహం

**తెలుగు పదానికి ఎన్నోఅర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రీవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలుఅగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి,కూలిపోయి, కన్నీటి ప్రవహమై కదలిపోతున్నది.ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

మాతృభాషల పరిరక్షణ విషయంలో మొద్దునిద్ర పనికిరాదు. ఆంగ్లభాష ఆధిపత్యం చెలాయిస్తున్న వర్తమాన చరిత్రలో అంతరిస్తున్న ప్రపంచభాషలను పునర్జీవింప చేయాలి. భాషల పరిరక్షణకు కృషిచేయాలి. తమకుంటూ ఒక గుర్తింపు, తమ దేశానికి, తమ ప్రాంతానికి ఒక విశిష్టతను చేకూర్చి, తమ ఉనికిని కాపాడుకోవడానికి చేసే ప్రయత్నాల్లో భాగంగా వివిధ రూపాల్లో ప్రపంచంలో అనేక ఉద్యమాలు జరిగాయి. అలాంటి ప్రయత్నాల్లో భాగంగా సాగిన మహా ఉద్యమమే బంగ్లా భాషోద్యమం. తమ భాషను నిర్లక్ష్యం చేస్తూ, తమను ద్వితీయ శ్రేణి పౌరులుగా దిగజార్చడం పట్ల బంగ్లాప్రజల్లో పెల్లుబికిన ఆవేశం మహోగ్రరూపందాల్చింది.1952వ సంవత్సరం ఫిబ్రవరి 21వ తేదీన పాకిస్థాన్ ప్రభుత్వంపై అప్పటి తూర్పు బెంగాల్ ప్రజలు (ప్రస్తుత బంగ్లాదేశ్) సాగించిన మహోద్ధృతమైన భాషాపోరాటం రక్తపాతానికి దారితీసింది. తదనంతరం జరిగిన పరిణామాల గురించి ప్రత్యేకించి చెప్పనక్కరలేదు. మాతృభాషలను పరిరక్షించవలసిన అవశ్యకతలను, అంతరిస్తున్న భాషల పునః ప్రతిష్టాపన కోసం యునెస్కో ప్రతీ యేటా ఫిబ్రవరి 21వ తేదీన అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవంగా పాటించాలని నిర్ణయించింది. దీనికి అప్పట్లో సాగిన బంగ్లాప్రజల భాషోద్యమం స్ఫూర్తి. అంతర్జాతీయ భాషల విషయం ప్రస్తావించే ముందు మన తెలుగు భాషా ప్రస్థానం గురించి విశ్లేషించాలి. తెలుగుఅక్షరాలు ప్రపంచ భాషావనంలో విరబూసిన పరిమళసుమాలు. తెలుగు పదాలు తెలుగు భాషా వినీలాకాశంలో మెరిసే అందమైన నక్షత్రాలు. అరవిరిసిన మందారాలు. తెలుగు పలుకు అందమైన హరివిల్లు. కవ్వంతో చిలికిన వెన్నలా గోచరించే తెలుగుభాషా రసాస్వాదనం తెలుగు నాలుకల పూర్వజన్మ పుణ్యఫలం. పొలాల్లో, హలాల్లో, కవుల కలాల్లో, గాయకుల గళాల్లో కదం తొక్కే భాష తెలుగు. అయితే ఇది ఒకప్పటి మాట. దినదిన ప్రవర్ధమానంగా సాగవలసిన తెలుగు పరభాష పరభాషావ్యామోహ ఫలితంగా తెలుగు గొంతులకు గరళ సదృశంలా మారింది. అవహేళనలకు గురవుతున్నది. ప్రపంచ భాషలను పరిరక్షించుకోవాలనే లక్ష్యం భాషల అంతర్ధానంతో నీరుగారి, నిస్సహాయంగా మిగులుతున్నది. ఇతర భాషల విషయం అలావుంచి తెలుగుభాష గురించి, తగ్గిపోతున్న తెలుగు వాడకం గురించి ఆలోచిస్తే భాషాభిమానులకు ఖేదం కలుగక మానదు. ఆంగ్లభాషా ప్రభావంతో ప్రపంచవ్యాప్తంగా అంతరిస్తున్న మాతృభాషలను పరిరక్షించవలసిన తరుణం ఏర్పడింది. జనని, జన్మభూమి స్వర్గంకంటే అత్యంత ప్రధానమైనవి. దేశభక్తిని, మాతృభక్తిని వదిలేసి, జీవించడం మానసిక మరణం లాంటిది. విశ్వ సౌభ్రాతృత్వ భావన సదా వాంఛనీయమే. ఇదే సందర్భంలో మనల్ని మనం అవమానించుకుంటూ, కేవలం స్వలాభం కోసం ఇతరులపై చూపించే కృత్రిమ మమకారాన్ని వదిలిపెట్టాలి. భాష విషయంలో కూడా ఇదేసూత్రం అన్వయించాలి. ఉపాధి కోసమో, ఉద్యోగం కోసమో వివిధ దేశాల సంస్కృతీ సాంప్రదాయాలను అవగతం చేసుకోవడం కోసమో, విజ్ఞాన సముపార్జనకోసమో, పరభాషలను నేర్చుకోవడం తప్పనిసరి. పరభాషలను నేర్చుకోవలసిన అవశ్యకత ఎంతైనా ఉంది. ఇదే సందర్భంలో మన మాతృభాషలను గౌరవించి, మాతృభాషల మనుగడను కొనసాగించవలసిన చారిత్రక అవసరాన్ని మరువరాదు. దురదృష్టవశాత్తూ పరభాషా వ్యామోహంతో మాతృభాష గొంతు నులిమేయడం మాతృగర్భ విచ్ఛేదనం లాంటిది. భ్రూణహత్యా సదృశ్యమైన అవాంఛనీయమైనచర్య. ప్రపంచంలో ఎన్నో భాషలు మనుగడ సాగించాయి. మరికొన్నిభాషలు పరభాషాధిక్యతతో అంతరించిపోయాయి. వేలాది సంవత్సరాల చరిత్ర గల వేలాది భాషలు కేవలం వేళ్ల సంఖ్యలో లెక్కించే దీనస్థితికి చేరుకున్నాయి. వివిధ దేశాల,ప్రాంతాల ప్రజల సంస్కృతిని, అస్థిత్వాన్ని కొనసాగించాలంటే వారివారి మాతృభాషలను కూడా గుర్తించి గౌరవించి, పరిరక్షించవలసిన బాధ్యత




నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం

ఎంతైనా ఉంది. అంతరించిపోతున్న మాతృభాషలను రక్షించి, వాటి మనుగడను కొనసాగించాలనే లక్ష్యంతో యునెస్కో 2020వ సంవత్సరం నుండి ప్రతి యేటా ఫిబ్రవరి 21వ తేదీన ప్రపంచవ్యాప్తంగా 'మాతృభాషా దినోత్సవం' నిర్వహిస్తున్నది. ప్రపంచంలో ప్రస్తుతం సుమారు 190 కోట్లమంది ప్రజలు ఆంగ్లభాషను మాట్లాడుతున్నారు. సుమారు 60 దేశాల్లో ఆంగ్లం అధికారభాషగా చెలామణిలో ఉంది.బలమైన దేశాలు, ఇతర దేశాలను ఆక్రమించుకొని, ఆయా దేశాల భాషలను, సంస్కృతిని నాశనం చేయడం వలన వలస పాలన, సామ్రాజ్యవాద శక్తుల ప్రభావం వలన ఆంగ్లభాషా ప్రాభవం పెరిగింది. ఆంగ్లభాషతో పాటు, స్పానిష్ అరబిక్, ఫ్రెంచ్, రష్యన్, పోర్చుగీసు,రష్యన్ భాషలు ప్రపంచంలో తమ ఆధిక్యతను కొనసాగిస్తున్నాయి. మనదేశంలో హిందీ అత్యధికులు మాట్లాడే జాతీయ భాష. ప్రపంచంలో వంద కోట్లకుపైగా హిందీ మాట్లాడతారు. మరికొన్ని ఇతర దేశాల్లో కూడా హిందీ అధికార భాషగాఉంది. హిందీభాష తర్వాత మనదేశంలో బెంగాలీ, మరాఠీ, తెలుగు, తమిళం, గుజరాతీ భాషలు అత్యధికంగా మాట్లాడే ప్రాంతీయ భాషలు. ఒకప్పుడు ఎంతో వైభవాన్ని చవిచూసిన తెలుగుభాషా వైభవం క్రమేపీ క్షీణిస్తున్నది. భారతదేశంలో హిందీ తర్వాత అత్యధికంగా మాట్లాడే భాషల్లో తెలుగు మూడవ స్థానానికి దిగజారింది. తెలుగుభాష మాట్లాడేవారి సంఖ్య 8.11 కోట్లు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలతో పాటు యానాం, అండమాన్ నికోబార్, తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్, పశ్చిమబెంగాల్ వంటి ప్రాంతాల్లోను, ఇతర దేశాల్లోను కూడా తెలుగు తన అస్థిత్వం కొనసాగిస్తున్నది. అయితే తెలుగు భాష ఉద్దేశ్యపూర్వకంగా నిర్లక్ష్యానికి గురికావడం, తెలుగు మాట్లాడడం నామోషీగా భావించడం దురదృష్టకరం.భావదారిద్ర్యంతో మనం మన మాతృభాష తెలుగుకు తెగులు అంటిస్తున్నాం. ఆంగ్లభాషా పైత్యంతోతెలుగుభాషను అంధకారంలోకి నెట్టడం హృదయ శల్యం. తెలుగును విస్మరించి,ఉపాధికి పనికిరాదని అనుమానించి, అవమానించడం తెలుగు నేలపై తెలుగుపరాయి భాషగా పరిగణింపబడడం ఆవేదనకు గురిచేసే అంశం. సుమనోహరమైన అక్షరాల అల్లికతో, తేనె లాంటి పదాల పొందికతో ప్రవాహ సదృశ్యంలా సాగే అతి ప్రాచీనమైన మన తెలుగు భాష అత్యంత మనోహరమైనది. గ్రాంథికమైనా, వ్యవహారికమైనా, పొగడ్తలకైనా, తెగడ్తలకైనా, ముచ్చటైన, ఒద్దికైన మురిపాల భాష మన ముంగిటనుండగా ఆంగ్లభాషావ్యామోహంతో అమ్మభాషను తృణీకరించడం దారుణం. ఆంగ్లేయులు వారి భాషపై మమకారంతో మనదేశంలో ఆంగ్లాన్ని ప్రవేశపెట్టినా, బ్రౌన్ లాంటి మహామహులెందరో తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని గుర్తించి, గౌరవించారు. తెలుగుభాషా ప్రాశస్త్యాన్ని కొనియాడడానికి కొలబద్దలు లేవు. శతాబ్దాల చరిత్రగల ప్రాచీన భాషమన తెలుగు.ఏ భాషకూ అందనంత శిఖరాగ్రభాగాన కొలువైయున్న తెలుగుభాషను నిర్లక్ష్యంచేయడం మనంకూర్చున్న కొమ్మను మనం నరుక్కున్న చందంగా ఉంది. మన రాష్ట్రాలన్నీ భాషా ప్రతిపదికనే విభజింపబడ్డాయి. ఈ విషయాన్ని మనం మరువకూడదు. మన భాషను అణగద్రొక్కడానికి ఇతర రాష్ట్రాలు అనేక ప్రయత్నాలు చేశాయి. అయినప్పటికీ తెలుగుభాష ప్రాచీనభాష హోదాను సొంతం చేసుకుంది. తెలుగుభాషా వికాసమంటూ హోరెత్తించిన వారంతా నేడు మౌనముద్రలోకి జారుకున్నారు. బతుకుదెరువుకు ఆంగ్లభాష ఎంత అవసరమో ఎలా బతకాలో నేర్పిన మాతృభాష కూడా అంతే అవసరం. అలాంటి మాతృభాష 'మృతభాష'గా మారుతుంటే తెలుగు భాషాభిమానుల ఘోష కంఠశోషగానే మిగిలిపోవడం మన భావదారిద్ర్యానికి నిదర్శనం. తేనెలొలుకు తేటతెలుగు నిస్తేజంగా మారడం అత్యంత బాధాకరం. మాతృభాష మనుసులో నుండి పెల్లుబికితే పరభాషలు ఉదర పోషణార్థం పుట్టుకొస్తున్నాయి. పరభాషలను నేర్చుకుంటూ, మాతృభాషను కాపాడుకోవాలి. తెలుగుభాష మన మాతృభాష కావడం మన అదృష్టం. అలాంటి తెలుగుభాషకు తెగులు పుట్టించడం మన భావదారిద్ర్యం. తెలుగు పదానికి ఎన్నో అర్థాలు. తెలుగు శబ్దానికి ఎన్నో నర్మగర్భితమైన భావాలు. తెలుగు అక్షరం రీవికి దర్పణం. తెలుగు ఒక మనోజ్ఞమైన పూలవనంలో విరిసిన అరుదైన భాషాపుష్పం. తెలుగు వ్యాకరణం భాషకు అలంకారం. తెలుగుభాష ఉప్పునీటి సంద్రంలో కలిసిపోతున్న జాడలు అగుపిస్తున్నాయి. తెలుగుభాషా ఔన్నత్యం గతచరిత్రాల మిగిలిపోతున్నది. తెలుగుభాషా హిమశిఖరం తీక్షణమైన ఆంగ్లభాషా వేడిమిలో కరిగిపోయి, కూలిపోయి, కన్నీటి ప్రవహమై కదలిపోతున్నది. ఇకనైనా తెలుగుభాషా ఔన్నత్యాన్ని కాపాడుకోవాలి. భాషల పరిరక్షణకు అంతర్జాతీయ సమాజం నడుం బిగించాలి. భాషలు అంతర్ధానమైతే ఆయా ప్రాంతాల చరిత్ర, నాగరికత, సాంస్కృతిక సంపద కూడా అదృశ్యమయినట్టే. ఇకనైనా మేల్కొనాలి. అంతరిస్తున్న వేలాది భాషలను పునర్జీవింపచేయాలి. ●

# వివక్షత నిర్మూలన ద్వారానే సామాజిక న్యాయం

రామకిష్టయ్య సంగనభట్ల

ఐక్యరాజ్యసమితి 2007 నవంబర్ 26 నాటి సర్వసభ్య సమావేశంలో ప్రధానంగా పేదరిక నిర్మూలన, అందరికీ పని, ప్రజలందరి పూర్తి సమానత్వం, సంక్షేమ స్థాపన ప్రధానాంశాలుగా సమావేశం చర్చించింది. సామాజికన్యాయాన్ని ప్రోత్సహించవలసిన అవసరాన్ని గుర్తించి పేదరికం, లింగ సమానత్వం, నిరుద్యోగం, మానవ హక్కులు, సామాజిక రక్షణ వంటి అనేక సమస్యలను పరిష్కరించేందుకు ప్రయత్నించడం, అంతర్జాతీయంగా వివిధదేశాల మధ్యస్నేహ బాంధవ్యాలు ఏర్పాటు చేయడం, సామరస్య వాతావరణం సాధించడం, వివిధ దేశాల మధ్య సమాన ప్రాతిపదికపై సంబంధాలు నెలకొల్పడం, విలువలు, స్వేచ్ఛ, వ్యక్తి గౌరవం, భద్రత, ఆర్థిక సామాజిక పురోభివృద్ధి వంటి ప్రాథమిక అంశాల విషయంలో ఎటువంటి వివక్షత పాటించకుండా సామాజిక న్యాయం అమలయ్యేలా చూడడం తదితర అంశాలపై విస్తృత స్థాయిలో చర్చించారు. ఫలితంగా ఆ సమావేశంలో మొదటిసారిగా సామాజిక న్యాయానికి సంబంధించిన సూత్రాలను రూపొందించింది. సామాజిక న్యాయం అనేది కేవలం నైతిక అవశ్యకత మాత్రమే కాదు, అది జాతీయ స్థిరత్వం, ప్రపంచ శ్రేయస్సుకు ఆధారం. మానవుడు నాగరికతకు అలవాటుపడే అవకాశాలు కలిగిన నాటి నుండి సామాజికన్యాయపాలన గురించికలలు కంటున్నాడు. ప్రజలంతా సమాన అవకాశాలు కలిగిఉండడం వారిజన్మహక్కు. అయితే అలాంటిహక్కులను అధికశాతం పొందలేకపోతున్నారు. ప్రపంచ జనాభాలో 80శాతం మందికి సామాజిక భద్రతవర్తింపు లేదు. ముఖ్యంగా మహిళలను తమ శక్తియుక్తులను వినియోగించుకుని, ఆర్థిక అభివృద్ధికి సమాన స్థాయిలో దోహదపడేందుకు అనేక రూపాల్లో ఉన్నవివక్షత అవరోధంగా మారుతున్నది. పర్యవసానంగా అధికసంఖ్యలో స్త్రీ పురుషులు నిరుద్యోగులుగా ఉంటున్నారు. శ్రామికజనాభాలో ఆశించిన స్థాయిలో శ్రమిస్తున్నప్పటికీ చాలీచాలని ఆదాయం ద్వారా దారిద్ర్య రేఖకు ఎగువకు తమ కుటుంబాలను తీసుకెళ్లలేకపోతున్నారు. అత్యధిక సంఖ్యా కులైన యువజన,స్త్రీ పురుషులకు ఎలాంటి ఉపాధులు లేవు. నిరుద్యోగ వ్యవస్థ అసాధారణ స్థాయికి పెరిగిపోతున్నది. యువత పని లేకుండా ఉంటూ అవాంఛిత అలవాట్లకులోనై తమ బంగారు జీవితాలను బలిపెడుతున్నారు. సామాజిక న్యాయం మానవ హక్కులు,సమానత్వం అనేభావనలపై ఆధార పడింది.సామాజిక న్యాయం సాధించాలంటే మానవ హక్కులను పరిరక్షించి, వాటికి విలువను ఇచ్చి, ప్రతి మనిషి గౌరవాన్ని గుర్తించి, సమానత్వం, ఐకమత్యం అనే సూత్రాల ఆధారంగా సాంఘిక సమానత్వ సమాజ స్థాపనజరగాలి.అన్నిరకాల మానవ దోపిడీ వ్యక్తీకరణలను అణచివేయాలి.యువజన స్త్రీ,పురుషుల ఉపాధి లేమితోపాటు నానాటికీ పెరిగిపోతున్న బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించే చర్యలుగైకొనాలి. అలాగే బలవంతపు చాకిరీ, ఉపాధి లేమి, స్త్రీ పురుషులు మానవ అక్రమ రవాణా, దారిద్ర్యం, ఉచ్చుల నుండి విముక్తి కలిగించాలి.ప్రతిపౌరునికి జీవనాధారం అంటే సముచిత ఉపాధి కల్పించాలి.ఉపాధి అవకాశాలు కల్పించాలి.పని ప్రదేశాల్లో మౌలికహక్కులను పరిరక్షించాలి. సామాజిక న్యాయం సాకారం కావాలంటే పేదరిక నిర్మూలనకు, ప్రజలకు పూర్తిఉపాధి, మంచి పనిని అందించడానికి స్త్రీపురుషులకు సమాన హక్కులనుసాధించడానికి, అలాగే అందరికీ సామాజిక సంక్షేమం, సామాజిక న్యాయాన్ని అందించడానికి పాలకవర్గాలు కృషి సల్పాలి.●

# అంతరిక్షరంగంలో సత్తా చాటనున్న భారత్



యేచన్ చంద్రశేఖర్

ఒకప్పుడు సాధారణ సైకిల్ పై రాకెట్‌ను అంతరిక్ష ప్రయోగ కేంద్రానికి తీసుకువెళ్లిన స్థాయి నుండి అంతరిక్ష రంగంలో భారతదేశం నేడు అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడుతూ అద్వితీయమైన ప్రగతి సాధిస్తోంది. దేశీయ ఉపగ్రహాలను కక్ష్యలోకి ప్రవేశపెట్టడంలో గణనీయ అనుభవం గడించిన భారత్ విదేశీ ఉపగ్రహాలను సైతం అతి తక్కువ ఖర్చుతో కక్ష్యలోకి పంపుతూ అంతర్జాతీయ ఖ్యాతినార్జించడంతోపాటు విదేశీ మారక ద్రవ్యాన్ని కూడా ఆర్జిస్తోంది. మన శాస్త్రవేత్తల మేధాసంపత్తి, అకుంఠిత దీక్షతోపాటు శాస్త్ర సాంకేతిక రంగానికి పెద్దపీట వేస్తూ భారత ప్రభుత్వం తీసుకుంటున్న విధాన నిర్ణయాలు ఈ ఘనత సాధించడానికి దోహదపడుతోంది.అంతరిక్షరంగంలోమరింత పురోగతి సాధించేందుకు ప్రైవేట్ స్టార్టప్ కంపెనీలకు సంయుక్తంగా ఊతమిచ్చేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో, అంతర్జాతీయదిగ్గజం మైక్రోసాఫ్ట్‌లు అవగాహన ఒప్పందంపై సంతకాలు చేశాయి.అంతరిక్షరంగంలో పురోగతి సాధించే ఉద్దేశంతో సంస్కరణలకు శ్రీకారం చుట్టిన భారత ప్రభుత్వం జూన్ 2020లో ఇండియన్ నేషనల్ స్పేస్ ప్రమోషన్ అండ్ ఆథరైజేషన్ సెంటర్‌ని స్థాపించింది. ప్రైవేట్ కంపెనీలు ఇస్రో మౌలిక సదుపాయాలను ఉపయోగించుకునేలా వెసులుబాటు కల్పించింది. ప్రైవేట్ కంపెనీలు, స్టార్టప్‌లతో కలిసి పనిచేయడానికి భారత అంతరిక్ష సంస్థ వాణిజ్య విభాగంగా 'న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్'ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రైవేట్ రంగానికి ఊతమివ్వాలనే ఉద్దేశంతో ఇస్రో 'స్కైరూట్ ఏరోస్పేస్' ద్వారా అభివృద్ధి చేయబడిన దాదాపు 550 కిలోగ్రాముల బరువుగల ఒకే దశ,స్పిన్ స్టెబిలైజ్డ్ సాలిడ్-ప్రొపెల్లెంట్ రాకెట్ విక్రమ్-ఎస్‌ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. ఈ రాకెట్ ద్వారా రెండు దేశీయ, ఒక విదేశీ పేలోడ్‌లు కక్ష్యలోకి ప్రవేశపెట్టబడ్డాయి. 2022లో ప్రప్రథమంగా ప్రైవేట్ సంస్థ ద్వారా రాకెట్‌ను ప్రయోగించడంతోపాటు బహుళ ఉపగ్రహాలను అంతరిక్షంలోకి ప్రవేశపెట్టి భారతీయ అంతరిక్ష సాంకేతిక పర్యావరణ వ్యవస్థ ఉపఖండంలోనే కాక ప్రపంచ దృష్టిని ఆకర్షించి చరిత్ర సృష్టించింది. 2023లో ఈ పరిశ్రమ మరింత పురోగతి సాధించి దాదాపు 300 మిలియన్ డాలర్ల ప్రైవేట్ పెట్టుబడులను ఆకర్షించడంతోపాటు బహుళ కక్ష్యలలోకి రాకెట్‌లు ఉపగ్రహాలను ఉపయోగించే అవకాశం ఉంది. ఇస్రో వాణిజ్య విభాగం న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ 5 పోలార్ శాటిలైట్ లాంచ్ వాహనాలను అభివృద్ధి చేయడానికి లార్సెన్ అండ్ టూబ్రో, హెచ్‌ఏఎల్‌లతో ఏర్పాటు చేసిన అంతరిక్ష సమ్మేళనానికి అనుమతి ఇవ్వడంతో సరికొత్త మైలురాళ్లను చూసింది. వన్‌వెబ్




భారతదేశం నుండి తక్కువ భూకక్ష్యలోకి ఉపగ్రహాలను ప్రయోగించడానికి ఎన్ఎస్ఐఎల్‌తో ఒక ఒప్పందంపై సంతకం చేసింది. అలాగే టెలికమ్యూనికేషన్స్ శాఖతో మొదటి ఉపగ్రహ బ్రాడ్‌బ్యాండ్ లైసెన్స్ ఒప్పందాన్ని కూడా కుదుర్చుకుంది. ఇస్రో, మైక్రోసాఫ్ట్‌ల మధ్య కుదిరిన అవగాహన ఒప్పందం ప్రకారం ఇరు సంస్థలు దేశవ్యాప్తంగా అంతరిక్ష రంగంలో ప్రవేశించాలనే ఉత్సాహం గల తొలితరం సంస్థలకు సాంకేతిక సాధనాలు సమకూర్చుకోవడం, పరిశోధనా స్థాయి నుండి వాణిజ్య ఉత్పత్తి వరకు మార్గదర్శనం చేయడం, వారి ఉత్పాదనలకు మార్కెట్ వసతులు కల్పించడంతోపాటు ఈ రంగంలో నిలదొక్కుకునేలా సంయుక్తంగా చేయూతనందిస్తాయి. తొలుత ఇస్రో గుర్తించిన సంస్థలు మైక్రోసాఫ్ట్ ఫర్ స్టార్టప్స్ ఫౌండర్స్ హబ్ వేదిక ద్వారా స్థాపించబడతాయి. ఈ సంస్థలకు మైక్రోసాఫ్ట్ సాంకేతిక ఆలోచన నుండి యూనికార్న్ స్థాయికి చేరే వరకు అడుగడుగునా తోడ్పాటునందిస్తుంది.ఈ వేదిక ద్వారా ఆ సంస్థ వ్యాపారాభివృద్ధి కోసం అవసరమైన సాంకేతిక సాధనాలు, వనరులతోపాటు అత్యాధునిక పరిజ్ఞానాన్ని విస్తారమైన ఉపగ్రహ సమాచార విశ్లేషణకు వినియోగించుకోవడానికి ఎంతో ఉపయుక్తంగా ఉంటుందని ఇస్రో చైర్మన్ ఎస్ సోమయ్య అభిప్రాయపడ్డారు. మైక్రోసాఫ్ట్ ఇండియా అధ్యక్షుడు అనంత్ మహేశ్వరి మాట్లాడుతూ భారత్‌లోని అంతరిక్ష స్టార్టప్ కంపెనీలు అత్యుత్తమ సాంకేతిక పరిజ్ఞానంతో దేశ అంతరిక్ష సామర్థ్యాన్ని తారాస్థాయికి తీసుకువెళ్లడంలో కీలక భూమిక పోషిస్తున్నాయని అన్నారు. మా సాంకేతిక సాధనాలు, వసతులు, నైపుణ్య శిక్షణ అవకాశాలు అత్యాధునిక ఆవిష్కరణలకునాంది పలకాలని దేశంలోని స్పేస్ టెక్ స్టార్టప్‌లను శక్తివంతం చేయడానికి మేము ఇస్రోతో కలిసికట్టుగా ముందుకు సాగడానికి కృతనిశ్చయంతో ఉన్నామన్నారు. సాధారణ సాంకేతిక పరిజ్ఞాన లభ్యతతోపాటు స్పేస్ ఇంజినీరింగ్, క్లౌడ్ సాంకేతిక పరిజ్ఞానం, ఉత్పత్తి, డిజైనింగ్,నిధులసేకరణ, విక్రయాలు, మార్కెటింగ్ సదుపాయలకల్పనలో స్పేస్ టెక్ వ్యవస్థాపకులకు మైక్రోసాఫ్ట్ మార్గదర్శక మద్దతు, కొనుగోలుదారులతో వాణిజ్య సంబంధాలు ఏర్పరచుకోవడంలో వారికి సహాయపడే విధంగా స్టార్టప్‌ల కోసం ప్రత్యేకంగా రూపొందించిన శిక్షణ సమాచారం, ప్రోగ్రామ్‌లు కూడా వారికి అందుబాటులో ఉంటాయని ఆయన తెలిపారు. పనిలో పనిగా మైక్రోసాఫ్ట్ ఈరంగంలో వాణిజ్యపరంగా దక్షిణాసియాలో బలోపేతం చేసుకోవాలనుకుంటోంది. మైక్రోసాఫ్ట్, ఇస్రోలు సంయుక్తంగా అంతరిక్ష పరిశ్రమ నిపుణులతో స్టార్టప్‌ల కోసం విషయ పరిజ్ఞాన మార్పిడి, మేధోమథన సదస్సులుకూడా నిర్వహిస్తాయి. అంతేకాక తమ ఉత్పత్తులను మార్కెట్‌లో ప్రవేశపెట్టడానికి కావలసిన పథకాల రూపకల్పనలో సహాయపడడం, సాంకేతిక మద్దతు అందించడం, తమ మాధ్యమాలు, మార్కెట్ ప్లేస్‌ద్వారా వారి ఉత్పాదనలను విక్రయించే అవకాశాలను మైక్రోసాఫ్ట్ వారికి కల్పిస్తుంది. భారతదేశానికి యేడాదిపాటు జి-20 అధ్యక్షపదవి దక్కడం అంతరిక్ష రంగ పరిశ్రమకు అనుకూలాంశం. ఈ కూటమి క్లైమేట్ ఫైనాన్స్, డిజాస్టర్ రెస్పాన్స్ అంశాలపై దృష్టి కేంద్రీకరించనుండడం వల్ల భారతదేశం ప్రభావవంతమైన అంతరిక్ష ఆధారిత పరిష్కారాలను అందించి భూగ్రహంపై ప్రజల జీవితాల మెరుగుదలకు కృషిచేయనుందని ధృవ స్పేస్ వ్యవస్థాపకుడు సంజయ్ నెక్కంటి అన్నారు. రాబోయే సంవత్సరాల్లో ఉపగ్రహాల కోసం భారీ డిమాండ్ ఉండబోతోందని, ఇది ఉపగ్రహ ఆధారిత సేవల వృద్ధికి దోహదపడుతుందని భారత అంతరిక్ష పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. ●

తూర్పుగోదావరి, కాకినాడ
డా.బి.ఆర్ అంబేడ్కర్ కోనసీమ

తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

మంగళవారం, ఫిబ్రవరి 21, 2023







# ఘనంగా రథోత్సవం

## ఆకట్టుకున్న కోలాటం

**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని కొత్తపల్లి లో వేంచేసి ఉన్న శ్రీ బాలా త్రిపుర సుందరి సమేత రాజశేఖర స్వామి రథోత్సవాన్ని సోమవారం ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు ఘనంగా నిర్వహించారు. ఉదయం స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిత్య హోమం, బలిహరణ నిర్వహించారు. మధ్యాహ్నం ఆలయం వద్ద భక్తులు, దాతలు సహకారంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు సాయంత్రం ఘనంగా నిర్వహించిన రథోత్సవం కోలాటం భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. రాత్రి భారీ స్థాయిలో బాణాసంచాను కాల్చారు.

# చైన్ లింక్ మాయాజా(గే)లం

- మోటివేషన్ తో మాయమాటలు
- నిరుద్యోగులు బలి
- నిషేధం ఉన్న అధికారులు పట్టించుకోరు
- మంచి చదువు చదువుకుని ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్నారా....?

అయితే మీరు అనతికాలంలో కోటీశ్వరులు కావచ్చు మా సంస్థ నందు పరిమిత రుసుముతో చేరి తరువాత మీరు మరింతమందికి అవగాహన కల్పించటం ద్వారా కోట్ల రూపాయలు సంపాదించవచ్చు..మీరు కూడా సొంత వ్యాపారం ప్రారంభించి కంపెనీ సిఇఓ గా కావచ్చు
ఇదీ నిరుద్యోగ యువతి,యువకులకు కొన్ని సామాజిక మాధ్యమాల ద్వారా ఎర వేసి అనంతరం వారి నుంచి వేల రూపాయలు ప్రవేశ రుసుము కట్టించుకుని తరువాత వారిని మరింతమందిని చేర్పమనీ వారికి ఉపోద్ఘాతం చేసి మోసం చేస్తున్న మల్టీలేవల్ మార్కెట్ మాయాజాలం...
వార్త ప్రత్యేక కథనం...

నిరుద్యోగ యువతీ యువకులను ఆసరా చేసుకుని డిస్ట్రిబ్యూటర్ ట్రైనింగ్ సెంటర్ పేరుతో కోట్లాది రూపాయలు గడిస్తున్నా వైనం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.నిరుద్యోగులారా ఎటువంటి ఉద్యోగం లేకుండా ఖాళీగా ఉంటున్నారా... అయితే మీకు మంచి అవకాశాలు కల్పించేందుకు మేము సిద్ధం,రండి మాదగ్గర మీకు బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుందాం. ...నెలకు యాభై వేల నుంచి లక్ష రూపాయలు వరుకు సంపాదించి,అనతికాలంలోనే కోటీశ్వర్లు కావచ్చు... పలు సామాజిక మాధ్యమాలలో ప్రకటనలు చాలా మంది చూసే ఉంటారు. ఇలాంటి ప్రకటనలు చూసిన నిరుద్యోగ యువత తమను తాము నిరూపించుకోవాలని అప్పులు చేసి పెట్టుబడి పెడతారు, చివరకు తాము మోసపోయామని గ్రహిస్తారు. వారు గ్రహించేసమయానికి తామే చాలా మంది బాధితులను తయారు చేస్తారు. ఈ మోసపూరితమైన వ్యాపారం నగరం నడిబొడ్డున, నగర పరిసర ప్రాంతాల్లో నేడు కొంతమంది దర్జాగా చేస్తూ నిరుద్యోగ అమాయకులను మోసం చేస్తూ కోట్ల రూపాయలు కొల్లగొడుతున్నారు. సరిగ్గా ఇలాంటి వ్యాపారమే కాకినాడ జిల్లా కేంద్రంగా ఒక్క సంవత్సరం ఆరునెలల 5వేలమంది యువతి,యువకులతో పెట్టుబడి పెట్టించి కోట్ల రూపాయలు సంపాదిస్తున్నారనే ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి..

**కనికట్టు... గొలుసుకట్టు...**



బయటకు ఆన్లైన్ బట్టల వ్యాపారం పేరు చేసేది మల్టీలేవల్ మార్కెటింగ్, (గొలుసుకట్టు) వాస్తవానికి ఈలాంటి మల్టీలేవల్ లెవల్ మార్కెటింగ్ వ్యాపారాలు ప్రపంచలో చాలా దేశాలు రద్దు చేసాయి.భారతదేశంలో ఇలాంటి మనీ సర్క్యులేషన్ పద్ధతి గొలుసుకట్టు వ్యాపారాలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిషేధం ఉంది. అయితే ఈలాంటి ఘరాన మోస వ్యాపారులు మాత్రం చట్టం పరిధిలోకి రాకుండా, బిజినెస్ ప్రమోషన్, డిస్టిబ్యూటర్స్ అంటూ పలు పేర్లు మార్చి యధేచ్ఛగా దొంగ వ్యాపారాలు సాగిస్తున్నారు. కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో గత రెండు సంవత్సరాలుగా ఈ వ్యాపారాన్ని ప్రారంభించారు. దీన్ని పలు సామాజిక మాధ్యమాలలో ప్రకటనల ద్వారా నిరుద్యోగ యువతీ యువకులు, ఆకర్షించారు. ఈ ఒక్క కేంద్రంలో ఇప్పటివరకు సూమారు 5వేల మందికి పైగా పెట్టుబడులు పెట్టారనే సమాచారం..

**మోసం ఎలా సాగుతుంది...**

తొలుత ఒక యువతి లేక యువకుడు ఈ కేంద్రానికి వస్తారు.. వారికి బిజినెస్ స్టాటప్ అంటూ వారితో రూ.10000వరకూ కట్టించుకుంటారు.దానికి రెండు లేక మూడు వేలు విలువ చేసే దుస్తులు, లేక సౌందర్య సంరక్షణ క్రీములు ఇస్తారు.అనంతరం మూడు రోజుల పాటు యువతి,యువకులను ఎలా మోటివేషన్ చేస్తూ మీరు ముందుగా రూ.46 వేలు కట్టి, మరో నలుగురును జాయిన్ చేయడం జరుగుతుంది.ఇక మీరు మా వ్యాపారంలో బాగస్వామ్యులయ్యారనీ, మీరు ఇతరులను, మన వ్యాపారంలో చేర్చటం ద్వారా కమీషన్ రూపంలో నగదు వస్తుందని నమ్మబలుకుతారు. ఒక వ్యక్తి తన క్రింద ఇద్దరూ లేక నలుగురిని చేర్చుకోవటం ద్వారా ఆదాయం పొందవచ్చునని వారికి మోటివేషన్ (బ్రెయిన్ వాష్) చేస్తారు.అలా మొదలై ఒకరు పదుల నుంచి వందలమంది చేర్చుతారు.ఇలా తాము ఈ వ్యాపారంలో పెట్టుబడి పెట్టి తద్వారా ఇతరులను చేర్చటం ద్వారా ప్రతీ ఒక్కరు దగ్గర నుండి సంస్థ కమీషన్ ఇస్తుందని, తొలిగా చేరిన వారు ఇంకా చాలామంది చేర్చుతారు.అసలు దుస్తులు, లేక యాక్సిసిరిస్ కమీషన్ సంస్థ ఎలా ఇస్తుంది.ఈ సంస్థలో చేరిన వారికి వారు కట్టిన సొమ్ముకు ఎదొక వస్తువు ఇస్తారు. అవి బట్టలు, లేక మరేదైనా వస్తువు కావచ్చు, కానీ కమీషన్ ఎందుకు ఇస్తున్నారంటే కట్టిన సొమ్ముకు, తీసుకున్న వస్తువులకు ధరల విషయంలో పొంతనే ఉండదు. కాకినాడ కేంద్రంగా సాగుతున్న ఈ వ్యాపార సంస్థలో తొలుత ఒక వ్యక్తి వద్ద బిజినెస్ ప్రారంభం అంటూ రూ 46 వేలు వరకు కట్టించుకుంటారు. కట్టించుకున్న సొమ్ముకు కేవలం రెండు, లేక మూడు వేలు విలువ చేసే బట్టలు ఇస్తారు,కానీ లేక ఇతర వస్తువులు ఇస్తారు.

**యువత సంపాదన వేటలో కష్టాలు**

ఒక వ్యక్తి వద్ద కట్టించుకున్న సొమ్ముకు కనీసం పొంతన విలువ లేని వస్తువులు ఇచ్చి ఈ వ్యక్తిని రిపర్ చేసిన వారికి కమీషన్ ఇస్తారు...క్రిందకు వెళ్ళే కొలదీ కష్టాలే...అయితే ఈ వ్యాపారంలో ఎంతమంది జాయిన్ చేస్తే అంతసొమ్ము సంపాదించవచ్చు కానీ క్రింద తాము ఇక ఇతరులను జాయిన్ చేయకపోతే వారి వ్యాపారం ఆగిపోతుంది.వారికి భారీనష్టం వస్తుంది.

**యువత ఆవేదనలు**

మల్టీ ట్రేడ్ ప్రైవేటు కంపెనీల పేరుతో చదువుకుంటున్న యువతను టార్గెట్ గా చేసుకుని కోట్లాది కోట్లకు టోకరా వేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్నారని కొంతమంది యువతి,యువకులు గగ్గులు పెడుతున్నారు. మా ద్వారా వ్యాపారం చేసుకుంటూ మేము జాయిన్ చేసిన వారి దగ్గర నుండి రూ 46000 తీసుకుని వారికి 38 వేలకే రసీదులు ఇవ్వడం జరుగుతుందని ఆరోపణలు చేస్తున్నారు. మోటివేషన్ క్లాసుల్లో మీరు కట్టిన సొమ్ముతోపాటు లక్షాధికారి అయిపోవచ్చని మీకు తెలియకుండానే మీ కింద చైన్ లింక్ ద్వారా అనేకమంది జాయిన్ అవ్వడం జరుగుతుందని వారందరూ వద్దనుండి కమిషన్ రూపంలో సొమ్ములు వస్తాయని చెప్పడం జరుగుతుందన్నారు. కానీ రూ.46వేలు కట్టి నలుగురును జాయిన్ చేసిన తర్వాత పట్టించుకోవడం లేదంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోమవారం నాడు కాకినాడ రూరల్ మండలంలోని వాకలపూడి గ్రామంలో ఒక కంపెనీ వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై యువతి యువకులు మాట్లాడుతూ చదువు నిమిత్తం వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన మాకు మా స్నేహితుల ద్వారా మల్టీ ట్రేడ్ ప్రైవేట్ లిమిటెడ్ లో జాయిన్ చేయడం జరిగిందన్నారు. మా వద్ద నుండి సుమారు రూ.46000 కట్టించుకోవడం జరిగిందన్నారు. సుమారు మా దగ్గర నుండి 500 మంది వరకు జాయిన్ చేసుకోవడం జరిగిందని, 500 మంది నుండి ఒక్కొక్కరు చొప్పున రూ.46000 వసూళ్లు చేయడం జరిగిందన్నారు. మాకు న్యాయం చేయాలని సోమవారం జిల్లా జాయింట్ కలెక్టర్కు పలువురు బాధిత యువతి, యువకులు పిర్యాదు చేసారు. దీంతో స్పందించిన జెసి వెంటనే సర్పవరం సిఐ తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

**పిర్యాదు పై దర్యాప్తు చేస్తాం**
**- సి ఐ మురళీకృష్ణ**

జేసి సూచనమేరకు మల్టీ లెవల్ మార్కెట్ మాయాజాలంతో మోస పోయిన బాధితులు సర్పవరం సిఐ మురళీకృష్ణ ను కలిసి తమ గోడు వెల్లబుచ్చారు. అయితే జేసి ఇప్పటికే ఈ వ్యాపారాలపై దర్యాప్తు చేయమన్నారనీ, బాధితులకు సంబంధించిన పూర్తి వివరాలు సేకరించి నిందితులపై కేసు నమోదు చేస్తామని సిఐ తెలిపారు.

# ఎమ్మెల్సీలుగా కుడిపూడి, ఇజ్రాయేల్

- స్థానిక సంస్థలకు గాను సూర్యనారాణరావు..
- శాసన సభ్యుల కోటాలో ఇజ్రాయేల్‌కు అవకాశం

**కోనసీమ బ్యూరో, పిబ్రవరి 20, ప్రభాతవార్త**
డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాకు రెండు ఎమ్మెల్సీలు కేటాయించింది వైసీపీ ప్రభుత్వం. స్థానిక సంస్థల నుంచి అమలాపురంకు చెందిన తెలుగురాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్ కుడిపూడి సూర్యనారాయణరావుకు, శాసన సభ్యుల కోటాలో అల్లవరం మండలం గోడి గ్రామానికి చెందిన మాదిగ పొలిటికల్ జేఏసీ చైర్మన్ బొమ్మి ఇజ్రాయేల్‌కు అవకాశం కల్పించింది. తాడేపల్లిలో ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఈ మేరకు అధికారిక ప్రకటన వెల్లడిరచారు. దీంతో కోనసీమ జిల్లా వ్యాప్తంగా అటు శెట్టిబలిజ సామాజిక వర్గాల్లోనూ, ఇటు మాదిగ సామాజిక వర్గాల్లోనూ హర్షాతిరేకాలు వ్యక్తం అయ్యాయి. అమాలాపురం సూర్యనగర్‌కు చెందిన కుడిపూడి సూర్యనారాయణరావు న్యాయవిద్యను అభ్యసించగా ఆయన పలు సామాజిక వర్గ ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొన్నారు. ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ మహానాడు కన్వీనర్‌గా ఉన్న సూర్యనారాయణరావుకు గతంలో స్వర్గీయ జీఎంసీ బాలయోగి చొరవతో రాష్ట్ర గిడ్డంగుల శాఖ చైర్మన్‌గా పనిచేసిన అనుభవం ఉంది. తెలుగుదేశం పార్టీ తరపున రామచంద్రపురం నియోజవర్గం నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేసి ఓటమి పాలవ్వగా 2009 సార్వత్రిక ఎన్నికల్లో ముమ్మిడివరం నియోజకవర్గం నుంచి ప్రజారాజ్యం పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీచేసి ఓటమి చెందారు. బాడీబిల్డింగ్‌లో యువతను ప్రోత్సాహించిన ఆయన ఎన్నో వ్యాయామశాలలు ఏర్పాటు చేశారు. 2019 నుంచి సూర్యనారాయణరావు వైసీపీలో ఉన్నారు. సూర్యనారాయణరావు తండ్రి మాజీ డీజీపీ కుడిపూడి గోపాలకృష్ణగోఖలే కాగా మాతృమూర్తి మహాలక్ష్మి. విద్యార్థి దశనుంచి శెట్టిబలిజ సామాజిక వర్గం తరపున పలు ఉద్యమాల్లో పనిచేసిన సూర్యనారాయణరావు సతీమని డాక్టర్ విజయ పలు ప్రభుత్వ ఆసుపత్రుల్లో వైద్యురాలుగా పనిచేశారు. ప్రస్తుతం ఆమె రిటైర్డు అయ్యారు..



**సామాన్యునికి శాసన మండలి..**
సామాన్య మాదిగ సామాజిక వర్గంలో జన్మించిన బొమ్మి ఇజ్రాయేల్‌కు అనూహ్యంగా శాసన సభ్యుల కోటాలో ఎమ్మెల్సీ పదవిని దక్కించుకున్నారు. ఇజ్రాయేల్ స్వస్థలం డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం నియోజకవర్గంలోని అల్లవరం మండలం గోడి గ్రామం కాగా గతంలో గోడి గ్రామ ఉపసర్పంచ్‌గా పని చేశారు. గ్రామ ఉపసర్పంచ్ నుంచి శాసన మండలి సభ్యునిగా ఎదిగిన ఇజ్రాయేల్ వైసీపీలో పలు పదవులు నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేసిన ఇజ్రాయేల్ మాదిగ పొలిటికల్ జేఏసీ చైర్మన్‌గా ఉన్నారు. మాదిగ దండోరా ఉద్యమ సమయం నుంచి యాక్టివ్‌గా రాజకీయాల్లో ఉన్న ఇజ్రాయేల్.. అంబేద్కర్ ఆర్గనైజేషన్లలోనూ పనిచేసిన నేపథ్యం ఉంది. స్థానికంగా మంత్రి విశ్వరూప్‌కు అనుచరునిగా ఉన్న ఇజ్రాయేల్ బాపట్ల ఎంపీ నందిగం సురేష్‌కు అత్యంత ప్రియ సన్నిహితుడు. 1995లో ఎస్కేబీఆర్ కళాశాలలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్‌కు అధ్యక్షునిగా ఇజ్రాయేల్ పనిచేశారు. అన్నివర్గాలకు న్యాయం చేయగల ఏకైన ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మాత్రమే అని ఇజ్రాయేల్ స్పష్టం చేశారు. సామాన్య కార్యకర్తనైన తనకు ఎమ్మెల్సీ ఇవ్వడం ఒక్క వైసీపీ పార్టీకు, ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డికే సాధ్యం అన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో తొలిసారిగా మాదిగ సామాజిక వర్గానికి ఎమ్మెల్సీ పదవి దక్కడంతో ఆసామాజిక వర్గాల్లో హర్షాతిరేకాలు వ్యక్తం అవుతున్నాయి.

# మాతృభాషా.... తల్లి గర్భం నుండి మొదలై కడదాక వీడనిది!

## నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం




**వి. ఆర్. పురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**
భూమి పై ఏ ప్రాత్మంలో జన్మించినా, ఎక్కడ పెరిగినా, తల్లి నిండు సూలాలుగా ఉండగా, నెలలు నిండుతున్న సమయంలో తల్లి గర్భంలో అమ్మ పలుకుల ద్వారా విని, కడదాకా వీడనిదే మాతృభాషా. భాషలు వేరైనా ప్రాంతాలు ఏవైనా పుట్టుకతో పెనవేసుకున్న భాషే, ప్రతీ వ్యక్తికి మాతృభాష అవుతుంది. ఈ భూమి పై ఏ ప్రాంతంలో పుట్టిన వారికైనా, మాతృభాష, ప్రాంతీయ భాష, ఇలా మూడు భాషలతో విడదీయలేని బంధం పెనవేసుకొనిపోతుంది. మాతృభాష గురించి స్పష్టంగా చెప్పాలంటే! కులము, లేక మతము, లేక వర్గము ఇలా ప్రతీ ఒక్కరికి భాషతో విడదీయలేని బంధం ఉంటుంది. అలా పుట్టిన బిడ్డ తల్లిదండ్రులు ఏ భాష మాట్లాడేవారైతే! అదే వారి బిడ్డకు మాతృభాష అవుతుంది.

**అమ్మ కడుపు నుండి మాతృభాషా మొదలు......**

అమ్మ నిండు గర్భవతిగా ఉన్నప్పుడు గర్భస్థ శిశువులు ఉమ్మనీటిలో ఉండగా, తల్లి మాట్లాడే భాషా శిషువులు గర్భంలో ఉండే స్వీకరిస్తారన్నది శాస్త్రవేత్తల మాట. తెలుగు రాష్ట్రాల విషయానికి వస్తే, కొన్ని కులాలకు, ఒక మతానికి మాతృభాష మారుతుంది. ఉదా:హరణకు ముస్లీంల మాతృభాష ఉర్దూ. ఎస్ టి లంబాడాలకు మాతృభాష లంభాడా, ఎస్ టి (కోయ) కు గోడి భాష వారి మాతృభాష అవుతుంది. అయితే వీరందరిది మాతృభాష వేర్వేరుగా ఉన్నప్పటికి ప్రాంతీయ భాష తెలుగు, జాతీయ భాష హింది.

**పోరాటాల ఫలితంగానే ఏర్పడిన మాతృభాషా దినోత్సవం.....**

ఎన్నో పోరాటాల ఫలితంగానే మాతృభాషా దినోత్సవం ఏర్పడింది. 1952 లో ఈ నాటి తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లాదేశ్) లోని భాషా అభిమానులు తమ మాతృభాష అయిన బెంగాలీ భాషను రక్షించుకోవటానికి ఉద్యమాలు నడిపారు. అందుకోసం జరిగిన పోరాటాల్లో ఎందరో ప్రాణాలు కోల్పోయారు. మాతృభాష కోసం ఎన్నో పోరాటాలు, ప్రాణ త్యాగాల ఫలితంగా యునెస్కో ఐక్యరాజ్య సమితి మద్దతుతో 17.11.1999 న మాతృభాషా దినోత్సవాన్ని నిర్ణయించింది. ప్రజలు తమ మాతృభాషలోని మాధుర్యాన్ని ప్రతీ ఏటా గుర్తుచేసుకోవాలని ఫిబ్రవరి 21. ఈ దినోత్సవాన్ని జరుపుకోవాలని యూనెస్కో ప్రకటించింది. ఇక అప్పటి నుండి మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తించటం, భాషా వైవిద్యాన్ని ప్రోత్సహించటం జరుగుతుంది. అదే విధంగ విద్యాభోధనలో మాతృభాషకున్న గొప్పతనాన్ని చాటిచెప్పటం జరుగుతుంది. నేడు అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సంధర్భంగా, ప్రభాతవార్త పాఠక దేవుళ్ళకు అందిస్తుంది ఈ ప్రత్యేక కధనం.

# తలసీమియ బాధితురాలు మాధురి వైద్య సేవలు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షల మంజూరు

**ఆటో డ్రైవర్ రాజేష్, చందన భాను లు కలెక్టర్ ను కృతజ్ఞతలు వ్యక్తం చేశారు**

**చిన్నారి మాధురికి ఆల్ ది బెస్ట్ చెప్పిన కలెక్టర్**

**రాజమహేంద్రవరం ఫిబ్రవరి 20, ప్రభాత వార్త బ్యూరో**
స్థానిక శాటిలైట్ సిటీ లో నివాసం ఉండే ఆటో డ్రైవర్ రాజేష్ దంపతులు జనవరి 3 వ తేదీన ముఖ్యమంత్రి ని కలిసి తమ కుమార్తె సిహెచ్. మాధురి (5) తలసిమియ వ్యాధి చికిత్స కోసం అర్జీ ఇవ్వడం జరిగిందని, ఆమేరకు పూర్తి వైద్య చికిత్స నిమిత్తం రాష్ట్ర ప్రభుత్వం రూ.15 లక్షలను నిరంతర అభ్యంతరం తెలియచేసినట్లు జిల్లా కలెక్టర్ డా కే. మాధవీలత పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ మాధవీలత ను కలెక్టరేట్ ఛాంబర్ లో మాధురి తల్లితండ్రులు సిహెచ్. రాజేష్, చందన భాను లు కలిసి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కి, రాష్ట్ర ప్రభుత్వానికి, అధికారులకు కృతజ్ఞతలు తెలియచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాధవీలత చిన్నారి మాధురికి ఆల్ ది బెస్ట్ చెప్పడం జరిగింది. వైద్య ఖర్చులు కోసం రూ.15 లక్షలు మంజూరు చేసినట్లు అందులో వైయస్ఆర్ ఆరోగ్యశ్రీ కింద రూ.10 లక్షలు, సిఎంఆర్ఎఫ్ కింద రూ.5 లక్షలు తో పాటు వైద్య చికిత్స అనంతరం మరో రెండు లక్షలు ఆర్థిక సహాయం ప్రభుత్వ పరంగా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఇప్పటికే ప్రతినెలా రూ.10 వేల ను పెన్షన్ సౌకర్యం కింద అందించడం జరుగుతొందని అన్నారు. మాధురి తల్లి తండ్రులు రాజేష్, భానుల కృతజ్ఞతలు వారి మాటల్లో, జనవరి 3 వతేదిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారిని కలిసి, తమ కుమార్తె ఆరోగ్య పరిస్థితి, అందుకు సిఎం స్పందించి నేనున్నా అని హామీ ఇవ్వడమే కాకుండా, కేవలం 40 రోజుల వ్యవధిలో మా కుమార్తె వైద్య ఖర్చులు కోసం రూ.15 లక్షలు ఇవ్వడం ఎంతో ఆనందం గా ఉందని అన్నారు. చిన్నారులు, ఆడపిల్లలు కష్టంలో ఉన్నా , ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్టు తెలిసినా ఇంత త్వరగా మానవత్వం తో స్పందించే హృదయం జగనన్న కే దక్కినదని అన్నారు. మా కుమార్తె కు మెరుగైన వైద్య సేవలు కోసమే హైదరాబాద్ లోని సిటిజెన్ హాస్పిటల్ యాజమాన్యం తో మాట్లాడి, రూ.20 లక్షలు అయ్యే చికిత్స కోసం ఆసుపత్రి వర్గాలు రూ 15 లక్షల తో చేయించెలా ఒప్పించడం జరిగిందని పేర్కొన్నారు. తాము ముఖ్యమంత్రి ని కలిసిన రోజే జిల్లా కలెక్టర్ కే. మాధవీలత మా వివరాలు తెలుసుకుని, స్వయంగా పిలిపించుకుని తక్షణ ఆర్థిక సహాయం లక్ష రూపాయల చెక్కును అందచేశారని అన్నారు. నిజంగా ఇది కలా? నిజమా? అనే అనుభూతిలో ఉన్నామని, మావంటి నిరుపేదల తల్లిదండ్రుల బిడ్డలకు వొచ్చే వ్యాధుల చికిత్స చేయించుకోలేని వారికి అండగా జగనన్న ఉండడం పట్ల మాధురి తల్లిదండ్రుల ఆనందం వెలకట్టలేనిది. ఆడపిల్ల అంటే చాలు మరో అడుగు ముందుకు వేసి నేడు మాపిల్ల ప్రాణాలను కాపాడిన ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారికి ఎప్పటికీ రుణపడి ఉంటామని కృతజ్ఞతలు తెలిపారు.



# ఆయన మాట ఎందుకు.. 'చెల్లు'బాటు కావడం లేదు..



**రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పినిపే విశ్వరూప్ పట్టు అదిష్టానం ముందు సడలుతోందా.. ఇప్పుడు ఇదే సర్వత్రా చర్చ సాగుతోంది.. స్థానిక సంస్థల ఎన్నికల అభ్యర్థుల ఎంపికలో మంత్రి ప్రమేయం కనిపించకపోవడంతో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాప్తంగా చర్చ జరుగుతోంది. శెట్టిబలిజలకు స్థానిక సంస్థల ఎన్నికల నుంచి సీటు కేటాయించాలన్న ప్రతిపాదన రాగానే మంత్రి అణుంగ అనుచరుడు చెల్లుబోయిన శ్రీనివాసరావు పేరు తెరమీదకు వచ్చింది. అతనికి మద్దతుగా శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు కూడా మద్దతు లేఖలు అందించారు. అనూహ్యంగా ఉభయ రాష్ట్రాల శెట్టిబలిజ నాయకుడు కుడిపూడి సూర్యనారాయణరావు పేరు తెరమీదకు రావడంతో ఒక్కసారిగా చెల్లుబోయిన వెనక్కు నెట్టబడ్డారు. ఈ విషయంలో మంత్రి తన అనుచరుని నిలబెట్టుకునే ప్రయత్నంలో వెనకడుకు వేశారని చెప్పవచ్చు.**

## మంత్రి పట్టు సడలిందా..?

## కోనసీమలో సర్వత్రా చర్చ..

**కోనసీమ బ్యూరో, పిబ్రవరి 20, ప్రభాతవార్త:**
శాసన సభ్యుల కోటాలో మాదిగలకు సీటు కేటాయించాలన్న అదిష్టానం ఊహలకు పలువురు దండోరా నాయకుల్లో రెక్కలు తొడిగాయి. కోనసీమకు చెందిన దండోరా నాయకుడు బొమ్మి ఇజ్రాయేల్ విషయంలో కూడా మంత్రి ప్రభావం కనిపించలేదని చెప్పుకుంటున్నారు. బాపట్ల ఎంపీ నందిగం సురేష్ ప్రోద్బలంతోనే ఇజ్రాయేల్‌కు సీటు దక్కినట్లుగా ప్రచారం సాగుతోంది. ఇదిలా ఉండగా గతంలో కూడా మంత్రి మాట అధిష్టానం ఏనాడూ వినిన సందర్భాలు కనిపించలేదు. అమలాపురం మున్సిపాలిటీ చైర్ పర్సన్‌గా వాసంశెట్టి సుభాష్ తల్లికి పదవి కట్టబెట్టే విషయంలో అధిష్టానంకు ఎంత నచ్చజెప్పినా ఆనాడు జరిగిన చిన్న సంఘటన వాసంశెట్టికి ఆ పదవిని దూరం చేసింది. కార్పోరేషన్ చైర్మన్ల నియామకం విషయంలో కూడా మంత్రి ప్రభావం ఆనాడు కనిపించలేదు. దివంగత మాజీ మంత్రి కుడిపూడి ప్రభాకరరావు కుమారుడు కుడిపూడి బాబుకు కార్పోరేషన్ చైర్మన్ మంత్రి గీత దాటే వచ్చింది. అదేవిధంగా మాజీ శాసన సభ్యులు కుడిపూడి చిట్టబ్బాయి కోడలు

తరువాయి 6లో..

## నేటి నుండి ప్రారంభం కానున్న వెంకటేశ్వరస్వామి కల్యాణోత్సవాలు

**యానాం ఫిబ్రవరి 20,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాంలో కొలువైన రెండువందల ఏళ్ల చరిత్రకలిగిన రెడ్డిరాజుల కాలంనాటి శ్రీభూసమేత శ్రీవేంకటేశ్వరస్వామి (మీసాల వెంకన్న) వారి కల్యాణ మహోత్సవాలను మంగళవారం నుంచి వైభవంగా నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జరిగే కల్యాణోత్సవాలకు ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్అశోక్, స్నేహ దంపతులు హాజరుకానున్నారు. ప్రతిరోజు కల్యాణ ఉత్సవ కమిటీ ఆద్వర్యంలో వివిధ వాహనసేవా కార్యక్రమాలను జరుగునున్నవి. ఈనెల 21 మంగళవారం ఉదయం 8.18 నిమిషాలకు పెండ్లికుమారుడు చేయడం, 9.00 గటలకు పందిరి రాట ముహుర్తంతో ఉత్సవాలు ప్రారంభమవుతాయి. సాయంత్రం సర్వవాహనం, 22న శేషవాహనం, 23న పుష్పకవాహనం, 26న సూర్యవాహనం, 27న గజవాహనం, 28న పంచముఖ ఆంజనేయస్వామి వాహనం, మార్చి 3న గరుడవాహనం, 4న హనుమంతవాహనం. 5న పొన్నవాహనం నిర్వహించనున్నారని 6న రథయాత్ర జరుగుతుందని 18న చంద్రవాహనం జరుగుతుందని తెలిపారు. కల్యాణోత్సవాలను పురస్కరించుకుని విస్తృత ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. దేవస్థానం కమిటీ రద్దు కావడంతో ఆర్ఎఒ మునిస్వామి తదితర ఉన్నతాధికారులతో ఏర్పడిన కల్యాణ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో కల్యాణోత్సవాలను నిర్వస్తున్నారు.



## మల్లంపేటను దత్తత తీసుకొని అభివృద్ధి చేయండి

**రౌతులపూడి, ఫిబ్రవరి 20( ప్రభాతవార్త ):** మల్లంపేట గ్రామాన్ని క్వారీలు, క్రషర్స్ యజమానులు దత్తత తీసుకొని అభివృద్ధి చేయాలని మాజీ ఎంపిటిసి శ్రీరామ్ రెడ్డి బుల్లబ్బాయి, శ్రీరమ్ రెడ్డి శ్రీను, పోలిపర్తి తాతాజీ తదితరులు కోరారు. సోమవారం మల్లంపేటలో కమ్యూనిటీ హాల్ వద్ద క్వారీలు, క్రషర్స్ యజమానులతో గ్రామస్తులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో క్వారీలు, క్రషర్స్ లారీల వల్ల ఏర్పడుతున్న పది సమస్యలను లిఖితపూర్వకంగా అందజేసి యజమానులతో చర్చించారు. గతంలో ఎస్ ఎస్ ఎన్ ఆర్ ప్రాజెక్టుకు జిల్లా కాలుష్య నియంత్రణ మండలి అనుమతులకు అప్పటి జాయింట్ కలెక్టర్ సుమిత్ కుమార్ అధ్యక్షతన గ్రామ సభ నిర్వహించారు. గ్రామ సభలో పేర్కొన్న అంశాలు ఏవి అమలు కావటం లేదని వార్డు సభ్యుడు తాతాజీ పేర్కొన్నారు. ఆ గ్రామసభ అంశాలనే ప్రతి ఒక్కరూ అమలు చేసి మా గ్రామ అభివృద్ధికి సహకరించాలని, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు కోరారు. గ్రామస్తుల సమస్యలు పరిష్కృతమైనవే కాబట్టి అసోసియేషన్ లో చర్చించి దపదపాలుగా పరిష్కరిస్తామని యజమానుల నుండి జడ్పిటిసి గొల్లుచిన దివాణం, సంఘ ప్రెసిడెంట్ కృష్ణ గ్రామస్తులకు హామీ ఇచ్చారు.

## వాలంటీర్ అదృశ్యం

**ముమ్మిడివరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ముమ్మిడివరం మండలం అన్నం పల్లి పంచాయతీ పరిధిలోని లక్ష్మీదేవి లంక ఒకటో వార్డు వాలంటరీగా పనిచేస్తున్న మట్టపర్తి సావిత్రి ఈనెల 16వ తేదీ నుండి అదృశ్యమైనట్లు ఆమె భర్త శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు వాలంటీర్ గా పనిచేస్తున్న సావిత్రి ఈనెల 16వ తేదీన సచివాలయానికి వెళ్లి ఇంటికి తిరిగి రాలేదని బంధువులు ఇళ్ళవద్ద వెతికినా ఆచూకి తెలియకపోవడంతో భర్త శ్రీనివాసరావు పోలీసులకు ఫిర్యాదు చేశాడు ఈ మేరకు ముమ్మిడివరం ఎస్ఐ కే సురేష్ బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## హృద్రోగ చిన్నారిపై స్పందించిన కలెక్టర్ శుక్లా

### తిరుపతి పద్మాలయ అస్పటల్ కి తరలింపు



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త.** గుండె సమస్య తో బాధపడుతున్న 12 నెలల చిన్నారి దివ్య హర్షిత ఆరోగ్యం పై స్పందించిన కలెక్టర్ శుక్లా తక్షణ వైద్య చికిత్స కోసం తిరుపతి పద్మాలయ అస్పటల్ కు తరలించారు. వివరలోకి వెళ్ళితే డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అయినవిల్లి మండలం తొత్తరమూడి గ్రామానికి చెందిన నేదునూరి ధనరాజు, దుర్గవాణి దంపతులకు చెందిన 12నెలల దివ్య హర్షిత కు తరచుగా జ్వరం వస్తుండటంతో అమలాపురం లో ఉన్న ఒక ప్రవేట్ హాస్పిటల్ లో చూపిస్తున్నారు. వైద్యులు పరీక్షించి గుండె వైద్యులకు చూపించాలని తల్లి తండ్రులకు తెలిపారు. దీనితో పాపను గుండె వైద్యునికి చూపించిగా పాప గుండెకు రంధ్రం ఉన్నదని వెంటనే గుండె శస్త్ర చికిత్స చేయాలని సూచించారు. దీనితో సోమవారం కలెక్టరేట్ లో నిర్వహిస్తున్న స్పందన లో కలెక్టర్ శుక్లా కు పాప ఆరోగ్య సమస్య ను తల్లి తండ్రులు వివరించగా స్పందించిన కలెక్టర్ వెంటనే చిన్నారిని తిరుపతిలో ఉన్న పద్మాలయ హాస్పటల్ కు తరలించారు.

## ఘనంగా శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి10వ వార్షికోత్సవం

**మామిడికుదురు.ఫిబ్రవరి20 ప్రభాతవార్త.**



మండలం లోని పాసర్లపూడిలంక సెంటర్లో ఉన్న శ్రీ అభయ ఆంజనేయ స్వామి వారి10వ. వార్షికోత్సవం సందర్భంగా సోమవారం స్వామి వారి ఏకాహ కలశ స్థాపన కార్యక్రమం జరిగింది. అనంతరం స్వామి వారికి అభిషేకాలు నిర్వహించారు. కాశీభట్ల వెంకట రమణ మూర్తి,శుబ్రహ్మణ్య శర్మ ల ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు, అభిషేకాలు ఘనంగా జరిగాయి. అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజల్లో పాల్గొని తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈనెల21వ.తేదీ మంగళవారం ఆలయం వద్ద అన్న సమారాధన జరుగనున్నదని నిర్వాహకులు తెలిపారు.

## ఆయన మాట ఎందుకు 'చెల్లు'బాటు కావడంలేదు.!

**(మొదటి పేజీ నుంచి)** సత్యశైలజకు రాష్ట్ర హస్తకళల కార్పోరేషన్ చైర్మన్ రావడంలో కూడా మంత్రి ప్రమేయం కనిపించలేదు. కుడిపూడి చిట్టబ్బాయి కుటుంబ సభ్యులు స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి ఆ పదవిని తెచ్చుకున్నారని ఆనాడే వినిపించాయి. ఇదిలా ఉండగా అమలాపురం ఎంపీపీ విషయంలో కూడా ఇదే తంతు సాగింది. కుడిపూడి బాబు సతీమణికు ఎంపీపీ పదవి ఇచ్చే విషయంలో కూడా హైడ్రామా సాగింది. బండార్లంక ఎంపీటీసీకు ఎంపీపీ పదవి కట్టబెట్టేందుకు మంత్రి ఆనాడు పావులు కదిపారు. అందులో వాసంశెట్టి సుభాష్, చెల్లుబోయిన శ్రీనివాస్‌లు కీలకంగా వ్యవహరించారు. అయినప్పటికీ అధిష్టానం ఆశీస్సులతో బాబు సతీమణి ఆపీఠాన్ని అధిరోహించారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు జక్కంపూడి కిరణ్ విషయం కూడా ఉదాహరణగా చెప్పుకోవచ్చు. మంత్రి ప్రమేయం లేకుండానే ఆ పదవిని ఆయన అధిష్టానం నుంచి తెచ్చుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు. రాష్ట్ర అగ్రి కల్చర్ మిషన్ సభ్యుడు జున్నూరి రామారావు విషయంలోనూ, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు మెంబర్ జూన్నూరి వెంకటేశ్వరరావు విషయంలో మంత్రి ప్రమేయం ఏకోశాన కనిపించలేదని తెలుస్తోంది. హితకారిణి సమాజ సంస్థ చైర్మన్ పదవిని దక్కించుకున్న కాశీ మునికుమారి విషయంలోనూ మంత్రి చొరవ లేకుండానే జరిగిపోయిందని సమాచారం. ఈ విధంగా చూస్తే కోనసీమలోని పదవుల పందేరం విషయంలో మంత్రి ప్రభావం కనిపించలేదు. ఏదిఏమైనప్పటికీ పదవుల పందేరం విషయంలో మంత్రి ప్రమేయం అధిష్టానం పరిగణనలోకి తీసుకోవడం ప్రశ్నార్ధకంగా నిలుస్తోందని మాత్రం జిల్లా వ్యాప్తంగా చర్చ జోరుగా సాగుతోంది.

## అనపర్తిలో చంద్రబాబుని అడ్డుకోవడం పిరికిబంధ చర్య : మాజీమంత్రి గొల్లపల్లి



**మల్కిపురం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త :** అనపర్తి లో జాతీయ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు గారి రోడ్ షో కార్యక్రమాన్ని అడ్డుకోవడం పిరికిబంధ చర్య అని మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు అన్నారు. శంకరగుప్తం మూడు రోడ్ల కూడలి లో ఉన్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించి నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా మాజీమంత్రి గొల్లపల్లి మాట్లాడుతూ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పర్యటనలో భాగంగా మూడవ రోజు అనపర్తి విచ్చేసిన చంద్రబాబు నాయుడు ని అడ్డుకోవడం రాజ్యాంగ విరుద్ధమని, సమావేశం నిర్వహించుకోవటానికి పర్మిషన్ ఉన్నప్పటికీ, సజావుగా సాగుతున్న పర్యటనను పాడు చెయ్యాలనే దురుద్దేశ్యంతో కావాలని పోలీస్ లను అడ్డుపెట్టుకుని ప్రభుత్వం దుర్మార్గం చేసిందన్నారు. ప్రజలలో చంద్రబాబు నాయుడు కి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక కావాలని ప్రభుత్వమే ఇటువంటి చౌకబారు పనులు చేస్తుందని అన్నారు. కొంతమంది పోలీసులు వైస్సార్సీపీ కార్యకర్తలుగా మరిపోయారని, అధికారం అనేది ప్రజాస్వామ్యం లో శాస్వితం కాదని, రాజ్యాంగ విలువలను కాలరాస్తున్న వైస్సార్సీపీ ప్రభుత్వం గాని, కొంతమంది పోలీస్ వారు కానీ భవిష్యత్తు లో తగిన మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రాపాక అనంద్ కుమార్, ఎంపీటీసీ ఆచంట మణిక్యం, మాజీ సర్పంచ్ ఉల్లూరి బాల సుందర గోపాలరావు, అడబాల యుగంధర్, ముప్పర్తి నాని, సాగిరెడ్డి బాబులు, పిండి సత్యనారాయణ, దొడ్డా సుబ్బారావు, సిరిగినీడి చిన్న, రాపాక మల్లికార్జున, రేకపల్లి సీతారాముడు, మైనం వెంకటస్వామి, తాడి మోహన్ బాబు, మంద బాబురావు, గాడి సీతారామరాజు, చెవ్వాకుల అబ్బులు, అడబాల జగన్నాదరావు, అడబాల శ్రీనివాసరావు, చెవ్వాకుల మరిణి, నల్లి విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అగ్నిప్రమాద బాధితులకు ఎంపీ ఆర్దీక సాయం

**అల్లవరం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:** అగ్నిప్రమాదంలో నిరాశ్రయుల్కెన అల్లవరం మండలం సామంతకుర్రు గ్రామం పుంతపేటకు చెందిన నక్కా ధనలక్ష్మి, నక్కా వీరబాబు కుటుంబాలకు అమలాపురం పార్లమెంటు సభ్యురాలు చింతా అనురాధ ఆర్దీక సాయం, నిత్యావసర సరుకులు అందజేశారు. సోమవారం చింతా కృష్ణమూర్తి ఫౌండేషన్ తరపున ఫౌండేషన్ వైస్ ఛైర్మన్‌గా వ్యవహరిస్తున్న అనురాధ ఈ సాయాన్ని అందజేసినట్లు తెలిపారు. బాధిత కుటుంబాలకు ఆర్దీక సాయంతోపాటు నిత్యావసరాలు, వస్త్రాలు అందించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సుందరనీడి సాయిబాబు, ఎంపీటీసీ సభ్యుడు కర్రి సత్యశ్రీను, వైసీపీ మండల ఉపాధ్యక్షుడు చెదల్ల వాసుదేవుడు, గ్రామస్తులు, టీమ్ అనురాధ, ఫౌండేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ సమన్వయంతో చేపట్టిన పనులు, రికార్డులు పరిశీలన



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త) :** జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం సమన్వయంతో చేపట్టిన పనులను, రికార్డు లను మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్మెంట్ విశ్రాంత ఆడిటర్ డీకే పన్వర్ ఆధ్వర్యంలో రిస్క్ బేస్ డ్ ఇంటర్నల్ ఆడిట్ బృందం సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో పరిశీలించింది. పలు గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. 2018-19, 2019-20, 2020-21 సంవత్సరాలకు సంబంధించి రికార్డులను, పనులను పరిశీలించారు. కొత్తపల్లిలో ఉల్లి విష్ణు ప్రియ కు చెందిన సేద్యపు నీటి కుంట, కుతుకుడమిల్లిలో ఎంపియుపి పాఠశాల ప్రహరీ నిర్మాణాన్ని పరిశీలించారు. ఈ తనిఖీల్లో డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, ఏపీఓ రాజబాబు తదితరులు ఉన్నారు.



## అలరించిన నాటక ప్రదర్శనలు

**కిర్లంపూడి ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** మహాశివరాత్రి పర్వదినమును పురస్కరించుకుని కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం గోనేడ, పాలెం గ్రామాలలో వేంచేసి ఉన్న శ్రీ సంకల్ప సిద్దేశ్వరి దేవి, సిద్దేశ్వర స్వామి వారి 63వ కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ కమిటీ వారు ఉత్సవాలను ఘనంగా విద్యుత్ అలంకరణలతో నిత్య పూజా కార్యక్రమాలముతో నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు రోజుకి ఒకటి చొప్పున నాలుగు రోజులకు నాలుగు సాంఘిక నాటకములను ఏర్పాటు చేయడం జరిగింది. చుట్టుపక్కల గ్రామాల కళాకారులను ప్రోత్సహిస్తూ, నాటక రంగం అంతరించకూడదు అనే సదుద్దేశంతో ఈ



ప్రదర్శనలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆలయ కమిటీ సభ్యులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా చింత చచ్చిన, అందమైన జీవితం, అబలా నీకు దిక్కెవరు, ఓ తండ్రి నీకు నమస్కారం అనే ఈ నాలుగు నాటకములను ఏర్పాటు చేశారు. ప్రదర్శించిన ప్రతి నాటకము గ్రామస్తులను ఆకట్టుకుని అత్యంత వినోదాన్ని పంచాయి.. ఈ ఆదివారం రాత్రి శ్రీ సిద్ధిలక్ష్మి గణపతి నాట్యమండలి (వొమ్మంగి)వారి ప్రదర్శింపబడిన "అబలా నీకు దిక్కెవరు" అను సాంఘిక నాటకం అద్భుతం ఆకట్టుకుంది. మంచి మెసేజ్ తో కూడిన ఈ నాటకంలో పాత్రధారులు అందరూ పాత్రలకు జీవం పోసి గ్రామస్తులను అలరించారు. ఆలయ ధర్మకర్త బ్రహ్మశ్రీ శ్రీ రామ ప్రసాదరావు ఆలయ కమిటీ సభ్యులు అచ్చిబాబు, కోటి, పురుషోత్తము తదితరులు నాటక కళాకారులను అభినందించి కార్యక్రమములను సజావుగా జరిపించడం జరిగింది. ఈ నాటకాలకు కాంట్రాక్టర్ గా మొల్లి వీరబాబు వ్యవహరించారు.

## సాగునీరు అందించాలంటూ కలెక్టర్‌కు వినతి

**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త.** కాల్వ లో పూడిక తీయక పోవడంతో మూడు గ్రామాలకు చెందిన సుమారు 800 ఎకరాల లో పండించిన పంట ఎండుపోతుందంటూ కలెక్టర్ కు విన్న వించుకున్న అంబాజీపేట మండల రైతులు. డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా అంబాజీపేట మండలం కి చెందిన మాచవరం, ఇసుకపూడి, చిరుతపూడి గ్రామాలకు చెందిన రైతులు సోమవారం స్పందన లో కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా రైతులు మాట్లాడుతూ అవిడి లాకు ల నుండి సాగు నీరు ఇసుకపూడి, మాచవరం పంట కాల్వకు నీరు వస్తుందని, కల్వలో పూడిక తీయక పోవడంతో సాగు నీరు చేలకు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై స్పందించిన కలెక్టర్ వారానికి ఒక్కసారి 48గంటలు నీరు విడుదల చేయాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారాని పూడిక పనులు చేయకుండా నీరు విడుదల చేస్తే ఉపకారం లేదని రైతులు వాపోయారు. పూడికతీత పనులకు కలెక్టర్ 2లక్షల 30వేల రూపాయలు మంజూరు చేశారని టెండరు ప్రక్రియ పూర్తి కాకపోవడంతో



నేటికీ పనులు జరగ లేదన్నారు. వెంటనే అధికారులు కాల్వ పూడిక పనులు పూర్తిచేసి తమ పంటకు నీరు అందించాలని కలెక్టర్ కు రైతులు విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమం లో రైతులు మట్టపర్తి సత్యనారాయణ, సూర్యప్రకాష్, కుడుపూడి సూర్యప్రకాష్, కొత్తలంక వెంకట్, ఎల్లమెల్లి భూషణం తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా త్రిశూలస్నానం



**కొత్తపేట ఫిబ్రవరి20 ప్రభాతవార్త:** స్థానిక శ్రీ ఉమా కొప్పులింగేశ్వర స్వామి వారి కళ్యాణ ఉత్సావాలలో భాగంగా సోమవారం త్రిశూలస్నానం కన్నులపండుగగా నిర్వహించారు,ఈ కార్యక్రమం ఉదయం 10 గంటలకు ప్రారంభం అయ్యింది ముందుగా ఉమా దేవి కొప్పులింగేశ్వర స్వామి త్రిశూలేశ్వరుల ఉత్సవవిగ్రహాలను నంది వాహనంపై భాజ భజంత్రీల నడుమ గ్రామోత్సవంగా స్థానిక పలివేల వంతెన దగ్గరగల స్నానాలు రేవు వద్దకు తీసుకువచ్చారు,ముందుగా ఆగమ విధానములో గణపతి పూజ పుణ్యాహవాచనం కార్యక్రమములు పండితులు నిర్వహించి త్రిశూలేశ్వరుడి విగ్రహానికి అవబృత స్నానం నిర్వహించారు, పండితులు త్రిశూలేశ్వరుడి విగ్రహాన్ని భక్తుల శిరస్సుపై పెట్టి స్నానం చేయించారు,భక్తులు ఎంతో భక్తితో స్నానం ఆచరించి తీర్ధ ప్రసాదములు స్వీకరించారు, అనంతరం తిరిగి స్వామివారు భాజాభజంత్రీల నడుమ దేవాలయమునకు చేరుకున్నారు,

**మందపల్లి లో త్రిశూలస్నానం**

మందపల్లి గ్రామంలో శ్రీ పార్వతి మందేశ్వర శనీశ్వర మరియు బ్రహ్మేశ్వర,నాగేశ్వర స్వామీ వార్ల కళ్యాణఉత్సవాలలో భాగంగా త్రిశూలస్నానం అంగరంగ వైభవంగా నిర్వహించారు స్థానికి ఏనుగులమహల్ సుబ్రమణ్యస్వామి గుడి వద్ద ఉన్న రేవులో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్నానమాచరించి తరించారు.



## ఎమ్మెల్సీగా ఇజ్రాయిల్ నియామకం పట్ల హర్షం...



**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 20, (ప్రభాత వార్త):** ఎమ్మెల్సీగా మాదిగల పొలిటికల్ జేఏసీ చైర్మన్ బొమ్మి ఇజ్రాయిల్ నియామకం పట్ల డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకులు మడికి శ్రీరాములు హర్షం వ్యక్తం చేశారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాట ప్రకారం మాదిగలకు ఎమ్మెల్సీ పదవి కట్టబెట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి డాక్టర్ బాబు జగజ్జీవన్ రామ్ ఉద్యోగుల సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మాదిగ జాతి కోసం ఇజ్రాయిల్ ఎంతో కృషి చేస్తున్నారని, అలాగే వైకాపాలో చేరినప్పటి నుండి ఎంతో క్రమశిక్షణతో పార్టీ విజయానికి కూడా శ్రమించారని శ్రీరాములు చెప్పారు.



## జనసేన క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలి

**పి గన్నవరం ఫిబ్రవరి 20(ప్రభాతవార్త)** జనసేన క్రియాశీలక సభ్యత్వాల నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని జనసేన పార్టీ శ్రేణులకు వాసంశెట్టి కుమార్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా పి గన్నవరం మండలం కుందాలపల్లి లో జరిగిన జనసేన క్రియాశీలక సభ్యత్వ అవగాహన కార్యక్రమంలో జనసేన గ్రామ శాఖ అధ్యక్షులు పప్పుల వెంకటరాజు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వాసంశెట్టి కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ గతంలో క్రియాశీలక సభ్యత్వంలో రాష్ట్రంలోనే 175 నియోజకవర్గాల్లో పి పి.గన్నవరం నియోజకవర్గం మొదటి స్థానంలో ఉండడం క్రియాశీలకు సభ్యత్వ వాలంటరీ వాళ్ళ వల్లే సాధ్యమైందని ఈసారి అంతకు ఎక్కువగా సభ్యత నమోదు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో జనసేన మండల శాఖ అధ్యక్షులు సాధనాల శ్రీ వెంకట సత్యనారాయణ (జెడి )కుందాలపల్లి ఎంపీటీసీ సభ్యులు పప్పుల సాయిబాబు కో ఆప్షన్ ఎంపిటిసి సభ్యులు షేక్ దొరబాబు.జనసేన మండల ఉపాధ్యక్షులు పప్పుల సత్తిబాబు,జనసేన నాయకులు తోట శ్రీనివాసరావు.తాటికాయల శ్రీనివాస్ రావు. యర్రంశెట్టి వెంకటరమణ,సాధనాల కాళీకృష్ణ,కర్రిదుర్గారావు, కుందాలపల్లి జనసేన నాయకులు జనసైనికులు పాల్గొన్నారు



## పెట్రోల్ బంకుల్లో పారదర్శక సేవల కోసం తనిఖీలు : తహశీల్దార్

**మామిడికుదురు.ఫిబ్రవరి20 ప్రభాతవార్త.** మండల పరిధిలోని పెట్రోల్ బంకు ల్లో పారదర్శక సేవలు మరింత మెరుగు పరిచే దిశగా రెవెన్యూ, మండల పౌర సరఫరా శాఖల సంయుక్త ఆధ్వర్యంలో తనిఖీలు చేస్తున్నట్లు మండల తహశీల్దార్ సిహెచ్.నాగలక్ష్మమ్మ పేర్కొన్నారు. మామిడికుదురు మండల పరిధిలోని మొత్తం ఆరు పెట్రోలు బంకులకు గాను పాసర్లపూడి గ్రామంలో ని రెండు బంకుల్లో గతవారం తనిఖీ లు చేశామన్నారు. సోమవారం నగరం గ్రామంలో ఉన్న రెండు పెట్రోలు బంకుల్లో తనిఖీలు చేశారు. బంకుల్లో నిల్వలు,కొలత, నాణ్యత తదితర అంశాలతో పాటు పెట్రోలు బంకుల్లో అగ్నిమాపక సామాగ్రి, తాగునీరు, మరుగుదొడ్ల నిర్వహణ,ధరల పట్టిక తదితర అంశాలపై తనిఖీలు చేశారు.తహశీల్దార్ వెంట ఎం.ఎస్.ఓ.డి.శ్రీనివాస్ స్థానిక వీఆర్వో లు తనిఖీల్లో పాల్గొన్నారు.

## జయలక్ష్మి బ్యాంక్ తనిఖీ



**ముమ్మిడివరం ఫిబ్రవరి 20 ప్రభాతవార్త** ముమ్మిడి వరంలోని జయలక్ష్మి ఎం ఏ ఎం కోపరేటివ్ సొసైటీ బ్రాంచ్ కార్యాలయాన్ని సీబీసీఐడీ అధికారులు బృందం సోమవారం తెరిచారు బ్యాంక్ కౌంటర్లో ఉన్న 3700 నగదును సీజ్ చేసి కోర్టుకు అప్పగించారు బ్యాంకు రుణాల రికవరీ నిమిత్తం అమలాపురం శాఖలో విలీనం చేయటంతో వాటి తాళాలు బ్యాంక్ మేనేజర్ పి సోమరాజు కు అప్పగించారు ఈ బ్రాంచ్ లో సుమారు 7 కోట్ల వరకు డిపాజిట్ లో ఉండటంతో డిపాజిట్ దారులు అంతా గతంలో పెద్ద ఎత్తున ఆందోళన చేశారు ఎంతమంది ఖాతాదారులు ఉన్నారు ఎంత డిపాజిట్ చేశారు అనే వివరాలు బాధితుల నుండి దరఖాస్తులు రూపంలో అధికారులు తీసుకుని వాటిని నమోదు చేసుకున్నారు

## 14నెలలుగా జీతాలు లేక అల్లాడిపోతున్నాం

### కలెక్టర్ కు విన్నవించుకున్న టి. కొత్తపల్లి పంచాయితీ క్లాప్ మిత్ర సిబ్బంది.



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త.** చాలి చాలని జీతంతో కుటుంబ పోషణ జరుపుకుంటున్న మాకు గత 14నెలలుగా జీతాలు ఇవ్వక పోవడంతో దుర్భర జీవితం గడుపుతున్నామని ఆవేదన వ్యక్తం చేసిన క్లాప్ మిత్ర సిబ్బంది. ముమ్మిడివరం నియోజకవర్గం ఐ. పోలవరం మండలం టి. కొత్తపల్లి గ్రామ పంచాయితీ లో పనిచేస్తున్న క్లాప్ మిత్ర సిబ్బంది కి గత 14నెలలుగా జీతాలు లేవు. దీనితో సోమవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కొనసీమ జిల్లా కలెక్టర్ కార్యాలయ స్పందన లో కలెక్టర్ హిమాన్షు శుక్లా కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నెలకు 6వేల రూపాయలు జీతం వచ్చే మాకు గత 14నెలలుగా జీతాలు లేక అల్లాడి పోతున్నామని వెంటనే మాకు జీతాలు అందేలా చూడాలని కలెక్టర్ ను వేడుకున్నారు. కలెక్టర్ శుక్లా సంబంధిత అధికారులను వారికి జీతాలు అందేలా చూడాలని ఆదేశించారు. జగడం నాగేశ్వరావు, వడ్డే సాక్షి, పండు నాగభూషణం, జగడం సత్యనారాయణ తదితరులు వినతి పత్రం అందించిన వారిలో ఉన్నారు.

## తారకరత్నకు ఘననివాళి



**గండేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):** మండల కేంద్రమైన గండేపల్లి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు ఆధ్వర్యంలో నందమూరి తారకరత్న అకాల మరణానికి చింతిస్తూ శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు యలమాటి కాశి, క్లస్టర్ ఇన్చార్జ్ బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు,ఆళ్ల సత్తిబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, పైల వెంకన్న, పెనుగాడి నాగరాజు, కంటిపూడి జిమ్మీ, కంటిపూడి సూరిబాబు, వెంపాటి సతీష్, కంటిపూడి సతీష్, యాక పరదేశి నాయుడు, వెంపాటి రాంబాబు, కొమ్ముకూరి శ్రీను, తెల్ల మేకల బూరయ్య, ముంగర విష్ణు, పల్లి రాఘవరెడ్డి, బూగత నూకరాజు, ఇనప కోళ్ల సంజీవయ్య, పల్లి సత్యనారాయణ రెడ్డి, మీసాల రాంబాబు, జంగా రామకృష్ణారెడ్డి, గుర్రం ఏసురత్నం, దారా చిట్టి శేఖర్, చాట్రాది గోపి,నాల%శీ% దేవుడు తదితర గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## అసెంబ్లీ ముట్టడికి పిలుపునిచ్చిన ఎంఎస్పీ ఎమ్మార్పీఎస్ నాయకులు....



**రాజానగరం ఫిబ్రవరి 20 (ప్రభాత వార్త)** ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాలమేరకు ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశమై మార్చి 15వ తేదీన అమరావతిలో అసెంబ్లీ ముట్టడిలో భాగంగా ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షుడు నాగరాజు మాదిగ చేపట్టనున్న పాదయాత్ర గూర్చి చర్చించారు ఈ కార్యక్రమం ఎంఎస్పి, ఎమ్మార్పీఎస్ నాయకులు కొడమంచిలి వెంకట్రావు,కొత్తపల్లి గాంధీ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు తూర్పుగోదావరి జిల్లా సమన్వయకర్త ముమ్మిడివరం చిన సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణకు జాప్యన్ని నిరసిస్తూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేస్తూ పాదయాత్ర ప్రారంభిస్తున్నామని ఈ పాదయాత్ర ఈనెల 22వ తేదీన కోరుకొండ గ్రామం నుండి మొదలుపెడతామని మందకృష్ణ మాదిగ ఈ కార్యక్రమం ప్రారంభిస్తారని ఉమ్మడి జిల్లాలో నలుమూలల నుండి ఎంఎస్పి,ఎమ్మార్పీఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా ఎంఆర్పిఎస్ కన్వీనర్ గేద్దం వినయ్, ఎంఎస్పి జిల్లా నాయకులు కత్తి సోమరాజు కండవల్లి సత్తిబాబు ఎంఆర్పిఎస్ కొత్తపల్లి శ్రీను, కొత్తపల్లి రాజు కొత్తపల్లి ఎంఆర్పిఎస్ కన్వీనర్ బంటుపల్లి బాలు, కోడి రాఘవ,నాగరాజు తదితరులు పాల్గొన్నారు

## అధిక దిగుబడులు సాధించాలంటే ఎలుకలను నిర్మూలించాల్సిందే...



**అమలాపురం రూరల్, ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):** వరి పంటలో అధిక దిగుబడులు సాధించా లంటే ఎలుకలను సామూ హికంగా నిర్మూలించాల్సిందే నంటూ వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఎంఏ శంషి స్పష్టం చేశారు. వరి పంటలను నాశనం చేస్తున్న ఎలుకలను నిర్మూలించేందుకు ప్రభుత్వం ఉచితంగా ఎలుకల మందును పంపిణీ చేస్తుందన్నారు. అమలాపురం రూరల్ మండలం పాలగుమ్మి రైతు భరోసా కేంద్రం వద్ద సోమవారం సామూహిక ఎలుకల మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏడీఏ శంషి మాట్లాడారు. ఎలుకల మందును పొట్లాలుగా కట్టి ఎలుక బొరియల వద్ద పెట్టాలన్నారు. ఇలా రైతులంతా ఒకేసారి సామూహికంగా ఎలుకల మందు పెడితే ఎలుకలను నిర్మూలించవచ్చునన్నారు. తద్వారా ఎలుకల బెడద వదిలి వరిలో అధిక దిగుబడులు సాధించవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కె ధర్మ ప్రసాద్, వ్యవసాయ శాఖ సహాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



## లంపీ స్కిన్ వ్యాధితో పుంగనూరు ఆవు మృతి..

**అంబాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..** లంపీ స్కిన్ వ్యాధి సోకిన పుంగనూరు ఆవు ఆదివారం రాత్రి మృతి చెందింది. మండలంలోని మాచవరం గ్రామంలో మామిడిశెట్టి రాంబాబుకు చెందిన పుంగనూరు ఆవుకు లంపీ స్కిన్ వ్యాధి సోకడంతో గత 20 రోజులుగా అంబాజీపేట పశువైద్యశాలలో వైద్యం చేయిస్తున్నారు. ఆ ఆవుకు వైద్య సేవలు అందించినప్పటికి ఆరోగ్య క్షీణించి మృతి చెందినట్లు రాంబాబు తెలిపారు. ఎంతో వ్యయప్రాయాసలు పడి కొనుగోలు చేసిన పుంగనూరు ఆవు చేతికి అందివచ్చే సమయంలో మృత్యువాత పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యతరగతి కుటుంబానికి చెందిన తాను ఆర్థికంగా నష్టపోయానని, ప్రభుత్వం ఆదుకోవాలని ఆయన కోరారు.

## యానాం బైపాస్‌లో ప్రమాదాల నివారణకు బారికెడ్లను ఏర్పాటు చేసిన పోలీస్ శాఖ



**యానాం ఫిబ్రవరి 20,ప్రభాత వార్త:** యానాం నియోజకవర్గం యానాం బైపాస్ రహదారిలో ఇటీవలి జరుగుతున్న ప్రమాదాల నివారణకు సోమవారం స్థానిక పరిపాలనా,పోలీసు శాఖ చర్యలు చేపట్టారు. ఈ మేరకు ఎన్ హెచ్-216 జాతీయరహదారి అధికారులతో సంప్రదించి పరిపాలన అధికారి మునిస్వామి, ఎస్పీ రఘునాయగం ఆధ్వర్యంలో ఎదుర్లంక బాలయోగి వారధి సమీపంలో భీమన్నగర్ నుంచి కనకాలపేట వెళ్లే జంక్షన్ వరకు బారికేడ్లను ఏర్పాటు చేశారు. అదేవిధంగా వాహనదారులకు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, హెల్మెట్ ధరించాలని, వాహన వేగాన్ని నియంత్రించుకోవాలని సూచనలు చేశారు. ప్రమాదాల నివారణకు పలు ట్రాఫిక్ సంకేతాలతో కూడిన స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ గూటం శివ గణేష్, ట్రాఫిక్ ఎస్ఐ పువ్వల వీరభద్రస్వామి, ఎస్సై ఎస్ నూకరాజు, ఏఎస్ఐ కే రమణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు అంబాజీపేట క్రీడాకారులు..



**అంబాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..** అంబాజీపేకు చెందిన ముగ్గురు క్రీడాకారులు రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు తైక్వాండో సీనియర్ కోచ్ పితాని తిమూర్తులు తెలిపారు. అంబాజీపేట జెడ్పీ హైస్కూల్ క్రీడాప్రాంగణంలో క్రీడాకారులను సోమవారం పలువురు అభినందించారు. ఉమ్మడి తూర్పు జిల్లా కాకినాడలో 28వ ఇంటర్ క్లబ్ తైక్వాండో చాంపియన్ షిప్ పోటీలు ఈ నెల 19వ తేదీన జరిగాయన్నారు. సబ్ జూనియర్స్ విభాగంలో కె.అన్య, ఎం.మౌనిక, బి.హెచ్. హ్రితిక్ లు ప్రథమ స్థానంలోను, జి.లహితాదేవి, జి.పూజితాదేవి, ఎం.ఎస్.ఎస్.శ్రీకర్, ఆర్.హెచ్.వి.మూర్తిలు ద్వితీయ స్థానాల్లోను, ఎం.వినూత్న, సీహెచ్.వి.ఎన్.సతీష్, కె.లాస్య ఆద్విక, పి.ఎస్.సాత్విక్, బి.సుశాంత్ లు తృతీయ స్థానంలో నిలిచారన్నారు. క్రెడిట్ విభాగంలో ఆర్.డి.శ్రీలక్ష్మి, ఎన్.జె.సి.దేవ్, ఎన్.సుదీప్, ఎం.ఎస్.శరణ్య, ఎ.బి. చైతన్యలు ద్వితీయ, తృతీయ స్థానాలు కైవసం చేసుకున్నారన్నారు. ప్రథమ స్థానంలో నిలిచిన కె.అన్య. ఎం.మౌనిక, బి.హెచ్. హ్రితిక్ లు వచ్చే నెల వైజాగ్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటారని త్రిమూర్తులు తెలిపారు.

## పాఠశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఆర్థిక సాయం...



**అమలాపురం రూరల్ , ఫిబ్రవరి 20, (ప్రభాతవార్త):** చదువులమ్మ చెట్టు నీడలో విద్యను అభ్యసించి ఉన్నత స్థానాల్లో స్థిరపడిన పదవ తరగతి పూర్వ విద్యార్థులు ఆ చదువులమ్మ చెట్టు నీడ రుణం తీర్చుకునేందుకు ముందుకు వచ్చారు.ఆ పాఠశాల అభివృద్ధికి రూ1.70 లక్షల విరాళం అందించి విద్యాభివృద్ధికి తమ వంతు ఆర్థిక సహకారం చేశారు. వారే అమలాపురం రూరల్ మండలం కామనగరువు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1988&89లో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు. చదివిన పాఠశాలకు ఏదో ఒక సాయం చేసి రుణం తీర్చుకోవాలని ఆ పూర్వ విద్యార్థులు భావించారు. విద్యార్థులు ఆట పాటలు ఆడుకునేందుకు ఆట స్థలం అవసరమని గుర్తించారు. ఆ స్థలం కొనుగోలుకు తమ వంతు ఆర్థిక సాయం అందించాలని ఆ పూర్వ విద్యార్థులు నిర్ణయించుకున్నారు. ఆ పాఠశాల పూర్వ విద్యార్థిని, ప్రస్తుత అమలాపురం జిల్లా ప్రజా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరిగిబత్తిన రాజరాజేశ్వరి ఆధ్వర్యంలో విరాళాల సేకరణకు శ్రీకారం చుట్టారు. అప్పటి పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులంతా తమ వంతు విరాళాలు అందించారు. అమెరికా దేశంలో స్థిరపడ్డ రాజులపూడి కాశీ విశ్వేశ్వరరావు తన వంతు విరాళంగా రూ 50,000 అందించారు. సేకరించిన మొత్తం రూ1.70 లక్షల విరాళాన్ని సోమవారం ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రసాద్, పిఎంసి చైర్మన్ వీరి శ్రీనివాసరావు, రాజులపూడి మురళీకృష్ణలకు అందజేశారు. చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందించిన పూర్వ విద్యార్థులను పాఠశాల యాజమాన్యం ప్రత్యేకంగా అభినందించింది.

## పిల్లల్లో పరోపకారాన్ని పెంపొందించాలి...



**మలికిపురం ఫిబ్రవరి 20 ప్రభాత వార్త :** ప్రతీ విద్యార్థి పాఠశాల స్థాయిలోనే ఇతరుల కు సహాయం చేసే గుణాన్ని అలవాటు చేసుకోవాలని వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల సెక్రెటరీ అండ్ కరెస్పాండంట్ పి.వి.వి వర ప్రసాద్ విద్యార్థులకు తెలిపారు. స్థానిక మలికిపురం మండలం విశ్వేశ్వరాయపురం గ్రామంలో గల వివేకానంద ఆంగ్ల మాధ్యమ పాఠశాల లో 6వ తరగతి విద్యార్థిని విద్యార్థులు తాము దాచుకున్న కిడ్డీ బ్యాంక్ మొత్తంలో నుండి కొంత డబ్బుతో ఈరోజు విశ్వేశ్వరాయపురం లోని మేరీ మాత అనాథ వృద్ధుల ఆశ్రమం లోని సుమారు 30మందికి మధ్యాహ్నం రుచికరమైన భోజనం ఏర్పాటు చేసి వారిలోని సేవాభావాన్ని ప్రదర్శించారు.వారే స్వయంగా ముసలి వారికి వడ్డిస్తూ మానవత్వం చాటారు. భోజనాల అనంతరం వారికి పళ్ళు అందజేశారు. గత కొంతకాలంగా తమ పాఠశాల నుండి ప్రతీ నెలా ఒక తరగతి వారు ఇలా వృద్ధులకు భోజనం ఏర్పాటు చేస్తున్నారని, వారి స్ఫూర్తితో ఈరోజు 6వ తరగతి విద్యార్థులు కూడా వారు పొదుపు చేసిన సొమ్ము లోని కొంత భాగాన్ని ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు ముందుకు వచ్చారని, విద్యార్థులు బర్త్ డే వంటి కార్యక్రమాలకు వృథా చేసే ఖర్చు లో కొంత భాగం ఇటువంటి కార్యక్రమాల నిర్వహణకు విద్యార్థులను ప్రోత్సహిస్తున్నట్లు తెలిపారు. తన కోరిక ప్రకారం ఇప్పటి వరకూ 9,8,7 విద్యార్థులు ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యారని , వారి స్ఫూర్తితో ఈరోజు 6వ తరగతి విద్యార్థులు వృద్ధులకు భోజనం ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని కరెస్పాండంట్ ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పద్మజ, ప్రసాద్ ,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## నివాసాల మధ్య చర్చి నిర్మాణాన్ని ఆపాలంటూ కలెక్టర్‌కు వినతి



**అమలాపురం కలెక్టరేట్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త.** నివాసాల మధ్య లో నిర్మిస్తున్న చర్చి నిర్మాణాన్ని వెంటనే నిలుపుదల చేయాలని కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చిన అంగర గ్రామస్తులు. కపిలేశ్వరం మండలం అంగర గ్రామంలో నివాసాల మధ్యలో పెద్ద పెద్ద స్పీకర్లతో నిత్యం మానసిక అశాంతి కి గురిచేస్తూ ఇప్పుడు పక్క భవనం నిర్మిణం చేపడుతుండటంతో మరింత ఇబ్బందుపడతామని ఆవేదన వ్యక్తం చేసిన గ్రామస్తులు. తాము దేవుళ్ళకు వ్యతిరేకం కాదని కానీ సౌండ్ పొల్యూషన్ తో తమ ఆరోగ్యాలు పాడవుతున్నాయని దయచేసి నివాసాల మధ్యలో చర్చి నిర్మాణాన్ని ఆపేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కలెక్టర్ శుక్లా కు విన్నవించుకున్నారు.

## శివాలయానికి 30 వేల విలువైన ఊయల అందజేత



**కడియం, ఫిబ్రవరి 20( ప్రభాతవార్త):** మహిమాన్విత ఆలయంగా ప్రసిద్ధిగాంచిన కడియం శ్రీ భ్రమరాంబ సమేత మల్లేశ్వర స్వామి ఆలయానికి బిజెపి నేత ఆకుల శ్రీధర్ స్వామివారికి ఊయల సమర్పించారు. సుమారు 30 వేల రూపాయలు విలువచేసే ఈ ఉయ్యాలను ధర్మ కర్తల మండల చైర్మన్ రావిపాటి సత్యనారాయణమూర్తి, ప్రధాన అర్చకులు అప్పలి శ్రీమన్నారాయణ, గుమస్తా వెంకటేశ్వరరావులకు అందించారు. కాగా శివరాత్రి ముగింపు ఉత్సవాల్లో భాగంగా అర్చక స్వాములు శ్రీ మూర్తి బా లకృష్ణ శర్మ బృందం ఆధ్వర్యంలో స్వామివారికి రుద్ర హోమ పూర్ణహుతి, వసంతోత్సవం, నాగవల్లి త్రిశూల స్నానం. గ్రామోత్సవం, మహా జ్యోతిర్లింగార్చన, శ్రీ పుష్పోత్సవము, సామ్రాజ్య పట్టాభిషేకము, పవళింపు సేవ, నీరజ మంత్రపుష్పములు, చతుర్వేద ఆశీర్వచనము తదితర పూజల నిర్వహణతో ఐదు రోజులకు జరుగుతున్న పూజలు నేటితో ముగిసాయి. ఈ పూజా కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గిరిజాల బాబు, జనసేన పార్టీ జిల్లా నాయకులు గెడ్డం శివరత్నగణపతి, గ్రామ పెద్దలు వేదాంతం చక్రపాణి చిక్కాల ఈశ్వరరావు, అధికారి నరసింహారావు, వట్టీకుటీ మధు, గారపాటి తాతబ్బాయి, బోణం గంగాధర రామారావు, తాడాల వెంకటేష్, పాల్గొన్నారు. ఆలయ కమిటీ సభ్యులు పూడి వీరబ్రహ్మ, మహిళలు భక్తులు పాల్గొన్నారు









## డిగ్రీ విద్యార్థులకు టీబీ పై అవగాహన

**గోకవరం ఫిబ్రవరి 20 ప్రభత వార్త** గోకవరం మండలం గోకవరం కె.వి.ఎస్ డిగ్రీ కళాశాల నందు ఈరోజు టి.బి పక్షోత్సవాలలో భాగంగా కళాశాల విద్యార్థినీ విద్యార్థులందరికీ టీ.బి గురించి ఆరోగ్య విద్య జరపడమైనది. ఈరోజు జరిగిన ఈ కార్యక్రమం నకు కళాశాల ప్రిన్సిపాల్ పి.వి.ప్రసాద్ అధ్యక్షత వహించి అందరినీ ఉద్దేశించి ప్రస్తుత రోజులలో ప్రజలలో వ్యాప్తి చెందుతున్న కొన్ని రోగాలు ఏ విధంగా గుర్తించాలో , ముఖ్యంగా న్యూమోనియా ఛాతి సంబంధమైన వ్యాధులు టీ.బి లోకి దించకుండా ఏ విధంగా గుర్తించాలి అనే అంశాలు గూర్చి విద్యార్థుల్లో అవగాహన పెంపొందించుకొనుట కొరకు వైద్య ఆరోగ్య శాఖ వారు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టడం విద్యార్థుల్లో అవగాహన పెంచుతుందని తెలిపారు.ఈ రోజు కార్యక్రమంలో ఎమ్.పి.హెచ్.ఈ. ఓ రాయుడు ,టి.బి సూపర్ వైజర్ శ్రీనివాస్ పాల్గొని టి.బి.లక్షణాలు, పరీక్షలు,ప్రభుత్వ ఆసుపత్రి నుండి అందించే సేవలు చికిత్సా వివరాలు వంటి అంశాలపై మాట్లాడారు.మరియు ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్లు బాబురావు,అబ్బులు, రాంబాబు హెల్త్ అసిస్టెంట్లు పవన్ ,రమణ మరియు కాలేజి విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



## కామ్రేడ్ వై.వి.రావుకు ఘన నివాళుల

**గోకవరం ఫిబ్రవరి 20 ప్రభుత వార్త** గోకవరం :ఎ పి యస్ ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు మరియు ఏపి జె ఏ సీ అమరావతి ప్రధాన కార్యదర్శి శ్రీ వై వి రావు ఆకాల మరణం రాష్ట్రంలో ఉన్న ఆర్టీసి తో పాటు మిగతా ఉద్యోగుల అందరికీ తీరని లోటని ఎంప్లాయిస్ యూనియన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ పైడిమళ్ల లక్ష్మణరావు తెలిపారు. ఈరోజు డిపో ఆవరణ లో అన్ని యూనియన్ల నాయకులు సంతాప సభ నిర్వహించి ఘన నివాళి లు అర్పించారు. వై వి రావు ఆర్టీసీ ఉద్యోగుల అందరికీ 43'/. పే - స్కేల్ సాధించటం లో మరియు ఆర్టీసి ఉద్యోగులను ప్రభుత్వం లో విలీనం అగుటకు యూనియన్ చేసే ప్రతీ కార్యక్రమంలో తన వంతు పాత్ర పోషించారు. చనిపోయేముందు రాత్రి ఉద్యోగుల సమస్యలపై తన మీడియా ప్రతినిధుల సమావేశంలో తన గళం వినిపించి ఇంటికి వచ్చిన ఒక గంటలో గుండె పోటు వచ్చి చనిపోవటం చాలా బాధాకరం అని అన్నారు. నివాళులు అర్పించిన వారిలో యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు అక్కిరెడ్డి కృష్ణ, ప్రగడ ప్రసాద్, శ్రీను, ఆర్ బీ దొర, దేముడు శ్రీను, నేషనల్ మజ్దూర్ యూనియన్ నాయకులు మేడా మురళి, ఫణి, సురేష్, చార్ట్ ప్రసాద్, వైఎస్ఆర్ యూనియన్ నాయకులు జాన్నాడ జేమ్స్, డిపో ఉద్యోగులు పాల్గొన్నారు



## బోనంగిపాలెంలో సమగ్ర భూసర్వేపై అవగాహన సదస్సు

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త.** అల్లూరి సీతారామరాజు జిల్లా, రంపచోడవరం డివిజన్, గడుఓకుర్తి పంచాయతీ, బోనంగిపాలెం గ్రామంలో మండల తహాసిల్దారు వై.వి. సుబ్రమణ్యాచారి ఆదేశాలతో సర్పంచ్ సవిరాల చంద్రుడు అధ్యక్షతన సమగ్ర భూసర్వే అవగాహన కార్యక్రమం జరిగింది. గ్రామంలో సుమారు 370 ఎకరాల భూమి సర్వే చేయాల్సి ఉంటుందని వీఆర్వో సరస్వతి అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సవిరాల. చంద్రుడు, విఆర్వో సరస్వతి, సర్వేయర్ శ్రీధర్, చలుమర్తి. రమేష్ బాబు, చప్పా.లాజర్ బాబు, పొత్తూరు. నాగరాజు, వార్డు మెంబరు కుంజం. వీరవెంకటరమణ, గ్రామ గిరిజనులు పాల్గొన్నారు.



## శివాలయాల్లో అభిషేకాలు..

### జెడ్డంగి శివాలయం వద్ద అన్నదానం

**రాజవొమ్మంగి, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త** రాజవొమ్మంగి మండలంలో గల రాజవొమ్మంగి, కిర్రాబు, లబ్బర్తి గొబ్బిలమడుగు, జెడ్డంగి కుంతీదేవి ఆలయం, వాతంగి శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజలు సోమవారం జరిగాయి. మహాశివరాత్రి మహోత్సవాలలో భాగంగా జడ్డంగి శ్రీశ్రీశ్రీ భ్రమరాంబికా సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో భక్తులతో వేదపండితులు పుల్లాభట్ల ఆంజనేయశర్మ భక్తులతో అభిషేకాలు పూజలు చేయించారు. భక్తులు మడేరు వాగులో స్నానాలు చేసిన భక్తులు పితృదర్పణ పూజలు, స్వయంపాకాలను పురోహితులకు ఇచ్చే కార్యక్రమాలు జరిగాయి. దాతలు కాళ్లకూరి రాంబాబు, గుడివాడ రాజేష్ చేవూరి త్రిమూర్తులు, చిట్రా శ్రీను ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం జరిగింది. 22వ తేదీ మంగళవారం కూడా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ తెలిపారు. పంచాయతీ కార్యదర్శులు పర్యవేక్షణలో ఆలయ ప్రాంగణాల్లో చెత్త లేకుండా పారిశుద్ధ్య నిర్మూలన చర్యలు చేపట్టారు. జెడ్డంగి పీహెచ్ సి డా. సుజి ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించి సేవలు అందించారు. విద్యుత్ సమస్యలు రాకుండా జూనియర్ ఇంజనీర్ సురేష్ కుమార్ ఆధ్వర్యంలో విద్యుత్ సిబ్బంది విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సచివాలయ కార్యదర్శులు ఎస్ పావని, శ్రీనివాస్, ఏ కోటేశ్వరరావు, శ్రీనివాస్ సుబ్రహ్మణ్యం, వంశీకృష్ణ రెడ్డి, రొంగల కిషోర్, వైద్య సిబ్బంది బివి.రమణ, కె.లక్ష్మణరావు, ఎస్.పద్దరాజు, టి. నూకాలమ్మ, యం.కుమారి, ఆశవర్కర్లు జి. వసంత కుమారి, సి హెచ్ అరుణ కుమారి, ఫీడర్ అంబులెన్స్ సిబ్బంది వి.వర్మ, ఇ. రాజబాబు, విద్యుత్ లైన్ ఇన్ స్పెక్టర్ వెంకట్రావు, గ్రేడ్ 2 లైన్ మెన్లు గణేష్, రాజన్నదొర, బొమ్మితి వెంకటరమణ పాల్గొన్నారు. జెడ్డంగి ఎస్ ఐ కె.షరీఫ్ పర్యవేక్షణలో భక్తులకు అసౌకర్యాలు కలగకుండా పోలీసులు బందోబస్తు విధులను నిర్వహించారు.

# రామరాజు చెరువులో అక్రమ కట్టడాలు

- చోద్యం చూస్తున్న మైనర్ ఇరిగేషన్ శాఖ
- ఫోన్ కి రెస్పాండ్ కాని ఇరిగేషన్ ఎ ఇ
- సుప్రీం కోర్టు ఆదేశాలు సైతం లెక్క చెయ్యని అధికారులు.



బిక్కవోలు ప్రభాత వార్త ఫిబ్రవరి 19.

బిక్కవోలు మండలం బలభద్రపురం గ్రామంలో ఆక్రమణ కు గురి అవుతున్న కాలువ గట్లు, అర్ అండ్ బి రహదారులు, చెరువు భూములు. ఎక్కడ జాగా ఉంటే అక్కడ ఆక్రమించుకొని వ్యాపార కూడళ్ళు తయారు చేసి నెలవారీ అద్దెలకు ఇచ్చి డబ్బులు సంపాదిస్తున్నారు. రోడ్ మీద ప్రయాణికుల బాధ గాని, కాలువ కాలుష్యం గాని, చెరువు మెరక. చెయ్యడం వలన ఇబ్బందులు గాని అక్రమణదారులకు పట్టడం లేదు.ముఖ్యం గా గ్రామానికి చెందిన రామరాజు చెరువు పూర్తిగా ఆక్రమణల కు గురి కావడం జరిగింది కానీ నిరుపేద కూలీలు కొద్దికొద్దిగా ఆక్రమించుకొని దానిని పండించుకొని పూట గడుపు కొంటున్నారు. పేదవారు కావడం వల్ల ప్రభుత్వం కూడా వారి జోలికి పోలేదు సరికదా దాల్వా పంట పండించు కోవడానికి సొసైటీ ద్వారా బోరు వేసి నీటి సదుపాయం కూడా కలిపించిది. ఎన్నో సార్లు ఇబ్బందులు వచ్చినా అప్పుడు వుండే ఎమ్మెల్యేలు ఆ రైతులకు అండగా నిలిచే వారు. కానీ ప్రస్తుతం ఆ రైతు లకు ఇబ్బంది పెట్టేలా కొంతమంది భడా వ్యక్తుల చేష్టలు వున్నాయి. చెరువు లో రోడ్డు వార గా వున్న భాగం ను నయానో భయనో పేద రైతుల నుండి కాజేసి భారీగా గ్రావిలు తో చెరువు ను నింపి పెద్ద పెద్ద బిల్డింగ్ లు, షాపింగ్ కాంప్లెక్స్ లు నిర్మించి సుప్రీం కోర్టు ఆదేశాలను బహి రంగం గా దిక్కరించడం జరిగింది. అక్కడితో ఆగకుండా ఇటీవల షాప్ లను చేర్చి రోడ్డు పైకి షాప్ లను నిర్మించి ట్రాఫిక్ కు తీవ్ర అంత రాయం కలిగిస్తున్నారు. ఇదేమిటి అని ప్రశ్నిస్తే కడియం నుండి అందరిని తొలగిస్తే మేము తీస్తాము అని చెప్పడం విశేషం. కడియం నుండి రోడ్డు లు ఆక్రమించారు కానీ చెరువు కాదు అన్న విషయం మర్చిపోయారు. పైగా స్థానిక ఎమ్మెల్యే సత్తి సూర్యనారాయణ రెడ్డి సపోర్ట్ ఉందని, ఎవడు వస్తాడో చూస్తాం అనడం కూడా అధికార అహం కనిపిస్తుంది అని అనుకొంటున్నారు. ప్రజా జీవితం కు ఇబ్బందులు కలిగేలా వున్న ఈ చెరువు లో నిర్మాణాల పై కొంతమంది న్యాయస్థానం దృష్టికి తీసుకెళ్లే పరిస్థితి లో వున్నారని తెలుస్తుంది. అదే కనుక జరిగితే నిద్ర పోతున్న ఇరిగేషన్ అధికారులు ఏమి సమాధానం చెపుతారు? అని గ్రామంలో చర్చ జరుగుతుంది. దీనివల్ల ఎప్పటినుండో పొట్ట కూటి కోసం ఈ చెరువు లో సాగుచేసుకొంటూ వున్న దళిత రైతుల జీవితాలకు ఈ బిల్డర్స్ ఏమి భరోసా ఇస్తారు. ఇప్పటికైనా నెల వారీ మామూలు కు అలవాటు పడిన పెద్దాపురం ఇరిగేషన్ అధికారులు మనసు మార్చుకొని తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు. దీనిపై గ్రామ రెవిన్యూ వారిని వివరణ కోరగా చాలా సార్లు విషయం మా పై అధికారుల కు తెలుపగా వారు పెద్దాపురం మైనర్ ఇరిగేషన్ వారికి లిఖితపూర్వకంగా తెలిపి వున్నారని తెలిపారు. తదుపరి చర్యలు తీసుకోవలసిన పెద్దాపురం ఇరిగేషన్ వారు ఏమి చేస్తున్నారు అని సర్వత్రా చర్చించు కొంటున్నారు.



## మోటార్ సైకిళ్ళ దొంగ అరెస్ట్

**-28 మోటార్ సైకిళ్ళు స్వాధీనం**

**-వివరాలు వెల్లడించిన అడిషనల్ ఎస్పీ శ్రీనివాస్**



కాకినాడ సిటీ, ఫిబ్రవరి20,(ప్రభాతవార్త)

కాకినాడ జిల్లా ఎస్పీ ఎం.రవీంద్రనాథ్ బాబు దిశా నిర్దేశాల ప్రకారం పాత నేరస్తుల, చెడు నడవడిక గల వారి కదలికలపై నిఘా ను విస్తృతం చేసే కార్యక్రమం సత్ఫలితాలను ఇస్తోందని అందులో భాగంగా మోటార్ సైకిల్ దొంగతనాలకు పాల్పడుతున్న పాత నేరస్తుడిని అరెస్ట్ చేసినట్లు అడిషనల్ ఎస్పీ పి. శ్రీనివాస్ తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన వివరాలు వెల్లడించారు.చెడు అలవాట్లకు బానిసై సులభంగా డబ్బు సంపాదించాలని, అక్రమార్జన కోసం ఆశపడి మోటార్ సైకిళ్ళ దొంగతనం కేసులో తూర్పు గోదావరి జిల్లా,కొవ్వూరు మండలం,వాడపల్లి గ్రామానికి చెందిన కోరాడ వెంకటేశ్వరులు గతంలో పలు పోలీస్ స్టేషన్ లలో 45 మోటార్ సైకిళ్ళు దొంగిలించి అరెస్ట్ అయ్యి కడియం పోలీసుల ద్వారా అరెస్టు కాబడి ఒక సంవత్సరం పాటు జైలు జీవితం అనంతరం 5 నెలల క్రితం విడుదలై మరలా కాకినాడ, మండపేట, కడియం, రాజమండ్రి, తాడేపల్లిగూడెం,తణుకు, ఏలూరు, జంగారెడ్డి గూడెం, పెదపూడి పోలీసు స్టేషన్ల పరిధిలో పలు మోటార్ సైకిల్స్ దొంగతనాలకు పాల్పడుతున్న కోరాడ వెంకటేశులును పట్టుకోవడం జరిగిందన్నారు.కాకినాడ సి.సి.ఎస్. డి.ఎస్.పి. ఎస్. రాంబాబు గారి నేతృత్వంలో ఆదివారం కాకినాడ సి.సి.ఎస్.అతన్ని అరెస్ట్ చేసి అతని వద్ద నుండి వివిధ ప్రాంతాలలో దొంగిలించబడిన 15లక్షల విలువైన 28 మోటార్ సైకిళ్ళ ను స్వాధీనం చేసుకోవడం జరిగిందని,ఇతడిని రిమాండు నిమిత్తం సంబంధిత కోర్టుకు పంపడం జరుగుతుందని తెలిపారు. ముద్దాయి ను పట్టుకొని చోరీ సొత్తు రికవరీ చేయడంలో చురుకైన పాత్ర పోషించిన కాకినాడ సి.సి.ఎస్. డి.ఎస్.పి.ఎస్. రాంబాబు, సి.సి.ఎస్ సబ్-ఇన్స్పెక్టర్లు, టి. క్రాంతికుమార్, పి.పి.ఆర్. మూర్తి, ఎ.ఎస్.ఐ.లు కే. గోవిందు, సి.సి.ఎస్. సిబ్బంది, సాంకేతిక సహకారం అందించిన ఐ.టి. కోర్ టీం ఇన్స్పెక్టర్ పి. శ్రీనివాస రావు లను జిల్లా ఎస్.పి. యం.రవీంద్రనాథ్ బాబు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సమావేశంలో కాకినాడ ఎస్.బి. డి.ఎస్.పి. ఎం. అంబికా ప్రసాద్, కాకినాడ సిసిఎస్ డిఎస్పి ఎస్. రాంబాబు పాల్గొన్నారు.



## సమన్వయంతో పనిచేయాలి : ఎమ్మెల్యే చిట్టిబాబు

**అయినవిల్లి, ఫిబ్రవరి 20 ( ప్రభాత వార్త ) :**


పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికే అధిక ప్రాధాన్యత ఉంటుందని పి.గన్నవరం ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు.అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండలంలోని పొట్టిలంక,కొండుకుదురు, ఎస్.మూలపొలం , శానపల్లిలంక గ్రామాలలో సచివాలయం కన్వీనర్లు, గృహ సారథులు, వాలంటీర్లతో సోమవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు సమన్వయంతో పనిచేస్తూ ప్రభుత్వ పథకాలను మరింత వేగంగా ప్రజల్లోకి తీసుకు వెళ్లాలన్నారు. ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. సంక్షేమ పథకాలను ప్రజలకు చేరువ చేయాల్సిన బాధ్యత గ్రామ వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు పై ఉందన్నారు.ఈకార్యక్రమంలో జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొంతు రాజేంద్రప్రసాద్, మండల గృహ సారథుల కన్వీనర్ పులిదిండి ప్రభాకర్, సర్పంచులు వార జయసావిత్రి లక్ష్మీ నరసింహారావు , కుసుమ లిల్లి మంగేష్, సునీల్ కుమార్,బొక్కా కామేశ్వరరావు, గుత్తుల శ్రీరామమూర్తి,కోనే సునీత చంద్రశేఖర్, మట్టపర్తి రామారావు, యిండమూరి బ్రహ్మానందం , కుడుపూడి విద్యాసాగర్,అయ్యా చిన్నబాబు,పెట్టా జగన్ తదితరులు పాల్గొన్నారు.



## డిపో మేనేజర్‌ని కలిసిన డిపో బిసి కమిటీ సభ్యులు

**ఏలేశ్వరం, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

ఏలేశ్వరం ఏపీఎస్ఆర్టీసీ డిపో మేనేజర్ గా పదవీ బాధ్యతలు చేపట్టిన జి వి వి సత్యనారాయణ ను ఏలేశ్వరం బీసీ కమిటీ సభ్యులు మర్యాదపూర్వకంగా సోమవారం కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ రాష్ట్ర కోశాధికారి భీమన సూరిబాబు మాట్లాడుతూ సంస్థలో పని చేసే కార్మికులు, ఉద్యోగులు సంస్థ అభివృద్ధికి కృషి చేస్తామన్నారు. కార్మికుల సమస్యల పరిష్కారంలో సానుకూలంగా స్పందించాలని మేనేజర్ ను ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కె.ఆర్ బాబు, డి టి మూర్తులు,కేటీ మూర్తులు,ఎస్ ఆర్ బాబు, ఆఫీస్ స్టాఫ్ జి వి రామారావు,ఎస్ ఎస్ నారాయణ, కె ప్రవీణ్, సురేష్ , జి ఎస్ నారాయణ, జె ఎస్ రాజు, అప్పలరాజు తదితరులున్నారు.




## జెసిఐ అధ్యక్షురాలుగా సౌమ్య

**అమలాపురం, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త**

జెసిఐ(జూనియర్ చాంబర్ ఇంటర్నేషనల్) అమలాపురం నూతన అధ్యక్షురాలుగా గుబ్బల సౌమ్య ఎన్నికయ్యారు.ఆదివారం తమ నివాసంలో జరిగిన సమావేశంలో చార్టర్ అధ్యక్షురాలు మాకిరెడ్డి వి.ఎస్.ఎస్.పూర్ణిమ ప్రమాణ స్వీకారం చేయించారు. సెక్రటరీగా చవటపల్లి సుష్మిత,ట్రెజరర్ గా తోరం విజయ ప్రమాణ చేసారు.మాజీ అధ్యక్షుడు మాకిరెడ్డి మనోజ్ మెదలియన్, గ్రావెల్ అంబాజీసారు.జె సి ఐ సభ్యులు నల్లా పవన్,మార్టిన్ శ్రీరామ్,శ్రీవాణి,ఆకొండి పవన్ తదితరులు నూతన కార్యవర్గానికి అభినందనలు తెలియజేశారు.

## 98 శాతం ఆధార్ అనుసంధానం : డ్వామా పిడి వెంకటలక్ష్మి



**యు.కొత్తపల్లి, ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పని చేసే కూలీల జాబు కార్డులకు ఆధార్ అనుసంధానం 98 శాతం పూర్తి అయినట్టు డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధిహామీ రికార్డులను ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకుని ఉపాధి కూలీలకు పలు సౌకర్యాలు అమలు చేయడం జరుగుతుంది. వేసవిలో రోజుకి సుమారు లక్ష మందికి ఉపాధి పని కల్పించాలని లక్ష్యంగా చేసుకున్నట్టు తెలిపారు. సిబ్బంది రికార్డులను ఎప్పటికప్పుడు సక్రమంగా నిర్వహించవలసి ఉంటున్నారు. ఆమె వెంట ఏపీడీ వసంత మాధవి, ఏపిఒ రాజబాబు ఉన్నారు.

# వైకాపా కార్యకర్తల సంబరాలు



**అమలాపురం, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త**

శాసనమండలి కి జరుగుతున్న ఎన్నికల్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గానికి అరుదైన అవకాశం దక్కింది. అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికలను సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని చేసిన ఎంపిక అభ్యర్థుల ఎంపికలో జిల్లా లో ఇదేవిధ చోటు చేసుకున్న పరిణామాలు పార్టీ లో సంతోషించిన పరిస్థితులు నేపథ్యంలోస్థానిక సంస్థల అభ్యర్థిగా కుడుపూడి సూర్యనారాయణ రావును , ఎమ్మెల్యే కోటా నుంచి బొమ్మి ఇజ్రాయిల్ కు అవకాశం లభించింది.ఈమేరకు అధిష్టానం నుంచి ప్రకటన వెలువడిన తరువాత అమలాపురంలో వైఎస్ఆర్సిపి కార్యకర్తలు, అభిమానులు సంబరాలు జరుపుకున్నారు. వారిలో ఉత్సాహం వెల్లివిరిసింది. స్థానిక శెట్టిబలిజ గ్రంథాలయం వద్ద,గడియార స్తంభం సెంటర్ వద్ద బాణాసంచా పేల్చుతో ఓతెత్తించారు. అందరికీ మిఠాయిలు పంచి హర్షాతిరేకాలు పంచుకున్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ అన్నకు కృతజ్ఞతలు చెబుతూ ,ఎమ్మెల్సీ అభ్యర్థులు కుడిపూడి, బొమ్మిలకు అభినందనలు తెలియజేశారు. ఇందులో మున్సిపల్ చైర్మన్ రెడ్డి నాగేంద్ర మణి , పార్టీ పట్టణ అధ్యక్షుడు సంసాని బులినాని ,నాయకులు చెల్లుబోయిన శ్రీనివాస్, మట్టపర్తి నాగేంద్ర, వంటెద్దు వెంకన్నాయుడు ,చిట్టూరి పెదబాబు ,కుడుపూడి త్రినాథ్, షేక్ అబ్దుల్ ఖాదర్ ,శోభన్ బాబు తదితరులు హర్షం వ్యక్తం చేసిన వారిలో వున్నారు. ఎం.ఎల్.సి గా ఎంపిక అభ్యర్థిగా ఎంపి కైన బొమ్మి ఇజ్రాయిల్కు శుభాకాంక్షలు, ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి కి డా.బాబా జగ్జీవన్ రాం ఉద్యోగుల సంఘం వ్యవస్థాపకుడు, మాదిగ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షుడు మడికి శ్రీరాములు కృతజ్ఞతలు వ్యక్తం చేశారు.జగ్జీవన్ ఉద్యోగుల బృందం బొమ్మి ఇజ్రాయిల్ కి శుభాకాంక్షలు తెలియజేశారు. పాదయాత్ర సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్మోహనరెడ్డి అని డా.బాబు జగ్జీవన్ రాం ఉద్యోగుల సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

## రైతులంతా సామూహిక ఎలుకలు నివారణ

# చర్యలు చేపట్టాలి : ఏవో శోభ

**అయినవిల్లి, ఫిబ్రవరి 20 ( ప్రభాత వార్త ) :**

రబీ వరి సాగులో ఎలుకల బెడద నుంచి రక్షించేందుకు సామూహిక ఎలుకల నివారణ చర్యలు చేపట్టాలని అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి మండల వ్యవసాయ అధికారి వై శోభ అన్నారు. మండలంలోని విలస గ్రామంలో రైతు భరోసా కేంద్రం ( ఆర్బికె ) -1 వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఎలుకల నివారణ కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ ... ఈ అవకాశాన్ని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ప్రభుత్వం ఉచితంగా ఎలుకల మందు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టిందన్నారు. మండల పరిధిలో ఏకకాలంలో అన్ని గ్రామాలలో రైతులకు ఒకేసారి ఎలుకల నివారణకు తయారుచేసిన ఎరను అందిస్తారని ఏవో శోభ తెలిపారు. ఈఏడాది మండలంలో 8,106 ఎకరాలలో రబీ సాగు జరుగుతుందని ఆమె తెలిపారు. సుమారు 3వేల మంది రైతులకు ఈ మందును ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. 25 ఎకరాలకు 100 గ్రాముల బ్రోమోడియోలిన్ ఎలుకల మందు , 4 కేజీల 800గ్రాముల నూకలు,100గ్రాముల నూనె చొప్పున మొత్తం మిశ్రమాన్ని 5కేజీలు ఎలుకల మందు 25 ఎకరాలకు ఉపయోగించాలని రైతులకు సూచించారు. రైతు భరోసా కేంద్రాల వద్ద సామూహిక ఎలుకల నివారణ మందు ఉచితంగా పంపిణీ చేయనున్నట్లు సంబంధిత రైతులకు ఆయా గ్రామాలకు చెందిన వాలంటీర్ల ద్వారా సమాచారం ఇవ్వడం జరిగిందని ఏవో తెలిపారు.ముఖ్యఅతిథిగా పాల్గొన్న జడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు మాట్లాడుతూ ఎలుకల వలన రైతులు తమ, తమ పంటలను నష్టపోరాదనే సదుద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తున్న సామూహిక ఎలుకల నివారణ మందును ఉపయోగించి, రైతులు అధిక ఫలసాయాన్ని పొందాలన్నారు. అనంతరం ఏవో శోభ పర్యవేక్షణలో నూకలు, నూనె,బ్రోమోడియోలిన్ కలిపిన ఎలుకల నివారణ మందును జడ్పీటీసీ శ్రీనివాస్ రైతులకు పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ తాడి శ్రీ వెంకటాచార్యులు, సొసైటీ చైర్మన్ సరిపెల్లి కనకరాజు, డిప్యూటీ తాసిల్దార్ అశోక్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, విలేజ్ అగ్రికల్చర్ అసిస్టెంట్ సుధాకర్, వీఆర్వో లు ఈ.ప్రసాద్, జిలాని, సొసైటీ అధికారులు, వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.





# కోనసీమ వాసులకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలు ఖరారు..

### ఆయా వర్గాల్లో వెల్లు విరిసిన ఉత్సాహం..



**అంబాజీపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త..**

కోనసీమ వాసులకు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శాసనమండలి అభ్యర్థిత్వాలను ఖరారు చేయడంతో ఆయా వర్గాలలో ఉత్సాహం వెల్లు విరిసింది. అమలాపురంనకు చెందిన రాష్ట్ర శెట్టిబలిజ సంక్షేమ సంఘ అధ్యక్షులు కుడుపూడి సూర్యనారాయణ, అల్లవరం మండలం గోడి గ్రామం మాదిగ సామాజిక వర్గానికి చెందిన బొమ్మి ఇజ్రాయేలులకు ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను ఖరారు కావడంతో అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో ఆయా వర్గాలు సంబరాలు చేసుకున్నాయి. మండలంలోని శెట్టిబలిజ సంఘ నాయకులు, దండోరా నాయకులు, వైఎస్సార్సీపీ నాయకులు సోమవారం హర్షం వ్యక్తం చేశారు. అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్లో ఇరు సంఘాల నాయకులు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి, బాణాసంచా కాల్చారు.ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ దొమ్మేటి వెంకటేశ్వరరావు, బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పేరి శ్రీనివాస్, సూదాబత్తుల రాము, సంఘ నాయకులు కుడిపూడి శ్రీధర్, మట్టపర్తి రాము, కుడుపూడి సత్తిబాబు,ఎంఆర్పిఎస్ నాయకులు ఉందుర్తి నాగబాబు, ఉందుర్తి ఏసునరసింహం, నేదునూరి యేసు, నేదునూరి పెద్దిరాజు, తొత్తరమూడి హృదయకృష్ణ, ఈతకోట సురేష్ తదితరులు పాల్గొన్నారు. అలాగే ముక్కామల సెంటర్లో వాసంశెట్టి తాతాజీ ఆధ్వర్యంలో గుబ్బల సత్యనారాయణ, పెచ్చెట్టి శ్రీనివాసరావు, కాంట్రాక్టర్ గోపాలకృష్ణ తదితరులు సీఎం జగన్ చిత్రపటానికి క్షీరాభిషేకం చేసి బాణా సంచా కాల్చారు.



## ఆదిత్య యన్.యన్.యస్ అధ్వర్యంలో

## అపోలో సన్ షైన్ మెడికల్ క్యాంపు

**గండేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం, సూరంపాలెం నందు గల ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్&టెక్నాలజీ కళాశాల నందు యన్.యన్.యస్ విభాగం అధ్వర్యం లో అపోలో సన్ షైన్ వారి మెడికల్ క్యాంప్ ను నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్.డా. డోల సంజయ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆరోగ్యం అనేది చాల ముఖ్యమైనది అని చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలని, మనం ఆరోగ్యంగా ఉంటే దేనినైనా సాధించగలం అని ఆయన తెలిపారు. ఈ మెడికల్ క్యాంప్ నందు విద్యార్థులకు వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. అనేక రకాలైన ఆరోగ్య సమస్యల పైన విద్యార్థులకు అవగాహనకల్పిస్తూ వారి సందేహాలను నివృత్తి చేస్తున్నారు. అనుభవజ్ఞులైన వైద్యులు పర్యవేక్షించి తగు సూచనలు, సలహాలు అందించారు.రానున్న వేసవిలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు.ఈ కార్యక్రమంలో సుమారు 100 మంది విద్యార్థులు పాల్గొన్నారు. దీనిలో కళాశాల యన్.యన్.యస్ పి వో మరియువాలంటీర్లు పాల్గొన్నారు.

## ఆదిత్య సివిల్ విభాగంలో

## విజ్ఞానదాయకంగా ప్రాజెక్ట్ ఎక్స్పో





**గండేపల్లి ఫిబ్రవరి 20 (ప్రభాతవార్త):**

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాల సివిల్ ఇంజనీరింగ్ విభాగంలో ఒక రోజు ప్రాజెక్ట్ ఎక్స్‌పో ఈవెంట్ను నిర్వహించినట్టు విభాగాధిపతి డా. ఎన్. రామ్మోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు 40 బృందాలుగా పాల్గొన్నారు. వారు పోస్టర్లు మరియు నమూనా ద్వారా తమ వినూత్న ఆలోచనలు అద్భుతమైన విధంగా ప్రాజెక్ట్ ఎక్స్‌పో అద్భుతం విజ్ఞానదాయకంగా సాగింది. . ప్రదర్శించబడిన అన్ని ప్రాజెక్టులు వేటికవే ఉత్తమంగా ఆకట్టుకునే విధంగా ఉన్నాయిని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సివిల్ విభాగాధిపతి ప్రో..నాగ సాయి ముఖ్య అతిథి గా పాల్గొని విద్యార్థుల నూతన ఆవిష్కరణలలో అత్యుత్తమ టాప్04 ప్రాజెక్టులను ఎంపికచేయడం జరిగింది. . ఈ ఎగ్జిబిషన్ను నిర్వహించడం యొక్క ప్రధాన ఉద్దేశ్యం విద్యార్థులలో దాగియున్న వినూత్న ఆలోచనలను పరస్పరం పంచుకోవడానికి,వారిలో దాగిఉన్న ప్రజ్ఞా పాటవాలను ప్రదర్శించేందుకు విద్యార్థులకు చక్కటి వేదికను అందించడం అని అన్నారు. మరియు వారి సామర్థ్యాన్ని ఆవిష్కరించడం మరియు విద్యార్థులు వారి అధ్యాపకులు అనుభవాన్ని ప్రదర్శించడానికి అవకాశం కల్పించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో :కళాశాల ప్రిన్సిపాల్. డా. ఎం.శ్రీనివాస్ రెడ్డి, వివిధ విభాగాల డీన్‌లు, హెచ్‌ఓడీలు, సివిల్ ఇంజినీరింగ్ విభాగం అధ్యాపకులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

Print and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at 11-37, Morampudi, Rajamahendravaram-533 103. Phone : 2469407, 2469408. RNI No.64863/96,
Editor : *Damerla Sai Baba, *Responsible for s election of News-under the PRB Act. Regd.: No.H/SD/337/09-11 Air Surcharge: Delhi : 40Ps

# అమ్మభాషే మధురామృతం

**మాతృభాషాదినోత్సవం సందర్భంగా..**

సృష్టి ఆవిర్భావం తర్వాత ఎన్నో యేండ్లకుగాని మనిషికి జ్ఞానం అలవాడలేదు. అంతకుముందు నోరులేనటువంటి మూగజీవాల్లాగే ప్రవర్తించేవాడు. వందల సంవత్స రాల తరువాత తమ అవసరాలు ఎలా తీర్చుకోవాలో, ఎలా జీవించాలో తెలుసుకున్నాడు. కనీసం మాట్లాడు కునే పరిస్థితి కూడా ఉండేదికాదు. కేవలం సైగల ద్వారానే జీవించాడు కొంతకాలం. నోరుతెరిస్తే జంతువుల మాదిరికూడా అరుపులు రాలేని పరిస్థితి. అప్పటి పరిస్థి తుల్లో మనిషి ఎవ్వర్నీ




చూసి అనుసరించి/ అనుకరణ ద్వారా నేర్చుకునే రోజులుకావు. నోరు తెరిస్తే 'ఆ' అప్పుడు భీకరశబ్ధం తప్ప ఇంకొక మాట ఉండక పోయేది. అలాంటిది కొన్ని వందల ఏండ్లకుగానీ మాటలు అలవడలేదు. మనిషికి భావం తప్ప భాషలేని రోజులవి. ఎదుటివారికి తమ మనస్సులో ఉన్నటువంటి విషయాన్ని ఏ విధంగా వ్యక్తపరచాలో కూడా తెలియదు. భావ వ్యక్తీకరణ కష్టమయ్యేది. చాల వందల సంవత్సరాల వరకు కూడా ఎక్కువ శాతం సైగల మీదనే ఆధారపడి ఉండేవారు. మాట్లాడటమే కష్టం. ఇక భాష అనేదానికి అవకాశమే లేకుండేది. నోరు తెరిచిన ట్లయితే అడవిలని జంతువులు అరిచినట్లే ఉండేది. జ్ఞానంలేదు కాబట్టి భయం కూడా ఉండేదికాదు. ఆకలయితే జంతువులను వేటాడి తినడమే. ఆకలి తీర్చుకునే ప్రయత్నంలో కృర మృగాలతో పోట్లాడే సమయంలో ఎవరి ప్రాణం పోయేదో కూడా తెలియదు. తన చేతిలో జంతువు చనిపోతే దాన్ని కొన్ని రోజులు మనిషి తినేవాడు. అదే మనిషి కృర జంతువు చేతిలో మనిషి బలయపోతే ఆ జంతువు పీక్కుతినేది. అలాంటిది శతాబ్దాలు, వేలసంవత్సరా లకుగానీ మాట నేర్చుకోవడం తోపాటు నాగరికతను అలవాటచేసుకున్నాడు. తదనుగుణంగా ఒక్కొక్క మెట్టు ఎక్కుతూ వ్యవసాయం/పంటలు పండించటం, ఆ తరవున విద్య ఇవాన్నీ నేర్చుకున్నాడు. తనకు, తనవారికి రక్షణకోసం ఒక వ్యవస్థనే ఏర్పాటుచేసుకున్నాడు. మాటలు నేర్చుకొని దానికి ఒక భాషగా నామకరణం చేశాడు. మాటలురాని కాలం నుండి ఇప్పుడు ప్రపంచంలో దేశానికోభాషగా మారి పోయింది. ఒక్కోప్రాంతం వారు ఒక్కో భాషను వారియొక్క అధికారిక భాషగా ఏర్పాటుచేసుకున్నారు. ప్రతి ఒక్కభాషకు ఒక్కో ప్రాముఖ్యత ఉంది. ప్రాంతీయభాషలు కొన్నయితే, జాతీయ, అంతర్జాతీయ భాషలు మరి కొన్ని ఉన్నాయి. ప్రపంచంలో ఏ ఒక్క భాషనూ తక్కువ చేయలేం. అంతటి గొప్పవి మనం మాట్లాడుతున్న భాషలు. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లినా కూడా ఆంగ్ల భాష కన్పిస్తుంది. ఏ దరఖాస్తు నింపాలన్నా, పరీక్షలు నిర్వహించినా, పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాల్లో తప్పనిసరిగా ఆంగ్ల భాష ఉంటుంది. ఇంగ్లీష్ భాష ప్రపంచ భాష. అతిపెద్ద భాష. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 21న అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం నిర్వహించాలని యునెస్కో ప్రకటించింది ఐక్యరాజ్యసమితి మద్దతుతో 17-11-1999 యునెస్కో ఈ ప్రకటన చేసింది. 1999 యునెస్కో సభ్యత్వ మండలికి ఎన్నికయినటువంటి బంగ్లాదేశ్ ఈ దినోత్సవం యొక్క నిర్వహణను గురింఇన ప్రతిపాదన చేసింది. 1952లో అప్పటి తూర్పు పాకిస్థాన్ (ఇప్పటి బంగ్లాదేశ్)లోని భాషాభిమానులు తమ మాతృ భాష అయిన బెంగలీ భాషను రక్షించుకోవటానికి పోరాటం కూడా చేశారు. ఈ పోరాటం ఉద్యమరూపం దాల్చింది. పాకిస్థాన్ ప్రభుత్వం ఈ ఉద్యమాన్ని అణిచివేయడానికి ప్రయత్నించింది. ప్రభుత్వ దమనకాండలో 21.02.1952 రోజున అనేకమంది ఉద్యమకారులు మరణించారు., ఇంకొందరు గాయపడ్డారు. మరికొందరికి జైలుశిక్ష పడింది. అందువలన ఫిబ్రవరి 21న దినోత్సవాన్ని నిర్వహించాలన్న బంగ్లాదేశ్ ప్రతిపాదనను యునెస్కో అంగీకించింది. ప్రపంచీకరణ నేపథ్యంలో కొన్ని భాషలకు మాత్రమే అధికంగా ప్రాధాన్యతలభిస్తుండటం వల్ల ఒకట్రెండు దశాబ్దాలలో వేలాది భాషలు అంతరించిపోయేటటువంటి ప్రమాదం ఏర్పడింది. ప్రజలు తమ తమ మాతృభాషలోని మాధుర్యాన్ని గుర్తు చేసుకోవాలని, ఆయా భాషల సాంస్కృతిక, వారసత్వాన్ని నిలబెట్టుకోవాలని యునెస్కో పేర్కొన్నది. భాషవైవిద్యాన్ని ప్రోత్సహించటం, విద్యాబోధనలో మాతృభాషకున్నటువంటి ప్రాధాన్యాన్ని గుర్తించటం మాతృభాషాదినోత్సవం యొక్క లక్షణాలు. ఒక్కోవ్యక్తి అభిలాష, మేధస్సు ఉంటుంది. కొంతమంది ఏకసంతా గ్రహులుంటారు. కొందరికి కొన్ని విషయాలు మాత్రమే వస్తాయి. అందులో కూడా పూర్తిగా ప్రావీణ్యం ఉండకపోవచ్చు. ఇంకొందరిలో అయితే ఎన్నో విషయాలు, ఎంతో అనర్గలంగా మాట్లాడగల్గుతారు. ఇవన్నీ వారివారి మెదడు పనితనాన్నిబట్టి ఉంటాయి. అయితే ఇక్కడ భాషల విషయాని కొచ్చినట్లయితే కొందరికి పదికిపైనే భాషలు రాయడం, చదవడం, మాట్లాడటం వచ్చినవారున్నారు. వారికి ఎన్ని భాషలు వచ్చినా కూడా ముందుగా తల్లి ఒడిలో తాము మాతృభాషను నేర్చుకుంటారు. మిగతా భాషల్లో ఎంత ప్రావీణ్యం ఉన్నప్పటికీ, మాతృభాష అంతగా నేర్చుకోన ప్పటికీ, తల్లి విద్యావంతురాలు కానప్పటికీ, కుటుంబంలో పెద్దగా చదువు కున్నవారు లేనప్పటికీ ముందుగా శిశువులుగా ఉన్నప్పుడే తమ తల్లులు/ మాతృమూర్తులు తమ పిల్లలకు మాతృభాషలో ముద్దుముద్దు మాటలు చెబుతూ వారికి బుద్దులు చెబుతారు. ఆ విధంగా పిల్లలకు మాతృభాషను అలవాటుచేస్తారు. అది భారతదేశంలోకావచ్చు. అమెరికాలాంటి ఇంగ్లీష్ దేశాల్లో కావచ్చు. మరే ఇతర దేశాల్లోనయినా కావచ్చు. ఎంత గొప్ప విద్యావంతుల కుటుంబంలో జన్మించినా, విద్యావంతుల ఇంట్లో పుట్టి పెరిగినా మాతృభాషనే ప్రతీ ఒక్కరు తొలిగా నేర్చుకున్న భాషే అవుతుంది. మాతృమూర్తే తొలిగురువు అవుతుంది. మాతృభాషలను రక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించాలి. పరభాషపై మోజుతో మన భాషను మరిచిపోయినట్లయితే చర్తిలో కొంతకాలానికి ఫలానా భాష ఉండేదని మనముందు తరాలవారు చరిత్ర చదివ తెలుసుకునే పరిస్థితి కన్పిస్తుంది. తల్లి పాలు ఎంత మధురంగా ఉంటాయో, మాతృభాషలోనూ అంతటి మాధుర్యం ఉంటుంది. తల్లిపై బిడ్డకు ఎంత యిష్టం ఉంటుందో మాతృభాషపై మనిషికి అంతటి ప్రేమ ఉండాలి. అవసరాల కోసమే ఎన్నో భాషలు ఉన్నాయి ప్రపంచంలో.కానీ శిశు పలికే తొలిపలుకు మాతృభాషలోనే అనేదితెలుసుకోవాల్సి న అవసరం, బాధ్యత ప్రతి ఒక్కరికి ఉంది. ❑

# ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ..



**ప్రపంచం మొత్తం జపిస్తున్న ఆధునిక పర్యావరణ మంత్రం 'ప్లాస్టిక్ రహిత సమాజం' ఈ సూత్రాన్ని మూడు దశాబ్దాల క్రితమే ఆకళింపు చేసుకున్నారు శ్రీకాకుళం జిల్లా బెజ్జిపురం యూత్‌క్లబ్ సభ్యులు. గోగునార ఉత్పత్తులతో అద్భుతాలు చేస్తూ.. ఏడాదికి రూ.80 లక్షల వ్యాపారం చేస్తున్నారు. వేలమంది మహిళలకు శిక్షణ ఇచ్చిన ఈ సంస్థ ఎందరినో వ్యాపార వేత్తలుగా మలుస్తోంది.**

బెజ్జిపురం యూత్‌క్లబ్ సభ్యులు.. ఒకప్పుడు వంటిల్లే ప్రపంచంగా బతికిన సాధారణ మహిళలు వీరంతా. కానీ ఇప్పుడో.. గోగునారతో అద్భుతాలు చేస్తున్న నిపుణులు. ఆ నైపుణ్యమే వారిని జాతీయస్థాయిలో నిలబెట్టింది. అదెలా అంటే.. శ్రీకాకుళం జిల్లా లావేరు మండలం బెజ్జిపురంలో.. వ్యసాయ కుటుంబాలే ఎక్కువ. అతివృష్టి, అనావృష్టితో పంట చేతికి వస్తుందో, రాదో తెలియని పరిస్థితి, భవిష్యత్ తరాలకూ ఇలాంటి జీవితాలనే ఇవ్వాలా? అని మదన పడ్డారు అక్కడి మహిళలు. 'ఏం చేయాలి?' అని ఆలోచించినప్పుడు స్థానికంగా దొరికే గోగునార ఓ వరంలా కనిపించింది. వాటితో రకరకాల ఉత్పత్తులు చేసి అమ్మాలనుకున్నారు. 15 మంది మహిళలతో ఏర్పడ్డ ఈ బృందం త్వరలోనే మరో మందమందిని చేర్చుకొని 'గాయత్రి జ్యూట్ క్రాఫ్ట్' పేరుతో సంఘంగా ఏర్పడింది. అలా 1993లో మొదలైన వీరి ప్రయాణం మరింత మంది మహిళలని తోడు చేసుకొంటూ విస్తరించింది. గోగునార ఉత్పత్తుల తయారీలో మాస్టర్ ట్రైనీలుగా మారిన బృంద సభ్యులు వారు స్వయం ఉపాధి సాధించడమే కాక ఆసక్తి ఉన్నవారికీ నేర్పి ఉపాధి బాటపట్టించారు. మొదట్లో సంప్రదాయ శైలి ఉయ్యాలలు, చేతిసంచులే చేసిన వీళ్ల ప్రస్తుతం ఆధునిక అవసరాలకు తగ్గట్టు ల్యాప్‌టాప్ బ్యాగులు, గృహోపకరణాలు, మ్యాట్‌లు లాంటి 80 రకాల వినూత్న ఉత్పత్తులను రూపొందిస్తూ శభాష్ అనిపించుకుంటున్నారు.



**ఆరువేలమందికి శిక్షణ...** కేవలం బెజ్జిపురం మహిళలే కాదు ఎవరైనా ఇక్కడ శిక్షణ తీసుకోవచ్చు. అలా రాష్ట్రవ్యాప్తంగా 6500 మంది మహిళలకు శిక్షణ ఇచ్చారు. వారిలో 150 మంది వ్యాపారవేత్తలుగా స్థిరపడ్డారు. శ్రీకాకుళం, తూర్పుగోదావరిల్లో 769 మందికి హస్తకళలు, జ్యూట్ క్రాఫ్ట్, తోలు బొమ్మల తయారీని నేర్పించారు. 2 వేల మందికి గోగునార ఉత్పత్తుల్లో మాస్టర్ నైపుణ్యాలని అందించారు. బృంద సభ్యులంతా జాతీయ స్థాయి ఎగ్జిబిషన్లలో పాల్గొంటూ మన్ననలు పొందుతున్నారు. ఢిల్లీ, ముంబాయి, కోల్‌కతా, హైదరాబాద్, తమిళనాడు, విజయవాడ, విశాఖపట్నాలలో గోగునార ఉత్పత్తులను విక్రయిస్తున్నారు. వీళ్లలో చాలామంద్ఇ సొంతంగా మార్టులు పెట్టి రాణిస్తున్నారు. కొత్తవారు కాస్త తీరిక దొరికతే చాలు యూత్‌క్లబ్‌కు వెళ్లి అక్కడ జ్యూట్‌బ్యాగుల తయారీలో శిక్షణ పొంది నెలకు రూ.8 నుంచి 10 వేల వరకు సంపాదిస్తున్నారు. నాబార్డు, డిఆర్‌డిఎ, కేంద్ర అభివృద్ధి మంత్రిత్వ శాఖ ఆర్థిక సాయంతో దేశవ్యాప్తంగా స్టాళ్లు ఏర్పాటు చేసి ఏడాదికి రూ.80 లక్షల టర్నోవర్‌ని సాధిస్తున్నారు. సభ్యుల లాభాలు పోను. కొంత క్లబ్ వసతులు మెరుగుపరచడానికి ఉపయోగిస్తున్నారు. ఇక్కడే పని నేర్చుకున్న ఆర్.శర్వాణి ప్రస్తుత ఛైర్‌పర్సన్, 'పిన్నింటి లక్ష్మి భర్త పదేళ్ల క్రితం చనిపోయాడు. ఇద్దరాడపిల్లలని ఈ నారపని చేసే పోషించింది. అందులో ఒక అమ్మాయి. ఇప్పుడు సచివాలయ ఉద్యోగి, అప్పల నరసమ్మకి ఇద్దరబ్బాయిలు, ఇద్దరూ ఇంజినీరింగ్ చదివారు. ఒకబ్బాయి స్టీల్ ప్లాంట్ ఉద్యోగి, పార్వతి భర్త చనిపోయాక ఈ వృత్తినే నమ్ముకుని ముగ్గురు పిల్లల్ని పోషించింది. ఇద్దరి పిల్లలకి ఉద్యోగాలు వచ్చాయి. ఇలా ఎంతోమంది తమ జీవితాలు మార్చుకున్నారు. ప్లాస్టిక్‌పై నిషేధం అమలవుతున్నప్పట్నుంచీ మా ఉత్పత్తులకు గిరాకీ పెరుగుతోంది. జనపనార సంచులు, బొమ్మలకు గిరాకీ పెరుగుతుంద'ని అంటున్నారు శార్వాణి. ❑

# ఎగ్ చపాతీ




**కావలసినవి :** గోధుమపిండి-ఒకటిన్నర కప్పులు, (ఓ అరగంట ముందు గోరువెచ్చటి నీళ్ల, ఉప్పు వేసుకుని బాగా కలిపిపెట్టు కోవాలి) గుడ్డు-4 లేదా 5, ఉల్లిపాయ ముక్కలు-1 టేబుల్ స్పూన్ (చిన్నగా కట్ చేసుకోవాలి). 3. పచ్చిమిర్చి ముక్కలు - అర టీస్పూన్ (చిన్నగా కట్‌చేసుకోవాలి) ఉప్పు-తగినంత, పసుపు-చిటికెడు, కారం - 1 టీస్పూన్, చిక్కటిపాలు - 1 టేబుల్ స్పూన్

**ఎగ్ చపాతి తయారీ విధానం :....** ముందుగా గుడ్లు, ఉల్లిపాయ ముక్కలు, పచ్చిమిర్చి ముక్కలు, కారం, ఉప్పు, పసుపు, పాలు పోసుకుని బాగా కలిపి పెట్టుకోవాలి. తర్వాత చపాతీలు చేసి పెట్టుకోవాలి. అనంతరం రెండు స్టవ్‌లు ఆన్‌చేసుకుని, రెండింటిపైన రెండు పెనాలు పెట్టుకుని, ఒకవైపు చపాతీ కాలుస్తూ.. మరోవైపు అమ్లెట్ వేసుకోవాలి. ఇరువైపులా దొరగా కాలిన చపాతిని ఒకవైపు కాలని ఆమ్లెట్‌పై వేసుకుని రెండు అతుక్కున్నాక అటు, ఇటు తిప్పి.. సర్వ్ చేసుకోవాలి.

# వీటితోనే ఇంటిని శుభ్రం ..

కిచెన్ ప్లాట్‌ఫామ్, ఫ్లోరింగ్, గృహోపకరణాలు.. ఇలా ఇంటిని, ఆయా వస్తువుల్ని శుభ్రం చేయడానికి మార్కెట్లో దొరికే విభిన్న క్లీనింగ్ ఉత్పత్తుల్ని కొనుగోలు చేయడం మనకు అలవాటే! ఇందుకు బ్రాండ్ పేరుతో బోలెండంత డబ్బు ఖర్చు పెట్టే వారూ లేకపోలేదు. అయితే వంటింట్లోనే సహజసిద్ధమైన క్లీనర్లుండగా బయటి వాటితో పనేముందంటున్నారు నిపుణులు. ఇంట్లో లభించే కొన్ని పదార్థాలనే ఇంటిని శుభ్రం చేయడానికీ ఉపయోగించచ్చంటున్నారు. ఇంతకీ, ఏంటవి? రండి.. తెలుసుకుందాం.



- కిచెన్ సింక్, ప్లాట్‌ఫామ్, కత్తులు, చాపింగ్ బోర్డు.. వంటి వాటిపై నిరంతరం తేమ ఉండడం వల్ల ఒక్కోసారి నీచు వాసన వస్తుంటాయి. అలాంటప్పుడు నిమ్మచెక్కతో వాటిని రుద్దితే అవి శుభ్రపడతాయి. చక్కటి సువాసనా వెదజల్లుతాయి. అలాగే ఇత్తడిని మెరిపించడంలో దీనిలోని ఆమ్ల గుణాలు సహకరిస్తాయి.
- వెనిగర్, నీటిని సమపాళ్లలో తీసుకొని స్ప్రే బాటిల్‌లో నింపుకోవాలి. శుభ్రం చేయాలనుకున్న వస్తువులపై ఈ మిశ్రమాన్ని స్ప్రే చేసి పొడిగుడ్డతో తుడిచేస్తే సరిపోతుంది.



- ఇక కుళాయి, షవర్‌హెడ్.. వంటివి మూసుకుపోయినప్పుడు.. వెనిగర్‌ను నేరుగా వాటి ఓపెనింగ్ దగ్గర స్ప్రే చేసి కాసేపు అలా వదిలేస్తే ప్రయోజనం ఉంటుంది.
- బేకింగ్ సోడా, నీళ్ల కలిపి పేస్ట్‌లా తయారుచేసుకోవాలి. దీన్ని జిడ్డుగా ఉన్న ప్రదేశాల్లో, దుస్తులపై పడిన గ్రీజు మరకలపై అప్లై చేసుకొని కాసేపటి తర్వాత శుభ్రం చేసుకోవాలి. తద్వారా వాటి జిడ్డుదనం తొలగిపోవడమే కాదు.. దుర్వాసనలూ మాయమవుతాయి.




- కొన్ని పాత్రలు మాడిపోయినప్పుడు వాటిని ఎంత తోమినా ఆ మరకలు తొలగిపోవు. అలాంట ప్పుడు కాఫీ పొడిని వాటిపై చల్లి.. కాసేపటి తర్వాత సాధారణంగా తోమితే ఫలితం ఉంటుంది.
- అల్లం, వెల్లుల్లి, ఉల్లిపాయ.. వంటివి కట్ చేసినప్పుడు చేతుల నుంచి అదో రకమైన వాసన వస్తుంది. అలాంటప్పుడు కాస్త కాఫీ పొడి రుద్దుకుంటే ఫలితం ఉంటుంది.
- పాత్రలు మాడిపోయినా, వాటిపై జిడ్డు మరక లైనా.. ఒకట్రెండు టీబ్యాగ్స్ నానబెట్టిన నీటిలో వాటిని వేసి రాత్రంతా అలాగే ఉంచాలి. మరుసటి రోజు తోమితే అవి శుభ్రపడతాయి.
- గాలి తగలడం వల్ల కొన్నాళ్లకు రాగి వస్తువులు నల్లగా మారతాయి. అక్కడక్కడా మరకలు పడినట్లుగా తయారవుతాయి. ఇలాంటప్పుడు కొద్దిగా టొమాటో కెచప్‌ను ఒక టిష్యూ పేపర్‌పై వేసి దాంతో ఆయా వస్తువులపై రుద్ది.. ఆపై సాధారణ నీటితో శుభ్రం చేయాలి.



- బేకింగ్ సోడాను వేడి నీళ్లలో కలిపి మిశ్రమంగా తయారుచేసుకోవాలి. దీన్ని కిచెన క్యాబినెట్స్, ప్లాట్‌ఫామ్.. వంటివి శుభ్రం చేయడానికి ఉపయోగించచ్చు. ❑

# బాదంతో భలే అందం !



అందంగా కనిపించాలని ఎవరికి ఉండదు? అందుకే రకరకాల క్రీములు ఉపయోగిస్తాం, అనేక గృహ చిట్కాలనూ పాటిస్తా. అందులో బాదంపప్పు మరీ మంచిదని తేలింది. ఇది అతి తక్కువ సమయంలోనే తళుక్కున మెరిసేలా చేస్తుంది. ఇంతకీ బాదంపప్పుతో సౌందర్య పోషణ ఎలాగంటారా.. పెద్ద కష్టమేం లేదు. ఇలా చేసి చూడండి..

- గుప్పెడు బాదం గింజల్ని మెత్తగా రుబ్బి కాస్త నిమ్మరసం, పావుకప్పు బొప్పాయి గుజ్జు, నాలుగు చెంచాల బ్రౌన్‌షుగర్ కలపండి. ఆ మిశ్రమాన్ని ఒంటికి పట్టించి నలుగు పెట్టండి. ఇలా పది నిమిషాలు చేశాక గోరువెచ్చటి నీళ్లతో స్నానం చేయండి. మృతకణాలు తొలగి, చర్మం మృదువుగా మారుతుంది.
- మసాజ్ చేయడం వల్ల వచ్చే మెరుపు అంతా ఇంతా కాదు. ముఖం, మెడ, చేతులకు బాదంనూనె రాసి మృదువుగా మర్దన చేయండి. ఇలా పావుగంటసేపు చేయగలిగితే చాలు.. రక్తప్రసరణ సక్రమంగా జరిగి ముఖానికి తేటదనం, తేజస్సు వస్తాయి.
- ముద్దగా నూరిన బాదం పేస్టులో కాసిన పాలు, చెంచా తేనె, చెంచా పెసరపిండి కలిపి పేస్ట్‌లా చేయండి. దాన్ని ఫేస్‌ప్యాక్‌లా వేసి ఆరాక చల్లటి నీళ్లతో కడిగేస్తే చర్మం తాజాగా మారుతుంది.

❑

# పిల్లల పెంపకం ఒక కళ

సంతోషకరమైన బాల్యం బంగారు భవిష్యత్తుకు బాటలు వేస్తుంది. క్రమశిక్షణ తోడైతే జీవితంలో ఉన్నత స్థానాల్లో నిలబెడుతుంది. అయితే మాంటిస్సోరీ విధానాన్నీ ప్రయత్నించేయమంటున్నారు నిపుణులు. పిల్లలను కొత్త విషయాలను అన్వేషిస్తూ నేర్చుకునేలా ప్రోత్సహించడమే ఈ పద్ధతి ప్రత్యేకత. ఇంతకీ ఇదేంటో తెలుసుకుందాం.

**తప్పులు చేయనివ్వాలి...** పిల్లలన్నాక తప్పులు చేయడం సహజమే! నేర్చుకునేప్పుడు ఇంకా ఎక్కువగా దొర్లుతాయి. అంతమాత్రాన వాళ్లను శిక్షించొద్దు. తప్పులు చేయటానికి, తద్వారా నేర్చుకోవడానికి వారికి అవకాశమివ్వాలి. పిల్లలు ఎవరికి వారే ప్రత్యేకం. వాళ్ల ఎదుగుదలలో అవసరమైన సాయం అందించడమే మన బాధ్యత.



**మనమూ గౌరవించాలి...** పిల్లలు.. వాళ్లకి గౌరవమేంటి అనుకో వద్దు. వాళ్లనీ గౌరవించాలి. ఉదాహరణకు వాళ్లకి సంబంధించిన కొన్ని విషయాల్లో నిర్ణయాలు తీసుకుంటే కొప్పడొద్దు. చేయనివ్వండి. ఇక్కడ మనం అనుసరించాల్సి ఒదల్లా ఇతరులకు ఇబ్బంది కలగనివ్వక పోతే చాలన్న సూత్రమే. కాబట్టి, కనీసం చిన్న చిన్న అంశాల్లోనైనా ఆ సౌలభ్యాన్ని వాళ్లకి ఇవ్వండి.

**తల్లిదండ్రులే ఆదర్శం...** బాల్యంలో పిల్లల మెదడు వేగంగా అభివృద్ధి చెందుతుంది. ఆ సమయంలో వాళ్ల ఎదుర్కొన్న పరిస్థితులు, అనుభవాలు వారి వ్యక్తిత్వ నిర్మాణంలో కీలకపాత్ర పోషిస్తాయి. పిల్లలు నేర్చుకునేదేమో మనల్ని.. అంటే తల్లిదండ్రులను చూసే. కాబట్టి వాళ్ల ఎదుట మీ ప్రవర్తన ఎలా ఉందో గమనించుకుంటూ ఉండాలి.

**తర్కంతో కూడిన క్రమశిక్షణ...** పిల్లల తప్పుచేసినప్పుడు దండించేస్తాం. బదులుగా సమస్య పరిష్కార మార్గాలు అన్వేషించేలా ప్రోత్సహించండి. స్వేచ్ఛగా ఆలోచించినప్పుడే తప్పొప్పులు గ్రహించగలుగుతారు. గుడ్డిగా ఎవరినీ అనుసరించరు.

**భావోద్వేగాల్లో...** పిల్లల మనసు మరీ సుకుమారం. పరిస్థితులకు వెంటనే ప్రతిస్పందిస్తారు. అలాంటి సమయాల్లోనే మనం వారికి స్థితప్రజ్ఞతను అలవరచు కునేలా చేయాలి. భావో ద్వేగాలు నియంత్రించుకునే నైపుణ్యాలు పెంపొందించాలి. అందుకు అవసరమైన సానుకూల వాతావరణాన్ని మనమే కల్పించాలి. ❑

## చెలి చిట్కా

దుస్తులపై కుంకుమ మరకలు పడితే.. ఆ ప్రాంతాన్ని ముందుగా చల్లని నీటితో తడ పండి. తర్వాత మొక్కజొన్న పిండితో రుద్ది కాసేపయ్యాక ఉతికేయండి.

# మహనీయుల వాక్కులు

శ్రీకృష్ణ పరమాత్మ అర్జుననకు గీతాజ్ఞానాన్ని బోధిస్తూ దానిని 'గుహ్యాతమం' అని 'రాజ విద్యారాజ గుహ్యాం' అని పేర్కొంటారు. అంటే అందరి బోధన ఎంతో లోతైనదని, నిఘంటువులకు అందేది కాదని తెలుస్తుంది. పైకి కనపడే అర్థం ఒకటైతే మరొక్క అర్థం అందులో దాగి ఉంటుంది. ఒకసారి రమణ మహర్షి వద్దకు ఒక వ్యక్తి వచ్చిన నమస్కరించి 'స్వామీ నేను మీ బోధవినుటకూ చాలా దూరం నుంచి వచ్చాను. దయచేసి నాకు ఆత్మ జ్ఞానాన్ని ప్రసాదించండి'. అని కోరాడటం. అప్పుడు మహర్షి ఆయనతో 'నాయనా! వచ్చిన త్రోవనే వెళ్ళు అన్నాడట. ఆ వ్యక్తి నిరాశతో పోతూ స్వామి వారి శిష్యునికి జరిగిన సంగతినంతా చెప్పాడట. అప్పుడు ఆ శిష్యుడు 'అయ్యా! మహర్షి నీకు గొప్ప ఉపదేశము చేశాడు. నీవు సచ్చిదానంత స్వరూపుడవు అవిద్యచే నీ స్వరూపమును వీడి చాలా దూరం వచ్చావు. దేహేంద్రియాదులు ఆత్మకాదని నిషేధించుచు వెను తిరిగి నీ స్వరూపమును నీవు గ్రహించవలెనన్నది మహర్షి మాటల సారాంశము' అని విశదీకరించ్చాడు.

తావోమతగురువు లావోట్జూ, తత్తవేత్త కన్‌ఫ్యూజియస్ ఇద్దరూ సమ కాలికులు లావోట్జూకు ఉండినది అనుభవంతో కూడిన జ్ఞానమైతే కన్‌ఫ్యూజియస్‌కు ఉండినది చింతనతో కల్గిన జ్ఞానం నది సమీపంలో ఒక గుహలో లావోట్జూ ఉండిన విషయం తెలిసి వెళ్ళి అతన్ని కలవాలని అనుకొన్నాడు కన్‌ఫ్యూజియస్. గుహలోకి వెళ్ళి నన్ను ఇప్పుడు ఏమి చేయమంటారు? అని ప్రశ్నించాడు. లోపలికి పో, చేతకాకపోతే బయటికి పో అని గద్దించాడు లావోట్జూ కన్‌ఫ్యూజియస్ అటు, ఇటు చూసి ఈ గుహయే చిన్నగది, ఇక లోపలికి పోవటమెలా అనుకొని బయటికి పారిపోయాడు. అంతర్ముఖుడివి కా అన్నది లావోట్జూ

**- రాచమడుగు శ్రీనివాసులు**

ఆధ్యాత్మికం

# నిద్ర పట్టడం లేదా?

మెనోపాజ్‌లో చాలామంది సమస్య.. నిద్ర పట్టకపోవడం ! ఆఫీసు, పిల్లల పెంపకం, సకాలంలో పనులు పూర్తవవేమోనన్న కంగారు వెరసి.. ముప్పైల్లోనూ కునుకు దూరమవుతోందనే వారెందరో? దీనికి పరిష్కారమేంటంటే హిప్నాటిజం అంటున్నారు నిపుణులు.. అదీ మీకు మీరే ప్రయత్నించాలంటున్నారు. అదెలాగంటే..

- విశ్రాంతినిచ్చే భంగిమలో పడుకోండి. ఒళ్లంతా సేదతీరుతున్నట్లుగా భావించాలి. ఆపై పూర్తిగా శ్వాస మీద దృష్టి నిలపాలి. శ్వాసప్రక్రియ విషయంలో 4-7-8 విధానాన్ని అనుసరించాలి. అంటే నాలుగు సెకన్ల పాటు దీర్ఘశ్వాస తీసుకొని ఏడు సెకన్లపాటు నిలిపి ఉంచాలి. ఆపై ఎనిమిది సెకన్లపాటు నెమ్మదిగా శ్వాస వదలాలి. ఇలా నాలుగైదుసార్లు చేయాలి.
- పచ్చదనంతో నిండిన ప్రకృతి ఒడిలోకి వెళుతున్నట్లుగానో, ప్రశాంతమైన సముద్రతీరానికో పర్వతాలున్న ప్రదేశానికో.. వెళుతున్నట్టుగా ఊహించుకోవాలి. బయట ఏ శబ్దాలనీ మీ దరికి రానివ్వొద్దు.
- 20-30 నిమిషాల్లో శరీరం కలలాంటి స్థితిలోకి వెళుతుంది. ఇప్పుడు మీకు వీరు ఏదైనా మెసేజ్.. ఉదాహరణకు 'నేను గాఢనిద్రలోకి జారుకుంటున్నా,' నేను ప్రశాంతంగా నిద్రపోతా' లాంటివిపదే పదే చెప్పుకోండి, మనసులో అది బలంగా నాటుకుపోతుంది.
- ఆపై కళ్ల తెరిచి పొట్టలోపలికి పోయేంతగా దీర్ఘశ్వాస తీసుకొని వదలాలి. మీకు మీరే ఈ ప్రక్రియంతా పూర్తిచేసుకున్నదుకు కృతజ్ఞతలు చెప్పుకోవాలి. కళ్ల తెరిచి గది మొత్తానీ ్న చూడండి. మళ్లీ కళ్ల మూసుకొని తెరవండి. ఆపై కళ్లు మూసుకొని నిద్రకు ప్రయత్నిస్తే సరి. నిద్ర సమస్యలున్నవారు దీనిని సరిగా తరచూ ప్రయత్నిస్తే.. రాబోయే రోజులో మంచి నిద్ర దరిచేరడం ఖాయం. ❑



# మధ్యప్రదేశ్‌లో బార్ షాపులు బంద్!



**భోపాల్, ఫిబ్రవరి 20:** మద్యం విక్రయాలు, వినియోగంపై విమర్శలు ఎదుర్కొం టున్న మధ్యప్రదేశ్ ప్రభుత్వం కీలకనిర్ణయం తీసుకుంది. నూతన మద్యం విధానానికి రాష్ట్ర కేబినెట్ ఆమోదముద్ర వేసింది. దీంతో రాష్ట్రంలో త్వరలోనే బార్ షాపులు మూతపడనున్నాయి. మంత్రివర్గ సమావేశంలో కొత్త విధానానికి ఆమోదం తెలిపినట్లు రాష్ట్ర హోంమంత్రి నరోత్తమ్ మిశ్రా వెల్లడించారు. ఈ నిర్ణంతో రాష్ట్రంలో మద్యం వినియోగం తగ్గుతుందన్నారు. ఈ కొత్త విధానం కింద రాష్ట్రంలో అన్ని బార్ షాపులు అహాటాలు మూసివేయనున్నట్లు మంత్రి నరోత్తమ్ మిశ్రా తెలిపారు. లిక్కర్ షాపుల్లో మద్యం విక్రయాలు మాత్రమే కొనసాగుతాయని, కూర్చుని మద్యం తాగేందుకు అనుమతినివ్వబోమని వెల్లడించారు. ఇక విద్యాసంస్థలు, గర్ల్స్ హాస్టళ్లు, ప్రార్థనా ప్రదేశాలకు 100 మీటర్లలోపు మద్యం దుకాణాలకు అనుమతి లేదన్నారు. ఇక మద్యం తాగి వాహనాలు నడిపే కేసుల్లో మరిన్ని కఠినచర్యలు తీసుకునేలా కొత్త విధానంలో మార్పులు తీసుకొచ్చినట్లు తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగాన్ని తగ్గించడంపై ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ దృష్టిసారించారు. 2010నుంచి రాష్ట్రంలో ఒక్క కొత్త మద్యం దుకాణాన్ని తెరవలేదు. నర్మదా సేవా యాత్ర సమయంలో 64 లిక్కర్ దుకాణాలను మూసివేశాం అని నరోత్తమ్ మిశ్రా తెలిపారు. రాష్ట్రంలో మద్యం వినియోగానికి వ్యతిరేకంగా బిజెపి సీనియర్ నేత ఉమాభారతి కొంతకాలంగా ఆందోళనలు చేస్తోన్న విషయం విదితమే. మద్యం విక్రయాలను క్రమబద్ధీకరించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

# ప్రమాదానికి ముందే తెగిపోయిన తీగలు

## మోర్బీ ఘటనపై సిట్ నివేదిక



**గాంధీనగర్, ఫిబ్రవరి 20:** గతేడాది గుజరాత్‌లోని మోర్బీ నగరంలో వేలాడే వంతెన కూలి 135 మంది మృతి చెందిన విషయం విదితమే. అయితే వంతెనకు చెందిన ఓ ప్రధాన కేబుల్‌లో దాదాపు సగం తీగలు తప్పుబట్టి ఉండడం, పాత సస్పెండర్‌లనే కొత్త వాటితో వెల్డింగ్ చేయడం వంటి ప్రధాన లోపాలు ప్రమాదానికి దారితీసినట్లు ప్రత్యేక దర్యాప్తు బృందం తన ప్రాథమిక దర్యాప్తులో గుర్తించింది. ప్రమాదానికి ముందే ఓ ప్రధాన తీగలోని దాదాపు సగం వైర్లు తెగిపోయినట్లు తెలుస్తోందని పేర్కొంది. గుజరాత్ ప్రభుత్వం నియమించిన ఐదుగురు సభ్యుల సిట్ నివేదికలను రాష్ట్ర పట్టణాభివృద్ధి శాఖ ఇటీవలే మోర్బీ మున్సిపాలిటీని అందచేసింది. 'ఀ1887 నాటి వంతెన రెండు ప్రధాన తీగల్లో నదికి ఎగువ వైపు కేబుల్ తెగిపోయి ప్రమాదం జరిగింది. వంతెన ప్రధాన కేబుళ్ల ఏడు ఉప తీగలు, అందులో ప్రతి తీగ మళ్లీ ఏడు ఉక్కువైర్లను కలిగి ఉన్నాయి. ఇలా మొత్తం 49 వైర్లతో కేబుల్‌ను రూపొందించారు. అయితే తెగిపోయిన కేబుల్‌లో 22 వైర్లు అప్పటికే తప్పు పట్టాయి. ప్రమాదానికి ముందే అవి తెగిపోయినట్లు తెలుస్తోంది. మిగతావి ప్రమాద సమయంలో ధ్వంసమయ్యాయి' అని సిట్ తన నివేదికలో పేర్కొంది. వంతెన పునరుద్ధరణ పనుల్లో భాగంగా పాత సస్పెండర్లను కొత్త వాటితో వెల్డింగ్ చేశారనీ, ఇదీ ప్రమాదానికి ఓ కారణమని తేల్చింది. ఈ రకమైన వంతెనల్లో ఒకటే సస్పెండర్‌ను వినియోగిస్తారని తెలిపింది. సిట్ నివేదిక ప్రకారం, కూలిపోయే సమయంలో వంతెనపై దాదాపు 300మంది వ్యక్తులు ఉన్నారు. ఇది వంతెన సామర్థ్యం కంటే చాలా ఎక్కువని పేర్కొంది. పైగా ప్లాట్‌ఫాంపై ఉన్న చెక్క పలకలను అల్యూమినియం ప్యానెళ్లతో మార్చడం కూడా ప్రమాదానికి ఓ కారణమని తెలిపింది. ఆ ప్యానెళ్ల కారణంగా వంతెన బరువు పెరిగిందని చెప్పింది. చెక్క పలకలు, ఉంటే ప్రాణనష్టం తక్కువగా ఉండేదని పేర్కొంది. వంతెన పునఃప్రారంభానికి ముందు నిర్మాణ, సామర్థ్య పరీక్షలు చేయలేదని ప్రస్తావించింది.

# భూకంప శిథిలాల క్రింద ప్రాణాలు..

## 13 రోజుల పాటు ఆ దంపతుల నరకయాతన

**అంకారా, ఫిబ్రవరి 20:** ఫిబ్రవరి 6న టర్కీలో సంభవించిన భూకంపం పెను విధ్వంసం సృష్టించింది. వేల సంఖ్యలో ప్రజల్ని సజీవ సమాధి చేసేసింది. భూకంప ధాటికి మరణించిన మృతుల సంఖ్య రోజు రోజుకు పెరుగుకుంటూ 50వేలకు చేరులో ఉంది. రోజులు గడుస్తున్నా కొద్దీ ప్రాణాలతో బయటపడే అవకాశాలు తగ్గిపోతున్నాయి. అయితే రెస్క్యూమిషన్ సమయంలో అనేక అద్భుతాలు జరుగుతాయి. ఎవరూ నమ్మలేని సంఘటనలు కొన్ని ఆశ్చర్యాన్ని కలిగిస్తాయి. భూకంపం సంభవించిన 13 రోజుల తర్వాత శిథిలాల మధ్య చిక్కుకుపోయిన భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. ఈ ఘటనలో తన బిడ్డను కోల్పోయినప్పటికీ దంపతులిద్దరూ ప్రాణాలతో బయటపడడం అందరినీ ఆశ్చర్య



పోయేలా చేసింది. భూకంపం వచ్చిన 13 రోజుల తర్వాత భార్యాభర్తలు సజీవంగా బయటపడ్డారు. మీడియా నివేదికల ప్రకారం, టర్కీ భూకంపం సంభవించిన 13రోజుల తర్వాత భూకంపం సంభవించిన 450గంటల తర్వాత, హెచ్ ప్రావిన్స్ రాజధాని అంటక్యాలో భర్త, భార్య వారి బిడ్డకు శిథిలాల కింద నుంచి తొలగించారు. వారిని సమీర్ మహ్మద్ అకర్ (49), అతని భార్య రక్త (40), వారి 12 యేళ్ల కుమారుడుగా గుర్తించారు. ముగ్గురినీ చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించగా, దంపతుల కుమారుడు మృతి చెందాడు. భార్యభర్తలకు వైద్యం అందిస్తున్నారు. ఇదిలా ఉండగా, అంటక్యా నగరంలో ఘనాకు చెందిన 31యేళ్ల సాకర్ ప్లేయర్ మృతదేహంకూడా శిథిలాల కింద గుర్తించారు. ఈ ఆటగాడి పేరు క్రిస్టియన్ అట్సు. అతను ఇంగ్లీష్ ప్రీమియర్ లీగ్ క్లబ్‌లు చెల్సియా, న్యూకాజిల్‌లకు ప్రాతినిధ్యంవహించాడు. అపార్ట్‌మెంట్ భవనం శిథిలాలనుంచి సెర్చ్ టీమ్‌లు అట్సు మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నాయని అట్సు మేనేజర్ తెలిపారు. ప్రస్తుతం అతనికి సంబంధించిన వస్తువుల సేకరణ కొనసాగుతుందని చెప్పారు.



# శివసేన వర్గపోరులో సుప్రీం కీలక తీర్పు

## ముగాంబోకు ఎంతో సంతోషం: ఉద్ధవ్‌థాక్రే



**ముంబై, ఫిబ్రవరి 20:** మహారాష్ట్రలో శివసేన వర్గాల మధ్య జరిగిన పోరులో సుప్రీంకోర్టు తాజాగా కీలక తీర్పు ప్రకటించింది. ఇందులో ఇన్నాళ్లు శివసేన అధినేతగా ఉన్న ఉద్ధవ్ థాక్రేను కాదని, ఎమ్మెల్యేల్ని తనవైపు తిప్పుకుని ముఖ్యమంత్రి అయిన ఏక్ నాథ్ షిండేను అధిపతిగా గుర్తిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అంతకంటే ముందే ఎన్నికల సంఘం సైతం షిండేకే శివసేన పేరు, పార్టీ చిహ్నం కేటాయిస్తూ నిర్ణయం తీసుకుంది. దీనిపై మరోసారి ఉద్ధవ్ మండిపడ్డారు. శివసేన పేరు, గుర్తు కేటాయింపు వివాదంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా పోషించిన పాత్రపై మహారాష్ట్ర మాజీ సిఎం ఉద్ధవ్ థాక్రే సోమవారం మండిపడ్డారు. మొగాంబో ఆశ తీరిందంటూ ఉద్ధవ్ వ్యాఖ్యానించారు. బాలీవుడ్ సినిమా మిస్టర్ ఇండియాలోని డైలాగ్ మొగాంబో ఖుష్ హువాని ఉద్ధవ్ గుర్తుచేశారు. 1993 ముంబై పేలుళ్ల సమయంలో శివసైనికులు ముంబైని రక్షించినప్పుడు ఇప్పుడు హిందుత్వం గురించి మాట్లాడే వారు ఎక్కడ ఉన్నారు, అడ్రస్ తెలియట్లేదని ఉద్ధవ్ వ్యంగంగా ప్రశ్నించారు. ఇప్పుడు వారు 56 అంగుళాల ఛాతీ (ప్రధాని మోడీ) గురించి గొప్పగా చెప్పుకుంటారని, ఆ 56 అంగుళాల ఛాతీ అప్పుడు ఎక్కడ ఉందని, చెమటలు పట్టాయి అంటూ మోడీని కూడా ఉద్ధవ్ చీల్చి చెండాడారు. ఒకప్పుడు ప్రజలు ర్యాలీల్లో మోడీ మాస్కులు ధరించగా, ఇప్పుడు బాలాసాహెబ్ థాక్రే ముసుగులో ఉన్న ప్రధాని మోడీయేనని, తన తండ్రి వారసత్వం కోసం బిజెపి, ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండేతో నెలల తరబడి సాగిన పోరాటాన్ని గుర్తుచేశారు. ఎన్నికల సంఘం తాజాగా షిండేకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఉద్ధవ్ సుప్రీంకోర్టులో సవాల్ చేశారు.

# కర్నాటకలో మహిళా ఉన్నతాధికారుల మధ్య 'ఫొటో'ల వివాదం


## ఐఎఎస్ అధికారిణి ఫోటోలను ఫేస్‌బుక్‌లో షేర్ చేసిన ఐపిఎస్

## గతంలో ముగ్గురు మగ అధికారులకు తనే షేర్ చేశారని ఐపిఎస్ ఆరోపణ



**బెంగళూర్, ఫిబ్రవరి 20:** కర్నాటకలో ఇద్దరు మహిళా ఉన్నతాధికారుల మధ్య వివాదం పలు ప్రశ్నలకు తావిస్తోంది. ఐఎఎస్ అధికారిణి రోహిణీ సింధూరికి చెందిన వ్యక్తిగత ఫోటోలను.. ఐపిఎస్ అధికారిణి డి.రూపా మౌద్గిల్ ఆదివారం సోషల్ మీడియాలో(ఫేస్‌బుక్‌లో) షేర్ చేశారు. ఆ ఫోటోలను 2021 నుంచి 2022 మధ్య ముగ్గురు పురుష ఐఎఎస్ అధికారులకు సింధూరి షేర్ చేశారని రూపా ఆరోపించారు. సింధూరి అలా తనఫోటోలను షేర్ చేయడం సర్వీస్ నిబంధనలకు విరుద్ధమని రూపా విమర్శించారు. దీనిపై తాను ముఖ్యమంత్రి బసవరాజ్ బొమ్మై, ప్రధాన కార్యదర్శి వందితశర్మకు ఫిర్యాదు చేశానని తెలిపారు.

తనపై రూపా చేసిన ఆరోపణలపై సింధూరి స్పందించారు. తనపై రూపా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని, వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని సింధూరి ఆగ్రహం వ్యక్తం చేశారు. 'నా పరువుకు భంగం కలిగించేందుకు ఆమె నా సోషల్ మీడియా, వాట్సాప్ స్టేటస్ స్క్రీన్‌షాట్లను సేకరించారు. నేను వాటిని కొందరికి పంపినట్లు ఆమె అంటున్నారు. ఆ వ్యక్తులెవరో చెప్పాలని కోరుతున్నాను. మానసిక ఆరోగ్యంఅనేది పెద్ద సమస్య. వైద్యుల సహకారంతో దానిని తగ్గించాల్సి ఉంటుంది. బాధ్యతాయుతమైన స్థానాల్లో ఉన్నవారు అలాంటి అనారోగ్యం బారిన పడితే..అది మరింత ప్రమాదకరం అని సింధూరి అన్నారు. ఇద్దరు మహిళా అధికారులు ఇలా బహిరంగంగా గొడవకు దిగడంపై కర్నాటకలోని బిజెపి ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. 'వారి ప్రవర్తనపై చర్యలు తీసుకుంటాం. వ్యక్తిగతంగా ఎలాంటి విరోధం ఉన్నా..మీడియా ముందు ఇలా ప్రవర్తించడం సరైంది కాదు అని ఆ రాష్ట్ర హోంమంత్రి అరగా జ్ఞానేంద్ర అన్నారు. ఈ వ్యవహారంపై సిఎంతోపాటు డిజిపితో చర్చించానని ఆయనతెలిపారు. ప్రస్తుతం 'రూపా కర్నాటక హస్తకళల అభివృద్ధిసంస్థకు మేనేజింగ్ డైరెక్టర్‌గా, సింధూరి. దేవాదాయ, ధర్మాదాయశాఖ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.




# అమెరికాలో మళ్లీ బెలూన్ కలకలం

**వాషింగ్టన్, ఫిబ్రవరి 20:** అగ్రదేశం అమెరికా గగనతలంలో అనుమానాస్పద వస్తువుల కదలికలు ఇంకా కొనసాగుతూపే ఉన్నాయి. తాజాగా పైలట్లు తెలుపు రంగులో ఉన్న బెలూన్‌ను చూసినట్లు వార్తలు వచ్చాయి. హవాయిలోని హోనొలులు తూర్పు వైపున సోమవారం దీనిని చూసినట్లు వారు తెలిపారు. ఇది 40 వేల నుంచి 50వేల అడుగుల ఎత్తులో ఉండొచ్చని అంచనా. అయితే తాజా ఘటనను ఎయిర్ ట్రాఫిక్ కంట్రోల్ లేక యుఎస్ అధికారులు మాత్రం ధ్రువీకరించలేదు. అలాగే ఇది ఎక్కడి నుంచి వచ్చింది? దీని వల్ల ప్రజలకు ఏదైనా ప్రమాదం ఉందా? అని ఇంకా తేలలేదు. అమెరికా గగనతలంలో ఇటీవల చైనాకు చెందిన ఓ గూఢచర్య బెలూన్‌ను కూల్చేసిన తర్వాత వరుసగా అనుమానాస్పద వస్తువులు కనిపించడం తీవ్ర కలకలం సృష్టించింది. పౌర విమానాల రాకపోకలకు ముప్పుగా భావించిన అగ్రరాజ్యం, అత్యాధునిక క్షిపణులు ఉపయోగించి వాటిని కూల్చేసింది. కానీ ఆ వస్తువులు ఏంటనే దానిపై ఇంతవరకూ ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా, బెలూన్ వ్యవహారంపై అమెరికా విదేశాంగమంత్రి ఆంటోనీ బ్లింకెన్ తాజాగా చైనా అగ్ర దౌత్యవేత్త వాంగ్ యీ కి హెచ్చరికలు చేశారు. ఇటువంటి బాధ్యతారాహిత్య చర్యలకు పునరావృతం చేయొద్దని స్పష్టం చేశారు. జర్మనీలో జరుగుతున్న మ్యూనిక్ సెక్యూరిటీ కాన్ఫరెన్స్ సందర్భంగా ఈ ఇద్దరు నేతలు సమావేశమయ్యారు.

# 67.87 కోట్లకు పెరిగిన కరోనా కేసులు

## 67.91 లక్షలకు చేరుకున్న మృతులు



**జెనీవా, ఫిబ్రవరి 20:** ప్రపంచదేశాల్లోకరోనా కేసులు రోజురోజుకూ పెరుగుతున్నాయి. సోమవారం నాటికి ప్రపంచవ్యాప్తంగా 67.87కోట్లమందికి కరోనా సోకి వారిలో 67.91 లక్షలమంది చనిపోయారు. మరో 40,901 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 65.14 కోట్లమందివరకూ ఉంటే మరో 2.05 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతోపోరాటంచేస్తున్నారు. యూరోప్ దేశాల్లో 24.58 కోట్లవరకూ కరోనకేసులునమోదుకాగా 20.14 లక్షల మరణాలు సంభవించాయి. మరో 6448 కేసుల్లో విషమపరిస్థితి ఉన్నట్లుతెలుస్తోంది. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.42 కోట్లమందికికరోనాసోకి వారిలో 16.07 లక్షలమంది చనిపోయారు. మరో 8032 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.94 కోట్లకుపైగా నమోదుకాగా మరో 31.88 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో 21.39 కోట్లవరకూ కరోనా కేసులునమోదుకాగా వారిలో 15.35 లక్షలమంది చనిపోయారు. మరో 15,594 మందిపరిస్థితి ఆందోళనగాఉంది. రికవరీలు 19.85కోట్లకుపైగా నమోదయితే మరో 1.39కోట్లమంది ఇప్పటికీ వైరస్‌తోపోరాటం చేస్తున్నారు. దక్షిణఅమెరికా దేశాల్లో మొత్తం కరోనా కేసులు 6.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 13.49 లక్షలమంది చనిపోయారు. మరో 10,209 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.61 కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,47,372 మందిపరిస్థితి ఆందోళనకరంగా ఉంది. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.28 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 2,58,562 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లకుపైగా నమోదుకాగా మరో 4,60,996 మంది ఇప్పటికీ మృత్యువుతోపోరాడుతున్నారు. 19 ద్వీపకల్పదేశాల్లో మొత్తం 1.39కోట్లవరకూ బాధితులుంటే వారిలో 25,968 మంది చనిపోయారు. రికవరీలు 1.38 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.19 లక్షల మంది ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతూ ఆసుపత్రుల్లో కొనసాగుతున్నారు.

# థాంక్యూ ఇండియా..టర్కీ అంబాసిడర్ ట్వీట్

**అంకారా, ఫిబ్రవరి 20:** భూకంపంతో అతలాకుతలమైన టర్కీని ఆదుకునేందుకు ముందుకొచ్చింది భారతదేశం. ఆపరేషన్ దోస్త్ పేరుతో సాయాన్ని పంపింది. సహాయక కార్యక్రమాల్లో ఎన్ డిఆర్‌ఎఫ్, ఇండియన్ ఆర్మీ పాలుపంచుకున్నాయి. ఆపదలో తమకు అండగా నిలిచినందుకు తాజాగా టర్కీ కృతజ్ఞతలు తెలిపింది. భారతదేశం చేసిన విలువైన సహాయం నిజంగా ప్రశంసనీయమని ఇండియాలో టర్కీ అంబాసిడర్ ఫిరాత్ సునేల్ కొనియాడారు. 'భారత ప్రభుత్వం మాదిరే, విశాల హృదయం ఉన్న భారతీయ ప్రజలు కూడా భూకంప ప్రాంతంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడానికి చేతులు కలిపారు. మీ విలువైన సహాయానికి మేము నిజంగా మీ అందరినీ అభినందిస్తున్నాము' అని సునేల్ ట్వీట్ చేశారు. అలానే ఇండియా నుంచి టర్కీకి వచ్చిన టన్నుల కొద్దీ సమగ్రికి సంబంధించిన విడియోను పోస్టు చేశారు. టర్కీ, సిరియాలో ఫిబ్రవరి 6న సంభవించిన పెను భూకంపం 44వేల మందిని బలి తీసుకుంది. రెండు దేశాల్లో ఊళ్లకు ఊళ్లే నేలమట్టమయ్యాయి. చాలా చోట్ల సహాయక చర్యలను నిలిపి వేశారు. భూకంపం సంభవించగానే తొలుత స్పందించిన దేశాల్లో ఇండియా ఒకటి. కేవలం ఆహారం, సరుకులు పంపండం మాత్రమే కాదు, భూకంప ప్రభా విత ప్రాంతాల్లో సాయానికి ఎన్ డిఆర్‌ఎఫ్ బృందాలను, ఆర్మీ సిబ్బందిని పం పింది. ఇండియన్ ఆర్మీ మహిళా జవానును ఓ టర్కీ మహిళ ప్రేమగా ముద్దా డుతున్న ఫోటో ఎన్నో మనసులను కలచివేసింది.

# అమెరికా, నాటో సైనిక స్థావరాల్ని ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తాం!

## అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం



**కాబూల్, ఫిబ్రవరి 20:** గతంలో తీవ్రవాద చర్యలకు పాల్పడిన తాలిబన్లు.. అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన తర్వాత అభివృద్ధి మార్గంలో పయనించాలని నిర్ణయించుకున్నట్లుగా అనిపిస్తోంది. తాజాగా అఫ్ఘానిస్థాన్‌లోని తాలిబన్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం అలాంటి ఊహాగానాలకు తావిస్తోంది. గతంలో నాటో, అమెరికా దళాలు సైనిక స్థావరాలుగా వాడుకున్న ప్రాంతాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా అభివృద్ధి చేస్తామని తాలిబన్ ప్రభుత్వం ప్రకటించింది.' విదేశీ సైనిక స్థావరాలను ప్రత్యేక ఆర్థిక మండళ్లుగా మార్చాలనే ఉద్దేశంతో వాణిజ్య, పరిశ్రమలశాఖ స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. మొదట కాబూల్ నగరం, ఉత్తర బాల్క్ ప్రావిన్స్‌ల్లోని స్థావరాలను ఆర్థిక మండళ్లుగా మార్చనున్నాం అని అఫ్ఘానిస్థాన్ ఉపప్రధాని ముల్లా అబ్దుల్‌ఘనీ బరాదర్ తెలిపారు. 2021లో అమెరికా, నాటో దళాలు వెళ్లిపోయిన తర్వాత నుంచి అఫ్ఘానిస్థాన్‌కు ఆర్థిక కష్టాలు తీవ్రమయ్యాయి. విదేశీ ఆర్థిక సాయం నిలిచిపోయింది. మరో వైపు తమ వద్ద ఉన్న అఫ్ఘానిస్థాన్ నిధుల్ని అమెరికా ఫ్రీజ్ చేసింది. దాంతో, తాలిబన్లు ఆదాయ మార్గాల కోసం వెతుకుతున్నారు.

ఆ క్రమంలోనే అమెరికా, నాటో సైనిక స్థావరాలపై ఓ ప్రణాళిక సిద్ధం చేస్తున్నామని గతేడాది డిసెంబర్‌లో ఆ దేశ వాణిజ్యమంత్రి వెల్లడించారు. అంతేగాక అఫ్ఘానిస్థాన్‌లో ఉన్న ట్రిలియన్ డాలర్ల విలువ చేసే సహజ సంపదను వెలికితీయడంపైనా తాలిబన్ ప్రభుత్వం దృష్టి సారించింది. అందుకోసం చైనాతో ఓ ఒప్పం ఔదం కూడా చేసుకుంది. తాము ఆర్థిక వ్యవస్థను వృద్ధి చేయడంపై దృష్టి పెట్టామని తాలిబన్ ప్రభుత్వం పేర్కొంది. స్వయం సమృద్ధితోపాటు విదేశీ పెట్టుబడులను ఆకర్షించాలనుకుంటున్నామని తెలిపింది. ఈ నేపథ్యంలో ఇస్లామిక్ స్టేట్ ఉగ్రవాద సంస్థ జరుపుతున్న దాడులపై ఆందోళన వ్యక్తం చేసింది.

# ఉత్తరకొరియా రెండోసారి క్షిపణి ప్రయోగాలు..

## దక్షిణ కొరియా ఆంక్షలు



**ప్యాంగ్యాంగ్, ఫిబ్రవరి 20:** ఉత్తర కొరియా కవ్వింపు చర్యలను ఆపడం లేదు. ఖం డాంతర క్షిపణిని పరీక్షించిన 48 గంటల్లోపే మరో రెండు స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణులను పరీక్షించింది. ఈ విషయాన్ని సోమవారం దక్షిణ కొరియా సైన్యం ధృవీకరించింది. అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధ విన్యాసాలు ముగిసిన మర్నాడే ఈ పరీక్ష జరగడం గమనార్హం. ఉత్తరకొరియా గుర్తు తెలియని క్షిపణిని సోమవారం ఉదయం తూర్పు సముద్రంలోకి ప్రయోగించింది అని దక్షిణ కొరియా జాయింట్ చీఫ్ ఆఫ్ స్టాఫ్ పేర్కొన్నారు. అది జపాన్ సముద్రంలో పడింది. జపాన్ ప్రధాని పుమియో కిషజదా ట్విట్టర్‌లో ఈ క్షిపణి ప్రయోగాలను ధృవీకరించారు. తమకు ఎటువంటి ముందస్తు హెచ్చరికలు లేకుండా ప్యాంగ్యాంగ్ ఈ క్షిపణులను ప్రయోగించినట్లు జపాన్ కోస్టు గార్డు పేర్కొంది. శనివారం కూడా ఉత్తరకొరియా ఓ ఖండాంతర క్షిపణి ప్రయోగిం చింది. ఇది దాదాపు 66 నిమిషాలు గాల్లో ప్రయాణించి జపాన్ ఎక్స్‌క్లూజివ్ ఎకనామిక్ జోన్‌లో పడింది. దీంతో ఆదివారం అమెరికా-దక్షిణ కొరియా సంయుక్త యుద్ధవిన్యాసాలు నిర్వహించాయి. అమెరికా స్ట్రాటజిక్ బాంబర్, స్టెల్త్‌ల యుద్ధ విమానాలు దీనిలో పాల్గొన్నాయి. ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలకు ప్రతిస్పందనగా మరిన్ని ఆంక్షలు విధిస్తున్నట్లు దక్షిణకొరియా ప్రకటించింది. మొత్తం నలుగురు వ్యక్తులు, ఐదు సంస్థలు వీటి పరిధిలోకి వస్తాయని పేర్కొంది. ఈ జాబితాలో దక్షిణాఫ్రికా పౌరుడు ఒకరు, సింగపూర్‌కు చెందిన రెండు నౌకాయాన సంస్థలు ఉన్నాయి. వీరు ఉత్తరకొరియా అణు కార్యక్రమానికి సహ కరిస్తున్నారని తెలిపింది. ఈ మేరకు దక్షిణ కొరియా విదేశీ వ్యవహారాల శాఖ సోమవారం ప్రకటన జారీచేసింది.

# బీహార్‌లో కీలక రాజకీయ పరిణామం

# జెడియుకు సీనియర్‌నేత ఉపేంద్ర కుష్వాహా రాజీనామా

## 'రాష్ట్రీయ లోక్ జనతాదళ్ పేరుతో కొత్త పార్టీ ప్రకటన



**పాట్నా, ఫిబ్రవరి 20:** బీహార్ రాజకీయాల్లో సోమవారం కీలక పరిణామం జరిగింది. కొంతకాలంగా బీహార్ సిఎం నితీశ్‌కుమార్ వ్యవహారశైలి పట్ల అసంతృప్తితో ఉన్న జెడియు సీనియర్ నేత ఉపేంద్ర కుష్వాహా ఆ పార్టీకి రాజీనామా చేశారు. మరోసారి సొంత పార్టీని ఏర్పాటు చేస్తున్నానని ప్రకటించారు. తాజాగా రాష్ట్రీయ లోక్ జనతాదళ్ అనే కొత్త పార్టీని ప్రకటించారు. కుష్వాహా గతంలోనూ రాష్ట్రీయ లోక్ సమతా పార్టీని స్థాపించి, ఆ పార్టీని 2021 మార్చిలో జెడియులో విలీనం చేశారన్నది గమనార్హం.

'ఇవాల్టి నుంచి కొత్త రాజకీయ ఇన్నింగ్స్ ప్రారంభిస్తున్నాం. కొద్దిమంది మినహా జెడియులోని ప్రతి ఒక్కరూ ఆందోళనగానే ఉన్నారు. ఎన్నికైన నా సహచర మిత్రులతో చర్చించి రాజీనామా నిర్ణయం తీసుకున్నాను. మొదట్లో నితీశ్ చాలా మంచిగా ఉండేవారు. కానీ, చివరికి ఆయన ఎంచుకున్న మార్గం ఆయనకే కాకుండా బీహార్‌కు కూడా చేటు చేయనున్నద్ధి అంటూ మీడియా ముందు కుష్వాహా వెల్లడించారు. కొత్తగా ఏర్పాటైన పార్టీకి తాను జాతీయ అధ్యక్షునిగా ఉంటానని తెలిపారు. జెడియు ద్వారా తనకు సంక్రమించిన ఎంఎల్‌సి పదవికి కూడా రాజీనామా చేస్తున్నానని ఆయన ప్రకటించారు. కర్పూరీఠాకూర్ వారసత్వాన్ని ముందుకు తీసుకెళ్తానన్నారు.

ఆర్‌జెడి నేత తేజస్వీయాదవ్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టినప్పటి నుంచి నితీశ్ పట్ల కుష్వాహా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది. కుష్వాహాకు ఉపముఖ్యమంత్రి పదవి ఇవ్వనున్నట్లు ఆయన వర్గీయులు ప్రచారం చేయడం, అలాంటి దేమీలేదని నితీశ్ తేల్చి చెప్పడంతో విభేదాలు తలెత్తినట్లు భావిస్తున్నారు. ఇటీవల ఢిల్లీకి వైద్య పరీక్షల కోసం వెళ్లిన కుష్వాహా అక్కడ కొందరు బిజెపి నేతలతో సమావేశమైన ఫోటో బయటకు వచ్చింది. దాంతో, నితీశ్‌తో ఆయనకు విభేదాలు మరింత ముదిరాయి. పార్టీ క్రమశిక్షణకు ఎవరూ అతీతులు కారని నితీశ్ వ్యాఖ్యానించడం..తనను సమావేశాలకు పిలవడం లేదని కుష్వాహా బహిరంగంగా చెప్పడం ఇటీవలి పరిణామాలు. ఈ నేపథ్యంలోనే కుష్వాహా జెడియుకు రాజీనామా చేసి కొత్త పార్టీని ప్రకటించడం గమనార్హం.

# ఒక్కరోజులో కరోనా కేసులు 119, మృతులు జీరో

## దేశంలో మొత్తం బాధితులు 4,46,85,037

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఫిబ్రవరి20:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 119 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,85,037 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,52,360 మంది కోలుకోగా 1916 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటివరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,761కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,37,398కి చేరగా, 79,88,870 మంది వరకు కోలుకున్నారు. 1,48,421మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,30,375కి చేరింది. అందులో 67,57,546మంది కోలుకున్నారు. 71,581మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,73,427 చేరింది. అందులో 40,32,930మంది కోలుకున్నారు. 40,310 మంది మరణించారు. తమిళనాడులో కరోనా బాధితుల సంఖ్య35,94,772కి చేరింది. అందులో 35,56,679 మంది కోలుకున్నారు. 38,049 మంది మరణించారు.

# ప్రత్యక్షమైన జాక్‌మా!



**చైనా, ఫిబ్రవరి 20:** చైనాకు చెందిన టాప్ బిలియనీర్, అలీబాబా గ్రూప్ సహ వ్యవస్థాపకుడు జాక్‌మా ఆస్ట్రేలియాలో ప్రత్యక్షమయ్యారు. కొన్ని నెలల క్రితం చైనా నుంచి అదృశ్యమైన ఆయన మెల్‌బోర్న్‌లోని ఒక హోటల్‌లో కనిపిం చాడని, కొన్ని రోజుల పాటు ఆదేశంలోనే జాక్‌మా గడిపినట్లు చైనాకు చెందిన ఒక మీడియా సంస్థ పేర్కొంది. అయితే దీన్ని బ్లూమ్‌బర్గ్ ధ్రువీకరించడం లేదు. ఆస్ట్రేలియాలో జాక్‌మా జాడపై స్పష్టత లేకనప్పనటికీ, ఆయనకు ఆస్ట్రేలియాతో విడదీయరాని సంబంధం ఉంది. అక్కడి మోర్లీ కుటుంబానికి మా సన్నిహితంగా ఉండేవారు. 1980ప్రాంతంలో న్యూసౌత్ వేల్స్‌లోని న్యూకాజిల్‌ను సందర్శించడానికి ఆయన టీనేజ్‌లో ఉన్నప్పుడు వచ్చారు. ఈ సమయంలో మెంటర్‌గా ఉంటూ జాక్‌మా భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు మోర్లీ కృషిచేశారు. అందుకే 2017లో దివంగత కెన్ మోర్లీ పేరు మీద 20 మిలియన్ డాలర్లతో యూనివర్శిటీ స్కాలర్‌షిప్ ఫండ్‌ను జాక్‌మా ఏర్పాటు చేశారు. జాక్‌మా థాయ్‌లాండ్ వెళ్లే ముందు జపాన్‌లోని టోక్యోతో పాటు ఇతర ప్రాంతాల్లో గడిపారు. ముయే థాయ్‌బాక్సింగ్ మ్యాచ్‌లోనూ 'మా' పాల్గొన్నట్లు కథనాలు వెలువడ్డాయి.



## శ్రీవారి సేవలో నీతిఆయోగ్ సభ్యుడు రమేష్‌చందు

**తిరుమల,ఫిబ్రవరి 20ప్రభాతవార్తప్రతినిధి:** ఢిల్లీ నీతిఆయోగ్‌సభ్యుడు రమేష్‌చందు సోమవారం ఉదయం కలియుగవైకుంఠవాసుడు శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. ఉదయం విఐపిబ్రేక్ దర్శన సమయం లోఆలయంలోనికి చేరుకుని మూలవిరాట్టునుదర్శించుకుని స్వామివారితీర్థప్రసాదాలు అందుకున్నారు.

# ర్యాగింగ్ భూతానికి విద్యార్థి బలి

● మా బిడ్డ మృతికి కారణమైన వారిని కఠినంగా శిక్షించాలి ● విద్యార్థి తల్లిదండ్రుల ఆర్తనాదాలతో దద్దరిల్లిన ఏరియా వైద్యశాల ● భారీగా పోలీస్ బలగాల మోహరింపు

**నెల్లూరు (కావలి రూరల్,) ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** ర్యాగింగ్ భూతానికి మరో విద్యార్థి బలైన సంఘటన శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలో తీవ్ర సంచలనం సృష్టించింది. ఈ నెల 18వ తేదిన కావలి రైల్వే స్టేషన్ సమీపాన రైలు పట్టాలపై గుర్తు తెలియని మృతదేహాన్ని రైల్వే పోలీసులు గుర్తించారు. కాగా ఈ మృతదేహం బోగోలు మండలం కడనూతలలోని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో సిఎస్‌ఇ ద్వితీయ సంవత్సరం చదువుతున్న తేలపూల ప్రదీప్(20)గా గుర్తించారు. ఈ విద్యార్ది స్వగ్రామం శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం శంకరనగరం. విద్యార్థి ప్రదీప్ మృతదేహానికి సోమవారం కావలి ఏరియా వైద్యశాలలో పోస్టుమార్టమ్ నిర్వహించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న ప్రదీప్ తల్లిదండ్రులు కుమారి, పెంచలయ్య, బంధువులు భారీ స్థాయిలో కావలి ఏరియా వైద్యశాలకు తరలివచ్చారు. ప్రదీప్ మృతదేహం చూసి బోరున విలపించారు. ఈ సందర్భంగా ప్రదీప్ తల్లిదండ్రులు కుమారి, పెంచలయ్యలు మాట్లాడారు. మా కుమారుడు ప్రదీప్ ఆర్‌ఆస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో చదువుతున్నాడన్నారు. కళాశాల హాస్టల్‌లో వుంటున్న సమయంలో విద్యార్థులు లక్ష్మణ్, ఓబుల్‌రెడ్డిలు ర్యాగింగ్ చేస్తూ అసభ్యకరంగా ప్రవర్తించేవారని తమ కుమారుడు చెప్పేవాడన్నారు. దీంతో తమ కుమారుడు ఇబ్బందులకు గురవడంతో హాస్టల్ మానిపించి కావలిలో వుంటున్న మా చెల్లెలు దగ్గరకు పంపామన్నారు. అక్కడే వుండి పరీక్షలు రాయమని చెప్పడం కూడా జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో హాస్టల్ విద్యార్థుల నుండి ఫోన్ రావడంతో ప్రదీప్ వెళ్లాడన్నారు. అప్పటి నుండి ప్రదీప్ ఫోన్ చేయలేదన్నారు. ఆ తర్వాత మీ కుమారుడు చనిపోయాడని సమాచారం అందిందన్నారు. తమ కుమారుడు చనిపోవడానికి కారణం ర్యాగింగే కారణమని ఆరోపించారు. ర్యాగింగ్‌కు పాల్పడిన విద్యార్థులు లక్ష్మణ్, ఓబుల్‌రెడ్డిలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. అనంతరం



ప్రదీప్(ఫైల్),విద్యార్థి కుటుంబ సభ్యులతో మాట్లాడుతున్న డిఎస్పీ, కళాశాల ప్రిన్సిపాల్

కుమారుడి ప్రదీప్ మృతదేహాన్ని తీసుకొని ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాలకు బయలుదేరారు. అక్కడే వున్న కావలి డిఎస్పీ వెంకట రమణ, కావలి, కావలి రూరల్, ఉదయగిరి సర్కిల్ ఇన్స్‌పెక్టర్లు, రైల్వే పోలీసులు వారిని కట్టడి చేశారు. ఇంత జరిగినా కళాశాల వారు కనీసం విచారించలేదని వాపోయారు. కళాశాల వద్దే తేల్చుకుందామని బయలుదేరితే పోలీసులు అడ్డకోవడమేమటని మండిపడ్డారు. కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి కళాశాల కాబట్టే మమ్మల్ని వెళ్ళనీయకుండా అడ్డుకోవడం ఎంతవరకు సమంజసమని పోలీసులను ప్రశ్నించారు. కావలి డిఎస్పీ వెంకట రమణకల్పించుకొనికళాశాల ప్రిన్సిపాల్‌ని పిలిపిస్తున్నామని చెప్పారు. కళాశాల ప్రిన్సిపాల్ వైద్యశాలకు వచ్చారు. డిఎస్పీ, కళాశాల ప్రిన్సిపాల్ వారితో చర్చించారు. దీంతో వారు శాంతించారు.

**మా కళాశాలలో ర్యాగింగ్ లేదు:** ప్రిన్సిపాల్ తమ కళాశాలలో ర్యాగింగ్ లేదని ఆర్‌ఎస్‌ఆర్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వీర నారాయణరెడ్డి తెలిపారు. తమ కళాశాలలో చదువుతున్న ప్రదీప్ మృతి చెందడం ఎంతో బాధాకరమని తెలిపారు. ప్రతి విద్యార్థుడ్ని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే బయటకు పంపుతామని తెలిపారు. సిసి కెమెరాలు పనిచేస్తున్నాయన్నారు. అయితే మృతుడి తల్లిదండ్రులు అనుమానిస్తున్న విద్యార్థుల్ని విచారిస్తామన్నారు. ర్యాగింగ్ చేసినట్లు తేలితే చర్యలు తీసుకుంటామని చెప్పారు.

**విచారించి న్యాయం చేస్తాం : కావలి డిఎస్పీ**

విద్యార్థి ప్రదీప్ మృతి కేసు రైల్వే పోలీసుల పరిధిలో వుందని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. ఆ కేసు మా పరిధిలోకి బదిలీ అయితే విచారణ చేపడతామని తెలిపారు. ప్రదీప్‌కు పరిచయం వున్న వారిని విచారిస్తామన్నారు. విచారణలో తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు చేశారు.

## కాలుష్యంపై అధ్యయన కమిటీ ఏర్పాటు చేయాలి



కాలుష్యాన్ని సృష్టిస్తున్న కర్మాగారాలపై చర్యలు తీసుకోవాలని స్పందన కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేస్తున్న సామాజిక కార్యకర్త శ్రీనివాసులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** రోజు రోజుకు పెరిగిపోతున్న వాయు, జల కాలుష్యం కారణంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట ప్రాంతం విపత్తు భూభాగంగా మారిపోయే పరిస్థితులు ఉత్పన్నం అవుతున్నాయని, భయాందోళనలు కలిగిస్తూ ఉపద్రవంగా మారుతున్న కాలుష్యంపై అధ్యయన కమిటీ ఏర్పాటుచెయ్యాలని ప్రజలు గళం విప్పుతున్నారు. మండల కేంద్రమైన చిల్లకల్లు ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో సామాజిక కార్యకర్త మెటికల శ్రీనివాసులు ఈమేరకు కాలుష్య సమస్యపై ఎంపిడిఓ టి జయచంద్ర గాంధీ, రెవిన్యూ అధికారి నాగరాజుకు ఫిర్యాదు అందజేశారు. సిమెంట్, రసాయన కర్మాగారాల కారణంగా వాయు కాలుష్యంతోపాటు భూగర్భ జలాలు విషపూరితంగా మారుతున్నాయని, ఇప్పటికే ఆటోనగర్ ప్రాంతంలో బోరు పంపుల నుండి కెమికల్ నీరు వస్తుండటంతో సమీప నివాసిత ప్రాంతవాసులు బోరు పంపులను ఉపయోగించటంలేదని పేర్కొన్నారు. ప్రజలకు, పశు పక్షాదులకు హాని కలిగిస్తూ ఆరోగ్యం, ఆయుష్షు కబళిస్తున్న ఫ్యాక్టరీలు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నాయని, నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫ్యాక్టరీలపై అధికారులు తక్షణంచర్యలు తీసుకోవాలని కోరారు. జగ్గయ్యపేట ప్రాంతంలో నెలకున్న కాలుష్యంపై ప్రభుత్వం ఒక ప్రత్యేక అధ్యయన, సర్వే కమిటీనిఏర్పాటుచేయాలని జరుగుతున్న నష్టాల గురించి ప్రజలకు బహిర్గతం చెయ్యాలని కోరారు.

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరణ

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర నూతన వస్త్రాలను బహూకరించారు. చైర్మన్ రాఘవేంద్ర తన సోదరుని వివాహం పురస్కరించుకుని ఈసేవా కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ ఉదయభాను చేతుల మీదుగా ప్రారంభించారు.

**జగ్గయ్యపేటలో మహిళలకు రాష్ట్రస్థాయిలో కబడ్డీ పోటీలు:** జగ్గయ్యపేట పట్టణంలోని ఎస్‌జిఎస్ కళాశాల ప్రాంగణంలో మహిళలకు కబడ్డీ పోటీలను ఈనెల 27, 28 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు ప్రభుత్వవిప్ ఉదయభాను వెల్లడించారు. గ్రామీణ ప్రాంతాల్లోని మహిళలకు క్రీడలను ప్రోత్సహించేందుకు చేపట్టిన ఈటోర్నమెంట్స్‌ను ఈనెల 27వ తేదీన రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత ప్రారంభిస్తారన్నారు. పోటీలు సాయంత్రం గం.5ల నుండి రాత్రి గం.9ల వరకు ఫ్లడ్‌లైట్ల వెలుగులో జరుగుతాయని, మార్చి 1వ తేదీన ముగింపు కార్యక్రమానికి రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక యువజన శాఖ మంత్రి ఆర్‌కె రోజా విచ్చేస్తారని తెలిపారు. గత మూడు దశాబ్దాలుగా తన దివంగత సోదరుడు సామినేని వెంకట మల్లిఖార్జున ప్రసాదు (ఎస్‌విఎం ప్రసాదు) మెమోరియల్ టోర్నమెంట్స్ పేరుతో క్రీడలు నిర్వహిస్తున్నామన్నారు. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 13 మహిళా కబడ్డీజట్లు ఆహ్వానంపై ఈపోటీల్లో పాల్గొంటున్నాయని, క్రీడాకారులకు భోజన, వసతి సౌకర్యాలను కల్పించామని తెలిపారు. విజేతలకు ప్రథమ బహుమతిగా రూ.1లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50వేలు, చతుర్థబహుమతిగా రూ.25 వేలు వంతున బహూకరించనున్నట్లు తెలిపారు. కాగా కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకరరావు, కోచ్ గంటా వెంకటేశ్వర్లు తదితర వైసిపి నాయకులు పాల్గొన్నారు.



మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు నూతన వస్త్రాలు బహూకరిస్తున్న ప్రభుత్వవిప్, జగ్గయ్యపేట ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను, మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర

## బాలల రక్షణ చట్టాలపై రాష్ట్రస్థాయి శిక్షణ తరగతులు

**గుంటూరు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ప్రతినిధి:** బాలల రక్షణకై చట్టబద్ధంగా ఏర్పాటుచేసిన వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులకు రెండు రోజుల బాలల రక్షణకై ఉద్దేశించబడిన చట్టాలు, విధి విధానాలు, నిర్దేశకాలు అమలులో ఎదురయ్యే ఇబ్బందులు, సందేహాలు, సమన్వయల లోపాలు,



సోమవారం గుంటూరులో శిక్షణా కార్యక్రమాన్నిప్రారంభించిన రాష్ట్ర మహిళాభివృద్ధి, శిశు సంక్షేమశాఖ ముఖ్య కార్యదర్శి ముద్దాడ రవిచంద్ర

రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రామన్ని మహిళాభివృద్ధి, శిశుసంక్షేమశాఖసంచాలకులు, గుంటూరు ఆధ్వర్యంలో సోమవారం ప్రారంభించారు.. స్థానిక నగరంపాలెంలోని రెవెన్యూ కళ్యాణ మండపంలో జరిగిన కార్యక్రమంలో రాష్ట్రంలోని 26 జిల్లాల్లో బాలల రక్షణకై పనిచేస్తున్న జిల్లా స్థాయి అధికారులు, జిల్లాస్త్రీ, బాలల సంక్షేమం, సాధికారత అధికారిణిలు, జిల్లా బాలల పరిరక్షణా విభాగం అధికారులు, బాలల సంక్షేమ సమితిలు, బాలల న్యాయమండలి సభ్యులు, ప్రత్యక్ష దత్తత సంస్థల నిర్వాహకులు, వన్‌స్టాప్‌కేంద్రాల నిర్వాహకులు తదితరులుపాల్గొన్నారు. ఈసందర్భంగా వివిధస్థాయి అధికారులు, సిబ్బంది పాత్ర, బాలల న్యా చట్టం, మిషన వాత్సల్య పథకం, పరిహార పథకం, బాలలపై లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం, చట్టంతో విబేధింపబడిన బాలల పునరావాసం, బాలల్లోమత్తు పదార్థాల వాడకం నివారణ చర్యలు, అక్రమ రవాణా నిరోధక చర్యలువంటి అంశాలపై సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు.. ఈ శిక్షణా కార్యక్రమంలో మహిళాభివృద్ధి, శిశుసంక్షేమ శాఖకుచెందిన జిల్లా అధికారులు, ఆ శాఖకు చెందిన వివిధ కమిటీల చైర్‌పర్సన్లు, సభ్యులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా రథోత్సవం

**ఒంగోలు, ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకాశం జిల్లా త్రిపురాంతకేశ్వరుని సహిత పార్వతీదేవిలా రథోత్సవం కన్నుల పండువగా జరిగింది. సోమవారం సాయంత్రం 4గంటల సమయంలో కుమారగిరిపై నుండి త్రిపురాంతకేశ్వరుని పార్వతి దేవి అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. ముందుగా ఘంటసాల వద్ద బలిహారణ తదితర పూజా కార్యక్రమంలో వేద పండితులు పూరి చేసి రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆధ్వర్యంలో రథాన్ని



ముందుకు నడిపించారు. అడుగడుగున భక్తులు స్వామివారిని దర్శించుకుంటూ శంభో శంకర అంటూ రథాన్ని భక్తజనం పోటీలు పడి ముందుకు లాగారు. రథంపై ఉన్న పూజారులు భక్తులు స్వామివార్లకు పూజలు చేస్తూ ప్రధాన వీధుల్లో ముందుకు సాగించారు. రథం వెంట భక్తజనం కోలాహలంగా పాల్గొన్నారు. కోరిన కోర్కెలు తీరుతాయని భక్తులు విశ్వాసంతో రథాన్ని లాగేందుకు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసు శాఖ చర్యలు చేపట్టింది. మూడు రోజుల పాటు జరిగిన మహాశివరాత్రి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు రథోత్సవంతో ముగిసింది.

## ఎన్‌టిఆర్‌జిల్లా హెచ్‌ఆర్‌పిసిపి అధ్యక్షురాలిగా రాధ ఎన్నిక



హెచ్‌ఆర్‌పిసిపి ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షురాలిగా ఎన్నికైన రాధకు నియామక పత్రం అందజేస్తున్న నాయకులు

**జగ్గయ్యపేట, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త :** ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణానికి చెందిన సీనియర్ సిటిజన్ పోలంపల్లి రాధ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కౌన్సిల్ ఆఫ్ పీపుల్స్ (హెచ్‌ఆర్‌పిసిసిపి) ఎన్‌టిఆర్‌జిల్లా అధ్యక్షురాలిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. జగ్గయ్యపేట బిసి సామాజిక భవనం సమీపంలో జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హెచ్‌ఆర్‌పిసిపి వ్యవస్థాపకులు, చైర్మన్ డాక్టర్ జికె బాబు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాధ మాట్లాడుతూ తనకు పదవి కల్పించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సమాజంలో న్యాయం కోరి వచ్చిన వారికి తన వంతు సహాయం అందిస్తానని, ఫ్యామ్లీ కౌన్సిలింగ్ ఇస్తామని పేర్కొన్నారు. ఈసందర్భంగా పలువురు నాయకులు రాధను అభినందించారు. కార్యక్రమంలో నాయకులు అంగడాల పూర్ణచంద్రరావు, పెంటి శ్రీనివాసరావు, దేవర కొండ శ్రీనివాస్, వెంకట్, శ్రీనివాసగౌడ్, మున్వర, అనపర్తి పద్మ, వి నాగమ్మ, వి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

**జాతీయ స్థాయి క్రీడాకారిణి మల్లికకు వితరణ:** పవర్‌లిఫ్టింగ్ పోటీల్లో జాతీయస్థాయిలో పతకాలు సాధించి జమ్ము, కాశ్మీర్‌కు వెళ్తున్న జగ్గయ్యపేట క్రీడాకారిణి పోతన ప్రవల్లికను అభినందిస్తూ శ్రీకృష్ణదేవరాయసేవాసమితి నాయకులు రూ.20 వేల నగదు బహూకరించారు. ఎన్‌కెడి ఆర్ కార్యాలయంలో జరిగిన ఈకార్యక్రమంలో కాపు సేవా సమితి అధ్యక్షులు యలమంచి నాగ రాజేంద్రప్రసాదు, ప్రధాన కార్యదర్శి ముత్యాల శేషగిరి రావు (శేషు), నాయకులు కామిశెట్టి అమర్‌నాధ్, జివి మహేష్, పి సత్యశ్రీనివాస రావు, సలాది సూర్యనారాయణ, వట్టెం మనోహర్, చిట్టిపోతుల సత్యనారాయణ, గంధం శేషగిరిరావు, సిహెచ్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు

## పారదర్శకత కోసమే స్మార్ట్ మీటర్ల ఏర్పాటు

### ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ నాగార్జునరెడ్డి

**తిరుపతి ప్రెస్‌క్లబ్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:** విద్యుత్ పంపిణీ వ్యవస్థలో పారదక్శకత కోసమే ప్రభుత్వం వ్యవసాయ మోటార్లకు స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేస్తోందని ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రిసిటీ రెగ్యులేటరీ కమిషన్(ఏపిఇఆర్‌సి) చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి స్పష్టం చేశారు. సోమవారం ప్రభుత్వం వసూలు చేయడం లేదని స్పష్టం చేశారు. స్మార్ట్ మీటర్లకయ్యే ఖర్చు సైతం రైతులపైన భారం పడకుండా ప్రభుత్వమే భరిస్తుందని తెలిపారు. అలాగే 30 సంవత్సరాల పాటు రైతులకు ఉచితంగా విద్యుత్తును సరఫరా చేసేందుకు 'సెకీ' ద్వారా ఒప్పందం కుదుర్చుకోవడం




సమావేశంలో మాట్లాడుతున్న ఎపిఇఆర్‌సి చైర్మన్ జస్టిస్ సివి.నాగార్జునరెడ్డి

స్థానిక ఏపిఎస్‌పిడిసిఎల్ కార్పొరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార అంశంపై చర్చ జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై తుది నిర్ణయం తీసుకోవాల్సి ఉందన్నారు. స్మార్ట్ మీటర్ల ఏర్పాటుపై రైతులకు ఎలాంటి అపోహలు వద్దన్నారు. ముఖ్యంగా రైతుల నుండి ఎటువంటి విద్యుత్ ఛార్జీలను జరిగిందన్నారు. తాజాగా విద్యుత్ ఛార్జీల ప్రతిపాదనలపై బహిరంగ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం ఆన్‌లైన్ ద్వారా నిర్వహించడంతో, రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 75 కేంద్రాల నుండి వినియోగదారులు ఈ కార్యక్రమంలో పాల్గొని, తమ అమూల్యమైన సలహాలు, సూచనలు తెలియచేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ఏపిఇఆర్‌సి సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.రాజగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఐఫోన్ ఆర్డర్ చేసి డబ్బుల్లేక డెలివరీ బాయ్ హత్య

**బెంగళూరు, ఫిబ్రవరి20:** కర్ణాటకలో దారుణ ఘటన చోటు చేసుకుంది. ఐఫోన్ కోసం ఓ వ్యక్తి డెలివరీ ఏజెంట్ ప్రాణాలు తీశాడు. ఆ తర్వాత మృతదేహాన్ని నాలుగురోజులు బాత్‌రూమ్‌లో దాచిపెట్టాడు. ఫిబ్రవరి 7వ తేదీన చోటుచేసుకున్న ఈ ఘోర ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన ప్రకారం కర్ణాటకలోని హసన్ జిల్లాకు చెందిన హేమంత్ దత్త అనే వ్యక్తి తన వద్ద డబ్బు లేకపోయినా ఆన్‌లైన్‌లో రూ.46వేలకు సెకండ్ హ్యాండ్



ఐఫోన్ బుక్ చేసుకున్నాడు. ఫిబ్రవరి 7న డెలివరీ బాయ్ ఫోన్‌ను హేమంత్ ఇంటికి డెలివరి చేశాడు. అయితే డబ్బులు ఇవ్వకముందే సెల్‌ఫోన్ డబ్బాను తెరిచి చూపించాలని కోరాడు. డబ్బులు ఇస్తేనే ఫోన్ డెలివరీ చేస్తానని బాయ్ తేల్చి చెప్పాడు. దీంతో తనవద్ద డబ్బులు లేవని కాసేపు ఇంట్లో కూర్చుంటే తీసుకొస్తానని డెలివరీ ఏజెంట్‌ను నమ్మించాడు. ఆ మాటలు నమ్మి ఇంట్లోకి వచ్చిన డెలివరీ బాయ్‌ను హేమంత్ కత్తితో పలుమార్లు విచక్షణా రహితంగా పొడిచాడు. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. ఆ తర్వాతహత్యను దాచేందుకు హేమంత్ ప్రయత్నించాడు. నాలుగు రోజలు శవాన్ని ఇంట్లోనే బాత్‌రూం లో దాచిపెట్టాడు. మృతదేహం వాసన రావడంతో గోనెసంచిలో దాచి, బైక్‌పై సమీపంలోని రైల్వే ట్రాక్ వద్దకు తీసుకెళ్లాడు. అక్కడ పెట్రోల్ పోసి మృతదేహానికి నిప్పంటించాడు. అయితే నాలుగు రోజులుగా డెలివరీ బాయ్ కనిపించకపోవడంతో అతడి సోదరుడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టగా హత్య ఘటన వెలుగులోకి వచ్చింది. కాల్‌డేటా, సిసిటివి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు నిందితుడు హేమంత్ దత్తను అరెస్టు చేశారు. డెలివరీ బాయ్ మృతదేహాన్ని తీసుకుని నిందితులు బైక్‌పై వెళుతున్న దృశ్యాలు సిసిటివిలో కనిపించినట్లు పోలీసులు తెలిపారు.

## నీతి ఆయోగ్ నూతన సిఇఒగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బివిఆర్ సుబ్రహ్మణ్యం

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** నీతి ఆయోగ్ సిఇఒగా రిటైర్డ్ ఐఎఎస్ అధికారి బివిఆర్ సుబ్రహ్మణ్యంను కేంద్రం నియమించింది. క్యాబినెట్ కమిటీ ఆన్ అపాయింట్‌మెంట్స్ సోమవారం ఈ విషయాన్ని వెల్లడించింది. వాణిజ్యశాఖ మాజీ కార్యదర్శియైన సుబ్రహ్మణ్యం నీతిఆయోగ్ సిఇఒగా బాధ్యతలు స్వీకరించిననాటినుంచి రెండేళ్లపాటు ఆ పదవిలో ఉండనున్నారు. ప్రస్తుతం సిఇఒగా ఉన్న పరమేశ్వరన్ అయ్యర్ ప్రపంచ బ్యాంక్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా వెళ్తున్నారు. వాషింగ్టన్‌లోని ప్రపంచ బ్యాంక్ కేంద్ర కార్యాలయంలో మూడేళ్ల పాటు పరమేశ్వరన్ ఆపదవిలో పనిచేయనున్నారు. దాంతో, నీతి ఆయోగ్ సిఇఒ పదవికి సుబ్రహ్మణ్యంను ఎంపిక చేశారు.



## బిసిల ఆత్మగౌరవాన్ని నిలబెట్టిన సిఎం జగన్
### ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి

**మంగళగిరి, ఫిబ్రవరి 20,ప్రభాతవార్త :** వైసీపీ ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాలో బలహీన వర్గాలకు అత్యధిక ప్రాధాన్యమిచ్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి బీసీల ఆత్మగౌరవాన్ని మరోమారు నిలబెట్టారని ఆప్కో చైర్మన్ గంజి చిరంజీవి అన్నారు. ఎమ్మెల్సీ అభ్యర్థుల జాబితాపై చిరంజీవి స్పందిస్తూ దేశచరిత్రలో ఏ ముఖ్య మంత్రి చేయని విధంగా 18పదవులకు గాను 11స్థానాలను బీసీలకు, 2స్థానాలను ఎస్సీలకు, ఒక స్థానాన్ని ఎస్టీలకు కేటాయించి వెనుకబడిన వర్గాల సంక్షేమంపై తనకు ఉన్న చిత్తశుద్ధి మరోమారు నిరూపించుకున్నారని చెప్పారు. అందులో చేనేత వర్గాలకు కూడా సముచిత స్థానం



కల్పించడం గొప్ప విషయమన్నారు. ఇది దేశంలోనే సరికొత్త చరిత్రకు నాందిఅన్నారు. దేశానికి స్వాతంత్ర్యం సిద్దించిన తర్వాత బలహీనవర్గాలను అందలం ఎక్కించి బీసీలు తలెత్తుకుని తిరిగేలా చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి చరిత్ర పుటల్లో నిలిచిపోతారన్నారు. ఇప్పటికే అత్యధిక మంది బీసీలను ఎమ్మెల్యేలుగా, ఎంపిలుగా, మంత్రులుగా కార్పొరేషన్ చైర్మన్లుగా చేసిన ఘనత సీఎం జగన్మోహనరెడ్డి కే దక్కుతుందన్నారు. బీసీల పార్టీ అని చెప్పుకునే కొన్ని రాజకీయపార్టీలు బిసి, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలను కేవలం ఓటు బ్యాంకుగానే వాడుకుంటూ ఆయా వర్గాలను దారుణంగా మోసం చేస్తున్నాయని విమర్శించారు. ఎమ్మెల్సీ పదవుల్లో బిసి, ఎస్సీ, ఎస్టీలకు సముచిత స్థానం కల్పించిన సీఎం జగన్మోహనరెడ్డికి ఆప్కో చైర్మన్ చిరంజీవి కృతజ్ఞతలు తెలిపారు.




# ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులు!

## ఉత్తమ కెప్టెన్ రోహిత్‌శర్మ
## ఉత్తమ బ్యాటర్ కింగ్‌కోహ్లీ

**న్యూఢిల్లీ:** తొలి ఐపిఎల్ వేలం 2008 ఫిబ్రవరి 20న జరిగి 15 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా స్టార్‌స్పోర్ట్స్ ఇఎన్‌పిఎస్ క్రిక్ ఇన్ఫో భాగస్వామ్యంలో ఐపిఎల్ ఇన్‌క్రెడిబుల్ అవార్డులను ప్రకటించింది.మొత్తం ఆరువిబాగాల్లో విజేతలను ప్రకటించిన స్టార్‌స్పోర్ట్స్ క్రిక్ ఇన్ఫో ఐపిఎల్‌చరిత్రలో ఉత్తమ కెప్టెన్‌గా ముంబయి ఇండియన్స్ కెప్టెన్ రోహిత్‌వర్మను ప్రకటించింది. 2013:22 మధ్యలో ముంబై ఇండియన్స్‌ను ఐదుసార్లు ఛాంపియన్‌గా నిలిపినందున ఆతడిని ఈప్రతిష్టాత్మక అవార్డుకు ఎంపికచేసారు. కెప్టెన్‌గా రోహిత్ 143 మ్యాచ్‌ల్లో 79సార్లు ముంబయి ఇండయన్స్‌ను విజేతగా నిలిపాడు. ఈ విభాగంలో గౌతమ్, గంభీర్, ఎంఎస్‌ధోని, లేట్‌షన్‌వార్న్ నామినేట్ అయినా హిట్‌మ్యాన్‌నే అవార్డు వరించింది. ఉత్తమ బ్యాటర్ కేటగిరిలో ఎబి డివిలియర్స్, క్రిస్‌గేల్, డేవిడ్ వార్నర్, సురేశ్‌రైనా నామినేట్‌కాగా ఎబిడిని అవార్డువరించింది. మిస్టర్ 360 డిగ్రీస్‌ప్లేయర్ 2008:21 మధ్యకాలంలో 184 మ్యాచ్‌ల్లో మూడు సెంచరీలు 40 అర్ధశతకాలు సాయంతో 39.71సగటున 5162 పరుగులుచేసాడు. ఎబిడి 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 168.97 స్ట్రైకరేట్‌తో 687 పరుగులు చేసాడు.

ఉత్తమ బ్యాటింగ్ కేటగిరీలో విరాట్‌కోహ్లీ, క్రిస్‌గేల్, డేవిడ్‌వార్నర్, జోస్‌బట్లర్‌పోటీపడగా కోహ్లీ విజేతగా నిలిచాడు. 2016 సీజన్‌లో ఆర్సీబి తరపున 152.03 స్ట్రైకప్రేట్‌తో 973 పరుగులుచేసాడు ఉత్తమప్రభావవంతమైన క్రికెటర్‌కేటగిరీలో సునీల్ నరైన్ ఆండ్రీ రస్సెల్,షేన్ వాట్సన్, రషీద్‌ఖాన్‌లు నామినేట్‌కాగా ఆండ్రీ రస్సెల్‌ను అవార్డు వరించింది. ఉత్తమ బౌలర్‌కేటగిరీలో రషీద్‌ఖాన్, జస్ప్రీత్‌బుమ్రా, సునీల్ నరైన్; యుజ్వేంద్రచాహల్‌లు నామినేట్‌కాగా బుమ్రా విజేతగా నిలిచాడు. ఇక ఐపిఎల్ సీజన్‌లో ఉత్తమప్రదర్శన కేటగిరతలో సునీల్‌నరైన్ 2012లోను, రషీద్‌ఖాన్ 2018లోను, జోఫ్రా ఆర్చర్ 2020లోను, యుజ్వేంద్రచాహల్ 2022లోను నామినేట్‌కాగా చాహల్‌ను ఈ అవార్డువరించింది.

# శుభ్‌మన్ ఇన్.. రాహుల్ ఔట్!

## కెఎస్ భరత్ డౌట్! ఆసీస్‌తో మూడో టెస్ట్ ఆడే భారత జట్టు


**హైదరాబాద్:** బోర్డర్ గవాస్కర్ ట్రోఫీలో వరుస విజయాలతో జోరు మీదున్న టీమిండియా మరో రసవత్తరపోరుకు సిద్ధమవుతోంది. వరుసగా రెండు టెస్టుల్లో గెలిచి 2,0తో ఆధిక్యంలో నిలిచిన టీమిండియా డబ్ల్యూటిసి ఫైనల్ ఆశలను సజీవంగా ఉంచుకుంది. మార్చి 1న ఇండోర్ వేదికగా ప్రారంభమయ్యే మూడో టెస్ట్‌లోనూ గెలిచి ఫైనల్ బెర్త్‌ను ఖరారు చేసుకోవాలనుకుంటుంది. మరోవైపు భారత్ చేతిలో ఘోర పరాజయాలు చూసిన ఆసీస్ విజయం కోసం తండ్లాడుతోంది. భారత స్పిన్‌ను సమర్ధవంగా ఎదుర్కొనడంపై స్పెషల్ ఫోకస్ పెట్టింది. రెండు టెస్ట్‌ల్లో జరిగిన తప్పులపై రివ్యూ చేస్తున్న ఆసీస్ మేనేజ్‌మెంట్ ఇండోర్‌లో ఇండియాకు షాకివ్వాలనుకుంటోంది.



# మూడో టెస్టులో రాహుల్‌కు నో ఛాన్స్

## తేల్చేసిన మాజీ లెజెండ్!

**ముంబయి:** ఆసీస్‌తో జరుగుతున్న టెస్టు సిరీస్‌లో కెఎల్ రాహుల్ పేలవ ఫామ్ కొనసాగుతోంది. అతని బ్యాటింగ్ చూసిన వాళ్లంతా విమర్శలు చేస్తున్నారు. అతన్ని జట్టులో నుంచి తొలగించి ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్‌కు అవకాశం ఇవ్వాలని అంటున్నారు. అయితే రాహుల్ ఈ జట్టులో వైస్ కెప్టెన్ కావడంతో అతన్ని తొలగించడం అసాధ్యంగా కనిపించింది. ఇప్పుడు సెలెక్టర్లు కూడా చివరి రెండు టెస్టులకు ప్రకటించిన జట్టులో అతన్ని వైస్ కెప్టెన్ బాధ్యతల నుంచి తప్పించారు. దీంతో ఈ చర్చ మరింత జోరుగా కొనసాగుతోంది. కెఎల్ రాహుల్ విషయంపై టీమిండియా మాజీ లెజెండ్ హర్భజన్‌సింగ్ తన అభిప్రాయం వెల్లడించారు. ఆసీస్‌తో జరిగే మూడో వన్డేలో రాహుల్ దాదాపుగా ఆడడని తేల్చేశాడు. ఇప్పుడు అతను వైస్ కెప్టెన్ కూడా కాదు కదా. జట్టు ప్రకటన సమయంలో రాహుల్‌ను వైస్‌కెప్టెన్‌గా ప్రకటించలేదు. దీనికి కారణం నాకు కనిపిస్తోంది ఒకటే తర్వాతి మ్యాచ్‌లో గిల్‌ను ఆడించడానికి. వన్డేలు, టీ20లు అన్నింట్లో గిల్ తన ఫామ్ చూపించుకున్నాడు. తన సత్తాతో గిల్ ఇప్పుడు సూపర్ హీరో అయిపోయాడు. అందుకైనా అతనికి అవకాశం ఇస్తారని నేను అనుకుంటున్నా అని భజ్జీ తేల్చేశాడు. ఇక రాహుల్ విషయానికొస్తే ఢిల్లీలో రెండో ఇన్నింగ్స్‌లో అతను అవుటైన తీరు చూస్తుంటే కాలం కూడా అతనికి అనుకూలంగా లేదని స్పష్టం అవుతోందని భజ్జీ చెప్పాడు. రాహుల్ మంచి క్వాలిటీ ఆటగాడని, ఒక గొప్ప ఆటగాడని ఒప్పుకున్న భజ్జీ కానీ రాహుల్ గణాంకాలు ఇంకా మెరుగ్గా ఉంటే బాగుండేదన్నాడు. అలాగే రాహుల్ కొంత కాలం అంతర్జాతీయ మ్యాచులకు దూరంగా ఉండాలని, దేశవాళీలు ఆడి తన ఆటకు మెరుగులు దిద్దుకోవాలని



భజ్జీ సూచించాడు. అదే సమయంలో రాహుల్ చాల సత్తా ఉన్న ఆటగాడని, ప్రపంచ క్రికెట్‌లోని టాప్ బ్యాటర్లలో ఒకడని కొనియాడారు. అయితే ప్రస్తుతం అతనికి కొంత సమయం కావాలని చెప్పాడు. ఒక్క భారత్‌లోనే కాదు ప్రపంచంలోనే బెస్ట్ బ్యాటర్లలో రాహుల్ ఒకడని నేను నమ్ముతా. అందుకే చెప్తున్నా రాహుల్ అంతర్జాతీయ క్రికెట్ నుంచి బ్రేక్ తీసుకుని దేశవాళీలు ఆడితే మంచిది. ఆ మ్యాచుల్లో రాణించి మళ్లీ కాన్ఫిడెన్స్ పొందిన తర్వాత అతన్ని మళ్లీ తీసుకోవాలి. అతనో క్వాలిటీ ప్లేయర్ అనే విషయంలో ఎలాంటి సందేహం లేదు అని భజ్జీ తేల్చేశాడు.



## సిరీస్‌మధ్యలోనే స్వదేశానికి ఆసీస్‌కెప్టెన్

**న్యూఢిల్లీ:** భారత పర్యటనలో ఉన్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు కెప్టెన్ ప్యాట్‌కమిన్స్ అత్యవసరంగా స్వదేశానికి బయలుదేరి వెళ్లాడు. కుటుంబసభ్యుల అనారోగ్యం కారణంగానే కమిన్స్ స్వదేశానికి వెళ్లినట్లు తెలుస్తోంది. ఆదివారమే సిడ్నీ బయలుదేరి వెళ్లిన కమిన్స్ మూడోటెస్టు ప్రారంభంలోగా భారత్ వచ్చే అవకాశం ఉంది.సిడ్నీలో ఉన్నప్పటికీ కమిన్స్ ఆటగాల్లతో టచ్‌లో ఉంటాడని, ఇండో టెస్టుకోసం ప్లానింగ్‌లోనూ భాగంగా ఉంటాడని ఆసీస్‌కోచ్‌మెక్ డొనాల్డ్ తెలిపాడు. మరోవైపు పేసర్ జోష్ హేజిల్‌వుడ్ గాయంకారణంగా భారతపర్యటనకు దూరం అయ్యాడు. హేజిల్‌వుడ్ కూడా రీహాబిలిటేషన్‌కోసం ఆస్ట్రేలియాకు తిరిగి వెళ్లాడని ఆ జట్టుకోచ్ ఆండ్రూ మెక్‌డొనాల్డ్ తెలిపాడు. హేజిల్‌వుడ్ ఇటీవల శిక్షణ సెషన్‌లో పాల్గొన్నా తొలిరెండు టెస్టుల్లో ఆడలేదు. ఆల్‌రౌండర్ కామెరాన్‌గ్రీన్, మిచెల్‌స్టార్క్ ఆస్ట్రేలియా జట్టులోచేరే అవకాశం ఉంది. మూడో టెస్టునాటిక ఇగ్రీన్ నూరుశాతం ఫిట్‌నెస్ సాధిస్తాడని కోచ్‌తెలిపాడు. గ్రీన్,స్టార్క్ ఇద్దరి వేలికీ గాయాలైన సంగతి తెలిసిందే. ఒక వేళ కమిన్స్ మూడో టెస్టు ప్రారంభంలోగా భారత్ తిరిగి రాకపోతే వైస్‌కెప్టెన్ స్టీవ్‌స్మిత్ జట్టును నడిపే ఛాన్స్ ఉంది. కమిన్స్ కెప్టెన్సీ చేపట్టాక అందుబాటులోలేని రెండు సందర్భాల్లో స్మిత్ జట్టుకు నాయకత్వం వహించాడు. భారత్ ఆస్ట్రేలియా మధ్య మూడో టెస్టు ఇండోర్ వేదికగా మార్చి ఒకటిన ప్రారంభం అవుతుంది.

# రొనాల్డో సీక్రెట్స్ బయటపెట్టిన జోస్ బ్లీసా

**న్యూఢిల్లీ:** పోర్చుగల్ ఫుట్‌బాల్ స్టార్ క్రిస్టియానో రొనాల్డోకు అభిమాన గణం ఎక్కువే. ఆరడుగుల అందగాడు ఏం తింటాడు, ఫిట్‌నెస్ ఎలా మెయింటెన్ చేస్తున్నడన్న సీక్రెట్స్ తెలుసుకోవాలని అతన్ని ప్రేమించే అభిమానులకు కుతూహలం ఉండటం సహజం. అంతేకాదు మ్యాచ్‌లో కనిపించిన ప్రతిసారి రొనాల్డో చేతులకు రెండు రింగులు కనిపిస్తాయి. అందులో ఒకటి ఫిట్‌నెస్ రింగ్ అయితే మరొకటి బ్రేస్‌లెట్. బ్రేస్‌లెట్ అనేది తన పర్సనల్ కాబట్టి దాని గురించి మాట్లాడుకోనవసరంలేదు. కానీ రొనాల్డో ఫుట్ సీక్రెట్ ఏంటి, ఫిట్‌నెస్ రింగ్ ఎందుకు ధరించాడనే దానిని ఒక వ్యక్తి బట్టబయలు చేశాడు. ఆ వ్యక్తి ఎవరో కాదు ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్ న్యూట్రిషనిస్ట్ జోస్ బ్లీసా. ఒక ఇంటర్వ్యూలో రొనాల్డో ఫుట్ సీక్రెట్స్‌తో పాటు అతని ఫిట్‌నెస్ రింగ్ రహస్యాన్ని పంచుకున్నాడు. రొనాల్డో తన ఫుడ్‌లో కొవ్వు తక్కువగా ఉండే పదార్థాలకు ఎక్కువ చోటిస్తాడు. అతను పాటించే స్ట్రిక్ట్ డైట్ ఫిట్‌గా ఉంచేందుకు దోహదపడుతుంది. తినే ఆహారాన్ని బట్టి ఆ రోజు ఎన్ని కేలరీలు కరిగించాలనేది రొనాల్డో ముందుగానే నిర్ణయించుకుంటాడు. అందుకు తగ్గట్టుగానే తనను తాను ప్రిపేర్ చేసుకుంటాడు. ప్రస్తుతం రొనాల్డో ప్రాతినిధ్యం వహిస్తున్న అల్ నసర్ క్లబ్‌లోని ఆటగాళ్లంతా



రొనాల్డో కఠినమైన డైట్‌ను ఫాలో అవుతున్నారు. దీనివల్ల ఆటగాళ్లలో 90 శాతం మార్పు కనిపిస్తోంది. కొవ్వు తక్కువున్న పదార్థాలను తీసుకుంటూ ఆటగాళ్లు గంటల తరబడి ఎక్సర్‌సైజులు చేస్తూ తమ ఫిట్‌నెస్‌ను రోజురోజుకు మరింత మెరుగుపరుచుకుంటున్నారు. ఇక రొనాల్డో చేతులకు రెండు రింగులు ఉంటాయి. ఒకటి బ్రేస్‌లెట్, మరొకటి ఫిట్‌నెస్ రింగ్. ఈ ఫిట్‌నెస్ రింగ్ రొనాల్డో ఎంతసేపు నిద్రపోతున్నాడు. ఎంతసేపు ఫిజికల్ యాక్టివిటీస్‌లో చురుగ్గా ఉన్నాడనేది లెక్కిస్తుంది. అతను పడుకున్నా, కదలికలు ఉన్నా ఫిట్‌నెస్ రింగ్ పని చేస్తూనే ఉంటుంది. అంతేకాదు హార్ట్‌బీట్‌తోపాటు శ్వాసరేటును, శరీర ఉష్ణోగ్రతను, కదలికలను గుర్తించడానికి ఉపయోగపడుతుంది. ఇక బ్రేస్‌లెట్ అతని పర్సనల్ విషయం. దాని గురించి ఆరా తీయలేదు. ఇక రొనాల్డో గతేడాది డిసెంబర్‌లో జరిగిన ఫిఫా వరల్డ్‌కప్‌లో పెద్దగా ఆకట్టుకోలేకపోయాడు. పోర్చుగల్ జట్టును విజేతగా నిలపడంలో విఫలమైన రొనాల్డో కేవలం ఒకే ఒక్క గోల్ కొట్టి దారుణ ప్రదర్శన చేశాడు. అటుపై మాంచెస్టర్ యునైటెడ్ క్లబ్‌తో జరిగిన వివాదం తెగదెంపులకు దారి తీసింది. అయితే రొనాల్డో క్రేజ్ మాత్రం ఏం తగ్గలేదు. అల్‌నసర్ ఫుట్‌బాల్ క్లబ్‌తో రొనాల్డో రెండేళ్ల కాలానికి భారీ ఒప్పందం చేసుకున్నాడు.

# భారత్‌లో మెరుగైన మొబైల్ స్పీడ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** దేశంలో 5జి సేవలు విస్తృతం కావడంతో మొబైల్ స్పీడ్‌లో భారత్ మెరుగుపడింది. ప్రపంచవ్యాప్తంగా సగటు మొబైల్ వేగంలో మన దేశం జనవరిలో 10 స్థానాలు ఎగబాకింది. డిసెంబర్‌లో 79వ స్థానంలో ఉన్న భారత్ జనవరిలో 69వ స్థానానికి చేరుకున్నట్లు ఊక్లా నివేదిక పేర్కొంది. ఫిక్స్‌డ్ బ్రాడ్‌బ్యాండ్ స్పీడ్‌లోనూ భారత్ తన ర్యాంకింగ్‌ను మెరుగుపరుచుకుంది. డిసెంబర్‌లో 81వ స్థానంలో ఉండగా, జనవరిలో 79వ స్థానానికి చేరుకుందని నెట్‌వర్క్ ఇంటెలిజెన్స్, కనెక్టివిటీ ఇన్‌సైట్స్ ప్రొవైడర్ ఊక్లా నివేదించింది. ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటు డిసెంబర్‌లో 49.14 ఎంబిపిఎస్ ఉండగా జనవరిలో 50.02 ఎంబిపిఎస్‌కి స్వల్పంగా పెరిగింది. కాగా ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటులో భారత్ నవంబర్‌లో 105వ స్థానంలో ఉండేది. ఈ ఓవరాల్ మొబైల్ స్పీడ్ సగటు గత డిసెంబర్‌లో 25.29 ఎంబిపిఎస్ ఉండగా, జనవరిలో 29.85 ఎంబిపిఎస్‌కు మెరుగుపడింది. జనవరి స్పీడ్‌టెస్ట్ గ్లోబల్ ఇండెక్స్ ప్రకారం, ప్రపంచ ఓవరాల్ సగటు మొబైల్ స్పీడ్ చార్ట్‌లో యుఎఇ అగ్రస్థానంలో ఉంది. ఇదే సమయంలో పపువా న్యూగినియా ర్యాంకు ఏకంగా 24 స్థానాలు మెరుగుపడడం విశేషం. ఇక ఫిక్స్‌డ్ మొబైల్ స్పీడ్ సగటులో సింగపూర్ మొదటిస్థానంలో ఉండగా సైప్రస్ 20 స్థానాలను మెరుగుపరుచుకుంది.




# అదానీకి రుణాలు కొనసాగుతాయి: బిఒబి చీఫ్

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:** హిండెన్‌బెర్గ్ రీసెర్చ్ సంస్థ నివేదిక అనంతరం అదానీ గ్రూప్ కంపెనీల్లో పెట్టుబడులు పెట్టిన ఇన్వెస్టర్లకు గట్టి షాక్ తగిలింది. స్టాక్ మార్కెట్లలో ఆ గ్రూప్ షేర్లు పేక మేడల్లా కుప్పకూలాయి. ఇప్పటికే స్టాక్ మార్కెట్లో ఆ కంపెనీల షేర్లు ఒడుదుడుకులకు లోనవుతూనే ఉన్నాయి. ఈ క్రమంలో అదానీ గ్రూపునకు రుణాలు ఇచ్చిన బ్యాంకుల గురించీ చర్చ జరిగింది ఏయే బ్యాంకు ఆ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ బయటపెట్టాయి. ఈ నేపథ్యంలో అదానీ గ్రూప్‌నకు రుణాలు కొనసాగుతాయంటూ బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ వ్యాఖ్యానించారు. ప్రభుత్వ రంగానికి చెందిన బ్యాంకు ఆఫ్ బరోడా చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, మేనేజర్ డైరెక్టర్ సంజీవ్ చద్దా అదానీ గ్రూప్‌నకు రుణాలు ఇచ్చే అంశంపై తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. పూచీకత్తు ప్రమాణాలు సక్రమంగా పాటిస్తే రుణాలు ఇచ్చేందుకు అభ్యంతరం లేదని తెలిపారు. అదానీ గ్రూప్ షేర్లలో ఒడుదుడుకులను తాను పట్టించుకోనని పేర్కొన్నారు. అదానీ గ్రూప్‌నకు ఎంత రుణం ఇచ్చిందీ మాత్రం వెల్లడించలేదు. ముంబైలోని అతిపెద్ద మురికివాడ అయిన ధారావి పునరుద్ధరణ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకున్న విషయం విదితమే. రూ.5వేల కోట్లకు ఈ ప్రాజెక్ట్‌ను అదానీ గ్రూప్ దక్కించుకుంది. ఈ ప్రాజెక్టు కోసం అదానీ గ్రూప్‌నకు బ్యాంకు ఆఫ్ బరోడా రుణం ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తోందని చద్దా తెలిపారు. కొన్ని పరిమితులకు లోబడే రుణాలు మంజూరు చేస్తామని చెప్పారు. హిండెన్‌బెర్గ్ షాక్‌తో ఇప్పటికే 500 మిలియన్ డాలర్ల రుణాన్ని రీఫైనాన్స్ చేయడానికి అదానీ గ్రూప్ సిద్ధమైన వేళ చద్దా వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. అయితే ప్రపంచ కుబేరుల్లో టాప్-3కి చేరిన గౌతమ్ అదానీ సంపద భారీగా క్షీణించింది. ఓ నెల క్రితం 120 బిలియన్ డాలర్లతో మూడో స్థానంలో ఉన్న అదానీ సంపద విలువ ఇప్పుడు 50 బిలియన్ డాలర్ల దిగువకు చేరింది. దీంతో ఈ సూచీలో 25వ స్థానానికి చేరారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేష్ అంబానీ 83.6 బిలియన్ డాలర్ల సంపదతో 11వ స్థానంలో కొనసాగుతున్నారు.



# వైశ్యాబ్యాంకు వడ్డీరేట్లు పెంపు




**ముంబై, ఫిబ్రవరి 20:** ప్రైవేట్ రంగ కరూర్ వైశ్యా బ్యాంకు (కెవిబి) తన ఫిక్స్‌డ్ డిపాజిట్లపై వడ్డీరేట్లను పెంచుతున్నట్లు ప్రకటించింది. రూ.2 కోట్ల కంటే తక్కువ మొత్తం డిపాజిట్లపై వడ్డీని పెంచామని, సవరించిన రేట్లు సోమవారం నుంచి అమల్లోకి వచ్చాయని తెలిపింది. కెవిబి అధికారిక వెబ్‌సైట్ వివరాల ప్రకారం, సాధారణ ఖాతాదారులకు 7 రోజుల నుంచి 6యేళ్ల కాలవ్యవధి కలిగిన డిపాజట్లపై వడ్డీ 4 శాతం నుంచి 6.25 శాతం వరకు లభిస్తుంది. కొన్ని ఎంపిక చేసిన కాలవ్యవధులపై గరిష్టంగా 7.50 శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. సీనియర్ సిటిజన్లకు అన్ని కాలవ్యవధులపై అదనంగా 0.50 శాతం ఎక్కువ వడ్డీ వర్తిస్తుంది. 7-30 రోజుల డిపాజిట్లపై 4శాతం వడ్డీ, 31-90 రోజులకు 5.25శాతం వడ్డీ, 91-180 రోజులకు 6 శాతం, 181-270 రోజులకు 6.25 శాతం, 271 రోజుల నుంచి యేడాది డిపాజిట్లపై 6.50శాతం, యేడాది నుంచి 443 రోజుల డిపాజిట్లపై 7శాతం వడ్డీని బ్యాంకు ఇస్తుంది. అత్యధికంగా 444 రోజుల కాలవ్యవధి కలిగిన డిపాజిట్లకు 7.50శాతం వడ్డీ ఇవ్వనుంది. 445-554 రోజుల డిపాజిట్లకు 7శాతం, 555 రోజుల డిపాజిట్లకు 7.25శాతం, 556 రోజుల నుంచి 3యేళ్లకు 7శాతం, 3-6 యేళ్లకు 6.25శాతం వడ్డీని బ్యాంకు ఇవ్వనుంది.

# నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, ఫిబ్రవరి 20:** దేశీయ స్టాక్ మార్కెట్లు వారం ప్రారంభంలోనే నష్టాల్లో ముగిసాయి. ఉదయం లాభాల్లో కొనసాగిన సూచీలు, మధ్యాహ్నం కాస్త నష్టాల నుంచి కోలుకున్నప్పటికీ, ప్రధాన సూచీలు కీలక మద్దతు స్థాయిలకు దిగువనే ముగిసాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ మరోసారి వడ్డీరేట్లు పెంచుతుందన్న భయాలు ఇన్వెస్టర్ల అప్రమత్తతకు కారణమయ్యాయి. దీంతోదేశీయంగా ఆటో, ఐటిరంగాలు మినహా మిగిలిన రంగాల షేర్లలో అమ్మకాల ఒత్తిడి కారణంగా సూచీలు నేలచూపులు చూశాయి. సోమవారం చివరికి సెన్సెక్స్ 311 పాయింట్లు క్షీణించి 60,692 పాయింట్ల వద్ద నిలవగా, నిఫ్టీ 100 పాయింట్లు క్షీణించి 17,845పాయింట్ల వద్ద ముగిసింది. దివీస్ ల్యాబ్స్, అల్ట్రాటెక్ సిమెంట్స్, టెక్ మహీంద్రా, హిండాల్కో, ఇన్ఫోసిస్, టాటా మోటార్స్, హెచ్‌సిఎల్ టెక్నాలజీ, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, సిప్లా, బిపిసిఎల్, బ్రిటానియా, మారుతి సుజుకీ, హెచ్‌డిఎఫ్‌సి, కోటక్ మహీంద్రా బ్యాంకు, ఐసిఐసిఐ బ్యాంకు, యాక్సిస్ బ్యాంకుయుపిఎల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఆటో, ఐటి షేర్లు మినహా మిగిలిన అన్ని రంగాల షేర్లు నష్టాలను చవిచూశాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ 9పైసలు పుంజుకొని రూ.82.73గా ఉంది.



# ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ యూజర్లకు షాక్..

**శాన్‌ఫ్రాన్సిస్కో, ఫిబ్రవరి 20:** ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, వాట్సాప్‌ల మాతృసంస్థ మెటా సంచనల నిర్ణయంతో ముందుకు వచ్చింది. ట్విట్టర్ మాదిరిగానో ప్రీమియం వెరిఫికేషన్ సేవను ప్రకటించింది. సోషల్ మీడియా దిగ్గజం ప్రీమియం సేవలను ప్రారంభించడంతో ఇకపై యూజర్లకు భారం పెరగనుందని తెలుస్తోంది. అయితే ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వినియోగదారులు బ్లూ టిక్ వెరిఫైడ్ అకౌంట్ పొందాలంటు ఇంటర్నెట్ బ్రౌజర్ యూజర్లు 11.99 డాలర్లు అంటే రూ.993 చెల్లించాల్సి ఉంటుంది. ఇదే సమయంలో ఐఒఎస్ యూజర్ల కోసం రుసుము 14.99 డాలర్లు అంటే రూ.1,241గా మెటా నిర్ణయించింది. మెటా తన ప్రీమియం వెరిఫికేషన్ సేవలను ప్రస్తుతం ఆస్ట్రేలియా, న్యూజిలాండ్‌లలో అందుబాటులోకి తెచ్చింది. త్వరలోనే ప్రపంచవ్యాప్తంగా ఇతర దేశాల్లో ఈ సర్వీసులను ప్రారంభించనున్నట్లు తెలుస్తోంది. మెటా సిఇఒ మార్క్ జుకర్‌బర్గ నుంచి దీనికి సంబంధించి ఇప్పటికే ఒక సందేశం వెలువడింది. మైక్రో-బ్లాగింగ్ ప్లాట్ ఫామ్ ట్విట్టర్ ఇప్పటికే రెవెన్యూ పెంచుకునేందుకు సబ్‌స్క్రిప్షన్ సర్వీసులను అందుబాటులోకి తెచ్చింది. క్రియేటర్లు, బిజినెస్‌లు, దాని కమ్యూనిటీతో సహా ప్రతి ఒక్కరి కోసం విలువైన సబ్‌స్క్రిప్షన్‌ను రూపొందించాలనుకుంటున్నట్లు మెటా పేర్కొంది. పాత పద్ధతి ద్వారా ధృవీకరించబడిన వినియోగ దారులు వారి బ్యాడ్జ్‌ని కలిగి ఉంటారని మెటా స్పష్టం చేసింది. ఈ వారం మెటా వెరిఫైడ్‌ని ప్రారంభించింది. ఇందుకోసం స్థానిక ప్రభుత్వ ఐడితో యూజర్లు తమ ఖాతాను ధృవీకరించుకునేందుకు వెసులుబాటు కల్పించింది.



## వాణిజ్యం

### పాక్‌లో ఆటోమొబైల్ పరిశ్రమలు మూసివేత!

**ఇస్లామాబాద్, ఫిబ్రవరి 20:** ఇప్పటికే తీవ్ర ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్టాడుతున్న పాకిస్థాన్ పరిస్థితి మరింత దిగజారుతోంది. ఇప్పటికే నిత్యావసరాల ధరలు ఆకాశాన్నంటుతుండగా, ఇప్పుడు పరిశ్రమలు కూడా మూతపడుతున్నాయి. దీంతో వేలమంది ఉద్యోగాలు కోల్పోయే ముప్పు ఏర్పడింది. ఆర్థిక ఇబ్బందుల వల్ల ముడి పదార్థాలు దిగుమతి చేసుకోలేక పలు కంపెనీలు ఇప్పటికే పాకిస్థాన్‌లో కార్యకలాపాలు నిలిపివేశాయి. సుజుకీ మోటార్ కార్పొరేషన్ మరికొన్ని రోజుల పాటు కార్యకలాపాలు నిలిపివేస్తున్నటు ప్రకటించింది. తాజాగా టైర్లు, ట్యూబ్‌లు తయారు చేసే ఘంధారా టైర్, రబ్బర్ కంపెనీ తమ ప్లాంట్‌ను మూసివేస్తున్నట్లు చెప్పింది. ముడిసరుకు దిగుమతికి ఇబ్బందులు, వాణిజ్య బ్యాంకుల నుంచి కన్‌సైట్‌మెంట్ క్లియరెన్స్



పొందడానికి అడ్డంకులు ఎదురవుతున్న కారణంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. ఈ రెండు కంపెనీలు కేవలం ఉదాహరణలే. ఫెర్టిలైజర్స్, స్టీల్, టెక్స్‌టైల్స్ రంగాలకు చెందిన అనేక పరిశ్రమలు పాకిస్థాన్‌లో కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేశాయి. పాకిస్థాన్ విదేశీ కరెన్సీ నిల్వలు 3.19 బిలియన్ డాలర్లే ఉండడంతో దిగుమతులకు నిధులు సమకూర్చలేకపోతుంది. నౌకాశ్రయాల్లో వేలాది కంటైనర్ల సరఫరా నిలిచిపోయింది. పరిశ్రమల ఉత్పత్తి ఆగిపోయింది. వేల మంది ఉద్యోగాలు ప్రమాదంలో పడ్డాయి. పరిశ్రమలు మూతపడితే నిరుద్యోగం పెరిగి ఆర్థిక వృద్ధిపై మరింత ప్రతికూల ప్రభావం పడుతుందని పాక్‌నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో పరిశ్రమలు మూతపడడం గతంలో ఎప్పుడూ జరగలేదన్నారు. సుజుకీతోపాటు హోండామోటార్,టొయోటా మోటార్ కూడా కొద్ది వారాల క్రితమే కార్యకలాపాలు నిలిపివేశాయి. దీంతో పాకిస్థాన్‌లో కార్ల సేల్స్ జనవరిలో 65శాతం క్షీణించాయి.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.